

# భారత శక్తి®

తెలుగు దినపత్రిక

VOICE OF INDIAN

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal



సంపుటి: 20 సంచిక:38 హైదరాబాద్, మంగళవారం, 22 జూలై 2025 పేజీలు: 12 వెల: 1.00




## ఫొటోగ్రాఫర్లుగా మారిపోతున్న ట్రాఫిక్ పోలీసులు..!

- మీకు తెలియకుండానే మీ వాహనాలకు ఫైన్ పడుతుంది..
- మీ అడ్రస్ కే నేరుగా చాలాన్స్ వచ్చేస్తుంటాయి..
- మీరు తప్పు చేయకున్నా ఒక్కోసారి భరించాల్సి రావచ్చు..
- ఈ విషయాల గురించి మీరెప్పుడైనా ఆలోచించారా..?
- లోక్ అదాలత్ ద్వారా మీరు న్యాయం పొందవచ్చు..
- కొన్ని వాస్తవాలు తెలుసుకోకపోతే మీ జేబులకు చిల్లులు పడటం ఖాయం..
- ఫోరం ఫేర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ అందిస్తున్న ఉపయుక్తమైన కథనం..



ఒకప్పుడు ట్రాఫిక్ పోలీసులు నిరంతరం ఎండనకా, వాననకా, రేయనకా, పగలనకా బాధ్యతలు నిర్వర్తించేవారు.. ట్రాఫిక్ నియంత్రణ కోసం అనుక్షణం కష్టపడుతుండేవారు.. కానీ ప్రస్తుతం ఈ వ్యవస్థ అంతా తారుమారైపోయింది.. ట్రాఫిక్ పోలీసులు కేవలం ఫొటోగ్రాఫర్లుగా మిగిలిపోతున్నారు.. నేరుగా వాహనాల నియంత్రణ చేయకుండా చాటు మాటుగా వాహనాల ఫోటోలు తీసి నేరుగా చలాన్లను ఇంటికి పంపుతున్నారు.. దాంతో వాహనదారులపై మోయలేని భారం పడిపోతోంది.. ట్రాఫిక్ ఉన్న రోడ్లమీద పోలీసులు కనిపించకపోవడంతో సాధారణంగానే వాహనదారులు కొంత నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తుంటారు.. దాంతో తాము లైన్ క్రాస్ చేశామా..? సిగ్నల్ జంప్ చేశామా..? లేదా ఓవర్ స్పీడ్ గా వెళు తున్నామా..? అన్న విషయాలపై అవగాహన లేకుండా నడుపుతుంటారు.. ఈ క్రమంలో వీటిని గమనించిన ట్రాఫిక్ పోలీసులు చాటుగా ఫోటోలు తీసి చలాన్లు ఇంటికి పంపిస్తుంటారు.. దురదృష్టం ఏమిటంటే ట్రాఫిక్ పోలీసులకు ఒక టార్గెట్ కూడా ఉందని తెలుస్తోంది.. దాంతో వారు ఎలాగైనా టార్గెట్ పూర్తి చేసే క్రమంలో ఇష్టారీతిన ఫోటోలు క్లిక్ చేస్తూ వాహనదారులకు చలాన్లను పంపుతున్నట్లు తెలియవచ్చింది.. ఏది ఏమైనా ఈ పద్ధతి మారాలి.. ట్రాఫిక్ పోలీసుల విధులు మునుపటి మాదిరిగా కొనసాగాలి.. అయితే ఇలాంటి చలాన్లనుంచి ఎలా బయటపడాలి అన్నది ఇప్పుడు ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ మీకు సవివరంగా అందిస్తోంది.. దీంతో అన్యాయంగా చలాన్లను అందుకున్న వారు ఎలా బయట పడవచ్చో తెలుసుకోవచ్చు..

12లో



## అన్ని మండల కేంద్రాల్లో రేషన్‌కార్డుల పంపిణీ

హైదరాబాద్, జులై 21 ( భారత శక్తి ) : జిల్లాల పరిధిలోని ఐఏఎస్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, రోజూ కలెక్టర్లు ఏ పనిచేశారో తనకు తెలియజేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వారి కార్యాచరణ రిపోర్టు రోజూ తనకు పంపించాలన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వర్షాలు, వానాకాలం పంటసాగు, సీజనల్ వ్యాధులు, రేషన్‌కార్డుల పంపిణీ తదితర అంశాలపై చర్చించారు.

"రాష్ట్రంలో సరిపడినంత ఎరువులు ఉన్నాయి. ఆందోళన అవసరం లేదు. ఎరువుల దుకాణాల్లో ఎంత స్టాక్ ఉందో బయట నోటీస్ బోర్డు పెట్టాలి. రాయితీ ఎరువులను ఇతర అవసరాలకు వాడితే కఠిన చర్యలు తీసుకోవాలి. కలెక్టర్లు వాటర్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి పెట్టాలి. అత్యవసర పరిస్థితుల్లో కలెక్టర్లు ఖర్చు చేసేందుకు ఒక్కొక్కరికి రూ.కోటి కేటాయించాలి. ఇప్పటి వరకు 7లక్షలకుపైగా కొత్త రేషన్‌కార్డులు ఇచ్చాం. ఈనెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు రేషన్‌కార్డుల పంపిణీ చేయాలి. ఈ కార్యక్రమంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వాములు కావాలి. అన్ని మండల కేంద్రాల్లో పంపిణీ జరగాలి. రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ.. ఆందోళన అవసరం లేదు" అని సీఎం అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులు, కలెక్టర్లు పాల్గొన్నారు.



## ఆదివాసీల ఆందోళన.. జీవో 49ను నిలిపివేసిన ప్రభుత్వం

12లో

## జోడెద్దుల మాదిరిగా సంక్షేమం, అభివృద్ధి పరుగులు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



12లో



## రుణమాఫీ.. చేసింది 30 పైసలు.. ఎగ్గొట్టింది 70 పైసలు

12లో



## పాతబస్తీలో భవానీ రథయాత్ర.. వేలాదిగా తరలివచ్చిన భక్తులు

హైదరాబాద్:జులై 21 ( భారత శక్తి ) : లాల్‌దర్వాజ సింహవాహిని మహాకాళి అమ్మవారి ఆలయం వద్ద 'రంగం' కార్యక్రమాన్ని నిర్వహించారు.



## కల్తీ ఆహారంతో 11 మంది విద్యార్థులకు అస్వస్థత

12లో

## రాహుల్ సిప్లిగంజ్‌కు భారీ నజరానా ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: హైదరాబాద్, జులై 21 ( భారత శక్తి ) : ప్రముఖ సింగర్ రాహుల్ సిప్లిగంజ్‌కు ) ఇచ్చిన హామీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ల) నిలబెట్టుకున్నారు. బోనాల పండుగ సందర్భంగా కోటి రూపాయల నగదు పురస్కారాన్ని రేవంత్ ప్రభుత్వం ప్రకటించింది. పాతబస్తీ కుర్రోడిగా మొదలైన రాహుల్ ప్రస్థానం ఆర్.ఆర్.ఆర్ సినిమాలో నాటు నాటు పాట ద్వారా అంతర్జాతీయ స్థాయిలో అస్కార్ దాకా వెళ్లింది. సొంత కృషితో ఎదిగిన అతడు తెలంగాణ యువతకు మార్గదర్శకుడని ముఖ్యమంత్రి ప్రశంసించారు.





గత ఎన్నికలకు ముందు జరిగిన ఓ కార్యక్రమంలో కూడా అప్పటి టీపీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్‌రెడ్డి రాహుల్ సిప్లిగంజ్‌కు రూ.10 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కోటి రూపాయల నగదు పురస్కారం ఇస్తామని రేవంత్‌రెడ్డి చెప్పారు. ఇటీవల గద్దర్ అవార్డుల సందర్భంగా కూడా ప్రత్యేకంగా రాహుల్ సిప్లిగంజ్‌ను ప్రస్తావిస్తూ త్వరలోనే ప్రభుత్వ ప్రకటన ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. ఆ మేరకు ఇవాళ(ఆదివారం, జులై20) పాతబస్తీ బోనాల పండగ సందర్భంగా రాహుల్‌కు భారీ నజరానాను సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా రేవంత్ ప్రభుత్వానికి రాహుల్ సిప్లిగంజ్ ధన్యవాదాలు తెలిపారు.



12లో

## ఎయిరిండియాకు 6 నెలల్లో 9 నోటీసులు.. కేంద్రం వెల్లడి



12లో

## హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం

### ఉపరాష్ట్రపతి పదవికి

## జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా

న్యూఢిల్లీ: :జులై 21 ( భారత శక్తి ) ఉపరాష్ట్రపతి పదవికి జగ్‌దీప్ ధన్‌ఖడ్ (%ఝుస్త్రనవవజూ ఐష్ట్రుఅఝుతీ%) రాజీనామా చేసారు. అనారోగ్య కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపారు. ఆరోగ్యానికి తాను ప్రాధాన్యత ఇవ్వాలనుకుంటున్నట్టు ఆ లేఖలో పేర్కొన్నారు.




ఆరోగ్యం, మెడికల్ అడ్వయిజరీని పరిగణనలోకి తీసుకుని తాను రాజీనామా నిర్ణయం తీసుకున్నానని, రాజ్యాంగంలోని 67(ఎ) నిబంధన కింద తక్షణం తన రాజీనామాను ఆమోదించాలని రాష్ట్రపతిని జగదీప్ ధన్‌ఖడ్ కోరారు. విధుల నిర్వహణలో తనకు సహకరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. నరేంద్ర మోదీ, ఆయన మంత్రివర్గ సహచరులు అందించిన సహకారం తాను మరువలేనని అన్నారు. వారినుంచి తానెంతో నేర్చుకున్నానని చెప్పారు. పార్లమెంటు సభ్యులందరూ తనపై చూపించిన ఆదరణ, విశ్వాసం ఎప్పటికీ జ్ఞాపకం ఉంచుకుంటానని చెప్పారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి ఉపరాష్ట్రపతిగా తాను పొందిన విలువైన అనుభవాలు మరువలేనని, ఇందుకుగాను అందరికీ తన కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆయన పేర్కొన్నారు.

భారత శక్తి

VOICE OF INDIAN

# దారి తప్పుతున్న భాష వాదం

భారతదేశం బహుభాషా సంస్కృతికి నిలయం. ప్రతి భాషకు దానిదైన చరిత్ర, సంస్కృతి, అస్తిత్వం ఉన్నాయి. అయితే, కొన్ని దశాబ్దాలుగా భారతదేశంలో భాషా వివాదాలు, ముఖ్యంగా హిందీని ఇతర భాషలపై రుద్దే ప్రయత్నంపై తలెత్తుతున్న ఆందోళనలు నిత్యకృత్యంగా మారాయి. భాషా వివాదాలు భారతదేశానికి కొత్తేమీ కాదు. అయితే, దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో, ఐక్యత, సమగ్రత అత్యవసరమైన ఈ సమయంలో భాష పేరుతో జరుగుతున్న హింస, విభేదాలు సమాజానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదు. ఒక భాషను బలవంతంగా రుద్దే ప్రయత్నం చేయడం వల్ల అది సామాజిక అశాంతికి దారితీస్తుంది. భారతదేశంలో భాషా వైవిధ్యాన్ని గౌరవించడం, అన్ని మాతృభాషలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం అత్యవసరం. విద్యార్థులు తమ మాతృభాషలో ప్రాథమిక విద్యను అభ్యసించడం, ఆ తర్వాత ఇతర భాషలను నేర్చుకోవడానికి ప్రోత్సాహం అందించడం సరైన పద్ధతి. హిందీకి దానిదైన ప్రాధాన్యం ఉండవచ్చు. కానీ, అది ఇతర భాషలపై ఆధిపత్యం చెలాయించే ప్రయత్నం చేయకూడదు. అభివృద్ధి అనేది కేవలం ఒక భాష నేర్చుకోవడం వల్ల మాత్రమే రాదు. అది విద్య, నైపుణ్యాలు, ఆర్థిక అవకాశాలు, సామాజిక సమానత్వం, మౌలిక సదుపాయాలు వంటి అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. దేశంలోనే ధనిక రాష్ట్రమైన మహారాష్ట్రలో ప్రస్తుతం భాష, అస్తిత్వం పేరుతో జరుగుతున్న ఆందోళనలు ఈ సమస్య ఎంత లోతుగా పాతుకుపోయిందో స్పష్టం చేస్తున్నాయి. ఒకవైపు ఆర్థికంగా బలంగా ఉన్న రాష్ట్రంలో భాష పేరుతో హింసాత్మక సంఘటనలు జరుగుతుండడం, మరోవైపు రాజకీయ నాయకుల వ్యాఖ్యలు ఈ వివాదానికి మరింత ఆజ్యం పోస్తున్నాయి. మహారాష్ట్రలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో మరాఠీని రాష్ట్ర భాషగా, ఇంగ్లిష్‌ను రెండో భాషగా, హిందీని మూడో భాషగా తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం ఆదేశాలివ్వడంతో గత ఏప్రిల్ నెల నుంచి ఆందోళనలు తీవ్రమయ్యాయి. ఈ నిర్ణయం సమాఖ్య విధానానికి అనుగుణంగానే తీసుకున్నామని మహారాష్ట్ర ప్రభుత్వం సమర్థించుకుంది. నిజానికి, భారత విద్యావ్యవస్థకు ప్రోత్సాహం, క్రమబద్ధీకరణ లక్ష్యాలతో ప్రభుత్వం 1968లో జాతీయ విద్యావిధానాన్నిఅమల్లోకి తెచ్చింది. అవసరాన్ని బట్టి దానిని మార్పులు చేస్తోంది. ప్రస్తుతం ఆందోళనలకు కారణమైన త్రిభాషా విధానాన్ని ఐదేండ్ల కిందటే కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దీన్ని దశలవారీగా అమలుచేస్తున్నప్పటికీ, ఇది వివాదాస్పదంగా మారి, గతంలోనూ పలు ఆందోళనలకు దారితీసింది. మహారాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సివిల్ సొసైటీ గ్రూపులు, భాషాభిమానులు, ప్రతిపక్ష నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఉత్తర, మధ్య భారత రాష్ట్రాల్లో ప్రధానంగా మాట్లాడే హిందీ భాషను మహారాష్ట్ర ప్రజలపై బలవంతంగా రుద్దేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తున్నారు. స్వాతంత్ర్యం తర్వాత భాషాప్రయుక్త రాష్ట్రాలను ఏర్పాటు చేయడంతో మహారాష్ట్ర సహా చాలా రాష్ట్రాల్లో భాష అన్నది సున్నితమైన అంశంగా మారింది. గత ఏడాది, ఇండియా సిలికాన్ వ్యాలీగా పేరొందిన బెంగళూరులో కన్నడ భాషాభిమానులు ఆందోళనలు నిర్వహించారు. కంపెనీలు, షాపుల పేర్లను కేవలం ఇంగ్లిష్‌లోనే గాకుండా స్థానిక భాషలోనూ రాయాలనేది వారి డిమాండ్. ఈ సంఘటనలు భాషా అస్తిత్వ పోరాటాలు కేవలం మహారాష్ట్రకే పరిమితం కాదని స్పష్టం చేస్తున్నాయి. హిందీకి ప్రోత్సాహంపై అనుమానాలు. భారత్‌లో అత్యధికంగా మాట్లాడే భాష హిందీ. హిందీని ప్రోత్సహించడానికి కొన్నేండ్లుగా వివిధ ప్రభుత్వాలు పలు చర్యలు చేపట్టాయి. ఇది స్థానిక సంస్కృతిని దెబ్బతీస్తుందనే సందేహాలు వెల్లువెత్తాయి. హిందీ భాషను సమాజంపై బలవంతంగా రుద్దుతున్నారనే ఆరోపణలు రావడానికి అనేక కారణాలున్నాయి. మొదటగా, జాతీయ భాష అనే నినాదం. రాజ్యాంగం ప్రకారం భారతదేశానికి జాతీయ భాష అంటూ ఏదీ లేదు. హిందీ కేవలం అధికార భాష మాత్రమే. అయినప్పటికీ, హిందీని జాతీయ భాషగా ప్రచారం చేయాలనే తపన హిందీయేతర రాష్ట్రాలలో ఆందోళన కలిగిస్తోంది. 'ఒకే దేశం – ఒకే భాష'. ప్రభుత్వ విధానాలు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు, బ్యాంకులు, రైల్వేలు వంటి వాటిలో హిందీ వినియోగాన్ని పెంచడం, హిందీలో శిక్షణను తప్పనిసరి చేయడం, ఉద్యోగాలలో హిందీ పరిజ్ఞానానికి ప్రాధాన్యం ఇవ్వడం వంటి చర్యలు హిందీయేతర ప్రజలకు అసమానతలకు దారితీస్తాయని భావిస్తున్నారు. మూడోది, రాజకీయ ప్రకటనలు. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ తరహా ఆందోళనలు పెరిగాయి. హిందీ మాట్లాడే రాష్ట్రాల్లోని బీజేపీకి చెందిన నాయకులు తరచుగా హిందీకి ప్రాధాన్యాన్ని ఇస్తూ చేస్తున్న వ్యాఖ్యలు వివాదాస్పదమవుతున్నాయి. 'ఒకే దేశం – ఒకే భాష' అనే నినాదం భారతదేశ వైవిధ్యాన్ని విస్మరిస్తుందనే విమర్శ ఉంది. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హిందీ భాషను 'పెద్దమ్మ భాష'గా అభివర్ణించడం తీవ్ర చర్చకు దారితీసింది. ఆయన ఈ వ్యాఖ్యలు చేయడానికి కొన్ని కారణాలు ఉండవచ్చు. జాతీయ సమగ్రత దృక్పథం దీని వెనుక ఒక కారణం. భారతదేశంలో ఎక్కువ మంది ప్రజలు మాట్లాడే భాష హిందీ కాబట్టి, దేశవ్యాప్తంగా కమ్యూనికేషన్ కోసం హిందీ అవసరమని ఆయన భావించి ఉండవచ్చు. 'పెద్దమ్మ భాష'అనే పదం భాషకు ఒక గౌరవాన్ని ఆపాదించాలనే ప్రయత్నంగా కనిపించినప్పటికీ, అది ఇతర మాతృభాషల ప్రాముఖ్యాన్ని తగ్గించి చూసేవిధంగా ఉంది. మరాఠీ మాట్లాడనివారిపై దాడులు. ఏప్రిల్ నెలలో థానే జిల్లాకు చెందిన ఇద్దరు మహిళలపై మరాఠీలోనే మాట్లాడాలని పట్టుబట్టిన వ్యక్తి దాడికి పాల్పడటం, ముంబయిలో ఒక సెక్యూరిటీ గార్డుకు మరాఠీ తెలియదన్నందుకు స్థానిక ప్రతిపక్ష పార్టీ మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన (ఎంఎన్ఎస్) కార్యకర్తలు కొట్టారని ఆరోపించడం, మే నెలలో ఓ డెలివరీ ఏజెంట్ మరాఠీలో మాట్లాడలేదని ముంబయిలో ఓ జంట డబ్బులు చెల్లించడానికి నిరాకరించడం, తాజాగా మరాఠీలో మాట్లాడలేదని గత వారం ఓ దుకాణ యజమానిపై ఎంఎన్ఎస్ కార్యకర్తలుగా భావిస్తున్న కొంతమంది దాడి చేయడం వంటి సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ ఆందోళనలు, తదనంతర పరిణామాలతో సామాజిక విభజనలు పెరిగాయి. అదే సమయంలో దాదాపు రెండు దశాబ్దాలుగా రాజకీయ వైరం నెరపిన ఇద్దరు నాయకులు తమ విభేదాలను పక్కనబెట్టి కలిసిపోయారు.

# ఏపీకి పోర్టబుల్ ఆస్పత్రి...

విజయవాడ, జూలై 21

మన దేశంలో రోడ్డు ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో తక్షణ వైద్యం అందక చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా కేంద్ర ప్రభుత్వం 'భీష్మ' పేరుతో పోర్టబుల్ ఆసుపత్రిని అందుబాటులోకి తెచ్చింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మూడు భీష్మ యూనిట్లను కేటాయించింది. ఇది ఒక చిన్న ఆసుపత్రిలా పనిచేస్తుంది. దీని ద్వారా క్షతగాత్రులకు వెంటనే వైద్యం అందించవచ్చు. మన దేశలో రోడ్డు ప్రమాదాలు, ప్రకృతి విపత్తులు నిత్య కృత్యాలు. ప్రతి రోజు ఏదో ఒక చోట ప్రమాదాలు సంభవిస్తూనే ఉంటాయి. అయితే వెంటనే స్పందించి గాయపడిన వారికి చికిత్స అందిస్తే చాలా వరకు ప్రాణ నష్టాన్ని నివారించవచ్చని నిపుణులు చెబుతుంటారు. కానీ మన దగ్గర అందుకు అవసరమైన సదుపాయాలు లేవు. దీంతో ప్రమాదాలు, ప్రకృతి విపత్తులు వేళ తక్షణ సాయం అందక ప్రాణ నష్టం అధికంగా సంభవిస్తుంది. అయితే ఈ సమస్య పరిష్కారినికి కేంద్రం అద్భుతమైన ఆవిష్కరణ చేసింది. అదే భీష్మ .. పోర్టబుల్ ఆస్పత్రి. తాజాగా కేంద్ర ప్రభుత్వం ఏపీకి మూడు భీష్మ యూనిట్లు కేటాయించింది. ఆ వివరాలు..విపత్తులు, ప్రమాదాల్లో గాయపడిన వారికి వెంటనే చికిత్స అందించే సమస్యను పరిష్కరించడానికి 'భీష్మ' అందుబాటులోకి వచ్చేసింది. ఇది ఒక పోర్టబుల్ ఆసుపత్రి. దీనిని ఆరోగ్య మైత్రి క్యూబ్ పేరుతో రక్షణ, ఆరోగ్య మంత్రిత్వ శాఖలు తయారు చేశాయి. దీని అసలు పేరు భారత్ హెల్త్ ఇనీషియేటివ్ ఫర్ సహయోగ్ హితా అండ్ మైత్రి (భీష్మ). విపత్తులు, ప్రమాదాల్లో గాయపడ్డ వారికి వెంటనే వైద్యం అందించేందుకు తయారు చేసిన భీష్మ యూనిట్లను ఏపీకి కేటాయించారు. కేంద్ర ప్రభుత్వం గుంటూరు జిల్లాలోని మంగళగిరి ఎయిమ్స్‌కు మూడు భీష్మ యూనిట్లను కేటాయించింది. భీష్మ యూనిట్ అంటే 72 చిన్న క్యూబ్‌లతో కూడిన ఒక చిన్న ఆసుపత్రి. దీని బరువు ఒక టన్ను ఉంటుంది. దీనిని రోడ్డు మార్గంలో ఎక్కడికైనా సులువుగా తీసుకెళ్లవచ్చు. డ్రోన్లు, పారాచూట్‌లతో పాటు హెలికాప్టర్‌లో కూడా తరలించవచ్చు. 10 నిమిషాల్లోనే దీన్ని ఆసుపత్రిగా మార్చవచ్చు. భీష్మ లెవెల్-3 ట్రామా సెంటర్‌గా కూడా పనిచేస్తుంది. ఇది గోల్డెన్ అవర్‌లో ప్రాణాలను కాపాడుతుంది. అడ్వాన్స్‌డ్ ట్రామా లైఫ్ సపోర్ట్, విపత్తుల్లో గాయపడిన వారికి ప్రథమ చికిత్స అందిస్తుంది. దీనిలో టాక్టికల్ కంబాట్ క్యాజువాల్టీ కేర్ కూడా ఉంది. ఇక ఈ భీష్మ యూనిట్ సౌర విద్యుత్తుతో నడుస్తుంది. దీనిలో వెంటిలేటర్లు, జనరేటర్లు, పరీక్షల కిట్లు, డాక్యుమెంటేషన్ టూల్స్‌తో పాటు పోర్టబుల్ ఎక్స్‌రే, అల్ట్రా సౌండ్, ఏఈడీ, యాంటీబయాటిక్స్, ఐవీ ఫ్లూయిడ్లు, మినీ ల్యాబ్, సర్జికల్ కిట్లు, ఈసీజీ/బీపీ/ఎస్‌పీవో2 సిస్టం ఇలా చికిత్సకు అవసరమైన అన్ని యూనిట్లు ఉన్నాయి. ఇది పది నిమిషాల్లో 30కి పైగా పరీక్షల ఫలితాలను అందిస్తుంది. ఒక్కో యూనిట్‌లో 200 మందికి చికిత్స చేయవచ్చు. 20 అత్యవసర సర్జరీలు కూడా చేయవచ్చు. గుంటూరులోని ఎయిమ్స్‌కి కేంద్రం మూడు భీష్మ యూనిట్లను అందించింది. దీంతో ఎయిమ్స్‌లో వీటినిప్రదర్శించారు. విశ్రాంత ఎయిర్ మార్షల్ డాక్టర్ తన్మయ్ రాయ్, యూనిట్‌ను ఆసుపత్రిగా ఎలా మార్చవచ్చో వివరించారు. ఈ భీష్మ యూనిట్‌ను క్షతగాత్రుల పాలిట సంజీవనిగా చెబుతున్నారు.

# 24 ఏళ్ల తర్వాత తీరనున్న కల

ఏలూరు, జూలై 21 ,

కోనసీమ వాసుల చిరకాల స్వప్నం నిజమయ్యే దిశగా అడుగులు పడుతున్నాయి! కోటిపల్లి-నర్సాపురం రైల్వే లైన్ కోసం 24 ఏళ్లుగా ఎదురుచూస్తున్న ప్రజల నిరీక్షణ ఫలించనుంది. ఇక కాకినాడ, రాజమండ్రి వెళ్లాల్సిన అవసరం లేదు. మూడేళ్లలో కోనసీమలో రైలు కూత వినపడుతుంది! భూసేకరణ పూర్తి చేసి, రైల్వే లైన్ నిర్మాణ పనులు వేగవంతం చేయనున్నారు. ఈ రైలు మార్గం 8 మండలాలు, 25 గ్రామాల మీదుగా వెళుతుంది. ఆంధ్రప్రదేశ్ కోనసీమ వాసుల దశాబ్దాల కల సాకారానికి అడుగులు పడుతున్నాయి. కోటిపల్లి, నర్సాపురం మధ్య కొత్త రైల్వే లైన్ నిర్మాణం కోసం ఈ ప్రాంత వాసులు సుమారు 24 ఏళ్లుగా ఎదురు చూస్తున్నారు. వారి ఎదురు చూపులకు తెర పడనుంది. ఇక వారు రైలు ఎక్కాలంటే కాకినాడో, రాజమహేంద్రవరమో వెళ్లాల్సిన పని లేదు. వారి ప్రాంతంలోనే రైలు పరుగులు పెట్టనుంది. అన్నీ అనుకున్నట్లే జరిగితే కేవలం మూడేళ్లలోనే కోనసీమలో రైలు కూత వినిపించనుంది. కోటిపల్లి-నరసాపురం రైల్వేలైను నిర్మాణ పనులకు అడ్డంకిగా మారిన ఎలైన్‌మెంట్లపై కోర్టు స్టేలు ఎత్తేసిన సంగతి తెలిసిందే. దీంతో రెండో విడత భూసేకరణకు అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. రానున్న ఐదు నెలల్లోనే భూసేకరణ పూర్తిచేసి ఆ స్థలాన్ని రైల్వేకు అప్పగించాలనే లక్ష్యంతో అధికారులు ముందుకు వెళు_న్నారు. దీంతో రైల్వే లైన్ నిర్మాణ పనుల్లో వేగం పెరిగింది. ఈ రైల్వే లైను మొత్తం పొడవు 57.81 కిమీలు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని కోటిపల్లి నుంచి పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం వరకు దీన్ని నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ రైల్వే ప్రాజెక్టు మొత్తం 8 మండలాలు, 25 గ్రామాల పరిధిలో ఏర్పాటు కానుంది. దీనికి 846 ఎకరాల భూమి అవసరం. మొదటి విడత భూ సేకరణలో భాగంగా అధికారులు రామచంద్రపురం, అమలాపురం, కొత్తపేట మండలాల్లోని 8 గ్రామాల గుండా సుమారు 13.45 కి.మీ. పొడవున రైల్వే లైను ఏర్పాటుకు 255.835 ఎకరాలు గుర్తించారు. 22 ఏళ్ల క్రితమే అనగా 2003 సంవత్సరంలోనే అధికారులు భూమిని సేకరించగా.. రైల్వే శాఖ ఇంకా దీన్ని స్వాధీనం చేసుకోలేదు. పైగా రైతులు కూడా తమకు అదనపు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పటివరకు ఈ ప్రాజెక్టు కోసం 279 ఎకరాల భూమిని రైల్వేకు అప్పగించినట్లు రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. రెండో విడత భూసేకరణ పనుల్లో భాగంగా 34.90 కిమీల రైల్వే లైన్ నిర్మాణం కోసం అమలాపురం మండలం భట్నవిల్లి గ్రామం నుంచి మలికిపురం మండలం గుడిమెల్లంక వరకు 18 గ్రామాల పరిధిలో 590.348 ఎకరాలు సేకరించాల్సి ఉంది. ఇప్పటికే అధికారులు రాజోలు, మామిడికుదురు, మలికిపురం మండలాల్లోని 13 గ్రామాల్లో సర్వే చేసి 402.637 ఎకరాలు గుర్తించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూమి సేకరణ కోసం తొలుత ప్రాథమిక నోటిఫికేషన్ జారీచేసి, ఐదు నెలల్లో భూసేకరణ పూర్తిచేస్తామని తెలిపారు. ఆ తర్వాత మిగిలిన 188 ఎకరాల భూసేకరణపై దృష్టి సారిస్తామని తెలిపారు. ఇందు కోసం 5 గ్రామాల్లో సంయుక్త సర్వే చేసేందుకు రెవెన్యూ అధికారులకు లేఖ రాసినట్లు రైల్వే డిప్యూటీ చీఫ్ ఇంజినీర్ తెలిపారు. మూడు వంతెనల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. రైల్వే లైన్ నిర్మాణంలో భాగంగా మూడు బ్రిడ్జీల నిర్మాణం కోసం ఇప్పటికే అమలాపురం మండలం పేరూరు, మామిడికుదురులోని పాశర్లపూడి, మలికిపురంలోని గుడిమెల్లంక వద్ద 24 ఎకరాల భూమిని ఇప్పటికే రైల్వేకు అప్పగించగా పనులు ప్రారంభించారు. పనులు ఇలానే వేగంగా సాగితే మూడేళ్లలోనే కోనసీమ వాసుల కల వాస్తవ రూపం దాల్చనుంది.

# కుబేర సినిమా స్టైల్లో బ్యాంకు దోపిడీ

నెల్లూరు, జూలై 21,

నెల్లూరులో కుబేర సినిమా స్టైల్‌లో యాక్సిస్ బ్యాంకులో భారీ స్కామ్ జరిగింది. నిరుపేదలను సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా చూపించి రూ.10 కోట్లకు పైగా దోపిడీకి పాల్పడ్డారు మోసగాళ్ళు. రుణాల కోసం ఫేక్ కంపెనీలను సృష్టించి, నిరుపేదలకు తెలియకుండా రుణాల కోసం వారి ఆధార్ కార్డులు, సంతకాలు, వేలిముద్రలను తీసుకున్నారు. తీసుకున్న రుణం కట్టాలని బ్యాంక్ నుంచి నిరుపేదలకు నోటీసులు అందాయి. దీంతో ఆ నిరుపేదలు ఆందోళనలో ఉన్నారు. 6 నెలల క్రితం బ్యాంకు మేనేజర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ముత్తుకూరు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. యాక్సిస్ బ్యాంక్ భారీ స్కామ్‌పై పోలీసులు లోతుగా విచారిస్తున్నారు. దీనిపై సీఐ రవి నాయక్ మాట్లాడుతూ.. 56 మంది బాధితులను గుర్తించామని తెలిపారు. బ్యాంక్ మేనేజర్ ఫిర్యాదు మేరకు నలుగురు నిందితులపై కేసులు నమోదు చేసినట్లు వివరించారు. ఈ స్కామ్‌లో మరింత మందిని విచారించాల్సి ఉందని తెలిపారు. బ్యాంకు ఉద్యోగులను సైతం విచారిస్తామని అన్నారు.

# ఏ. ఐ. యస్. బి 9 వ జాతీయ మహాసభ లను జయప్రదం చెయ్యండి : ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి పిలుపు

కడప అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏ.ఐ.ఎస్. బి 9 వ జాతీయ మహాసభలు కడప నగర వేదికగా సెప్టెంబర్ 12,13, 14 తేదీలలో జరగనున్నట్లు ఈ మహాసభలను విద్యార్థులు యువకులు, విద్యావంతులు మేధావులు అందరు పాల్గొని జయప్రదం చేయాలని శాసనమండలి సభ్యులు ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి పిలుపునిచ్చారు. జాతీయ మహాసభలకు సంబంధించిన లోగోను ఆదివారం కడప నగరంలోని 7బిష్ట్ర కేఫ్ మినీ హాల్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సమాజంలో విద్యార్థి సంఘాల పాత్ర చాలా కీలకమైనదని, విద్యారంగ సమస్యల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల పట్ల విద్యార్థి సంఘాల పోరాటాలు స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు. విద్యార్థి సంఘాలు విద్యా సంస్థలకు విద్యార్థులకు ప్రభుత్వాలకు మధ్య వారధిలా పనిచేస్తూ నిత్యము విద్యారంగ సమస్యల పట్ల సమస్యల పోరాటాలు నిర్వహించడం హర్షనీయమని వారు కొనియాడారు. అఖిల భారత విద్యార్థి బ్లాక్ జాతీయ మహాసభలు కడప నగర వేదికగా జరుగుతున్న శుభ సందర్భంగా విద్యావంతులు మేధావులు, విద్యార్థులు యువకులు పాల్గొని జయప్రదం చేయాలని వారు తెలుపునిచ్చారు. ఆహ్వాన సంఘం అధ్యక్షులు పి.వి.సుందర రామరాజు మాట్లాడుతూ... నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలతో ముందుకు సాగుతున్న అఖిల భారత విద్యార్థి బ్లాక్ సోషలిజం శాంతి అభ్యుదయం అని నినాదాలతో ముందుకు సాగుతున్న అఖిల భారత విద్యార్థి బ్లాక్ 9 వ జాతి మహాసభలను జయప్రదం చేయాలని వారు విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు.

# లోకేష్... నీ టాలెంట్ సూపర్...

ఏలూరు, జూలై 21

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా ఆసక్తి చూపడంతో రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా జరిగిన చర్చల్లో ఏపీలో సౌరశక్తి, మైక్రో ఇరిగేషన్, పర్యాటక రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు మహీంద్రా గ్రూప్ సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ఈ మేరకు ఈవీ వాహనాలు, రక్షణ, ఏరోస్పేస్ తయారీ రంగాల్లో పెట్టుబడులకు రాయితీలు ఇస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే నారా లోకేష్.. టాప్ ఇండస్ట్రిలియస్ట్స్‌తో టచ్ లో ఉండేందుకు వినూత్న ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా మహీంద్రా గ్రూపు తమ కంపెనీకి సంబంధించిన ఓ ప్రకటనను తెలుగులో రూపొందించింది. ఒక్క నిర్ణయం చాలు...మీ విధి మీ చేతుల్లో ఉంది. ట్రక్ మార్చండి. మీ విధిని వశం చేసుకోండి అని ఆనంద్ మహీంద్రా తన సోషల్ మీడియా అకౌంట్‌లో దాన్ని షేర్ చేశారు. ఆ ప్రకటనపై నారా లోకేష్ స్పందించారు. తెలుగు ప్రకటన చాలా నచ్చింది సార్. మీ వాహనాలకు ఏపీ పెద్ద మార్కెట్. ఏపీలో అధునాతన ఆటోమోటివ్ ఎకో సిస్టమ్, పెద్ద మార్కెట్‌ను సద్వినియోగం చేసుకోవడానికి సన్ రైజ్ స్టేట్ అయిన ఆంధ్రప్రదేశ్‌లో మహీంద్రా ప్లాంట్ ను ప్రారంభించాలని కోరారు. ఏపీకి వస్తే.. ఉన్న అవకాశాలను తెలియచేయడానికి సిద్ధంగా ఉంటామన్నారు. లోకేష్ ఆఫర్ పై ఆనంద్ మహీంద్రా కూడా వెంటనే స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లో అనేక అవకాశాలు ఉన్నాయని.. ఏపీ జర్నీలో తాము కూడా భాగం అవుతామన్నారు. వివిధ రంగాల్లో కలిసి పని చేసేందుకు తమ బృందాలు ఇప్పటికే చర్చలు జరుపుతున్నాయన్నారు. సోలార్, మైక్రో ఇరిగేషన్, టూరిజంవంటి రంగాల్లో పెట్టుబడులు పెడుతున్నామన్నారు. మన ప్రయాణం ఇప్పుడే ప్రారంభమైంది...ముందు ఏమి ఉందో చూద్దామని తెలుగులో రిప్లై ఇచ్చారు. ఈ వారంలోనే నారా లోకేష్ కర్ణాటకలో ఏరో స్పేస్ పార్క్ భూ సేకరణను అక్కడి ప్రభుత్వం రద్దు చేయడంతో వెంటనే లోకేష్ స్పందించారు. తమ వద్ద భూమి అందుబాటులో ఉందని.. రావాలని ఏరో కంపెనీలకు పిలుపునిస్తూ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ వైరల్ అయింది. దీంతో కర్ణాటక పరిశ్రమల మంత్రి కూడా స్పందించాల్సి వచ్చింది. తాము భూసేకరణనుక్యాన్సిల్ చేశాం కానీ ఏరో స్పేస్ పార్క్ ని కాదన్నారు. తమ వద్ద మంచి ఎకోసిస్టం ఉందన్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆనంద్ మహీంద్రా ఆసక్తి చూపడంతో..నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. 'మనం కలిసి పనిచేద్దాం. ఈవీ



వాహనాలు, రక్షణ, ఏరోస్పేస్ తయారీ రంగాల్లోకి మీ సంస్థను విస్తరించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టే వాళ్లకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం భారీ ఎత్తున రాయితీలు ఇవ్వనుంది. మీరు వీటి తయారీకి ఏపీని ఎంచుకుంటేసంతోషిస్తాం' అని లోకేష్ పేర్కొన్నారు. ఇప్పుడు వీరిద్దర మధ్య జరిగిన చిట్ చాట్ ఆసక్తికరంగా మారింది. ఏదేమైనా ఒక్క పోస్ట్‌తో లోకేష్.. ఆనంద్ మహీంద్రాను ఒప్పించడం గ్రేట్ అంటున్నారు. ఆయనపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు జనాలు.

# అమరావతిలో ఇన్ని వ్యాలీలా

విజయవాడ, జూలై 21

అమరావతి రాజధాని నిర్మాణ పనులు ప్రారంభం అయిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రం మార్కెటింగ్ ఒక రేంజ్ లో చేసి పారేస్తున్నట్లే కనిపిస్తుంది. రాజధాని అమరావతి నిర్మాణ పనులు మొదటిదశకు సంబంధించినవి పూర్తి కావడానికి ఇంకా మూడేళ్ల సమయం పడుతుంది. ఇంకా రాజధాని అమరావతికి సరైన రహదారులు లేవు. అలాగే మౌలిక సదుపాయాలు లేవు. ఈ సమయంలో కార్పొరేట్ సంస్థలు, దేశంలోని దిగ్గజ పారిశ్రామిక సంస్థలు అమరాతిని ఒక రేంజ్ లో చంద్రబాబు మార్కెట్ చేస్తున్నారు. ఒకటి కాదు.. రెండు కాదు.. అమరావతిలో ఇన్నివ్యాలీలా అంటూ సోషల్ మీడియాలో సెటైర్లు వినిపిస్తున్నాయి. ప్రతి సమావేశంలో చంద్రబాబు అమరావతిలో వ్యాలీలు, హబ్ లు అంటూ పెద్దయెత్తున మార్కెటింగ్ చేస్తున్నారు... తొలుత అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ అన్నారు. దీనిపై పెద్దయెత్తున ప్రచారం కూడా చేశారు. క్వాంటమ్ వ్యాలీకి సంబంధించిన పనులు కూడా ప్రారంభమయినట్లు చెప్పారు. భవిష్యత్ లో రాజధాని అమరావతి ప్రపంచంలోనే అత్యున్నతమైన ఐటీ హబ్ గా మారుతుందని, క్వాంటమ్ వ్యాలీ కోసం పేరుగాంచిన సంస్థలు ముందుకు వచ్చాయని కూడా తెలిపారు. ఇక ఇటీవల కేంద్ర క్రీడా శాఖ మంత్రిని కలిసి అంతర్జాతీయ బ్యాడ్మింటన్ హబ్ గా అమరావతిని మార్చాలని కోరారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ లో జల క్రీడలకు మంచి అవకాశాలున్నాయని, అందుకోసం కోరారు. అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు క్రికెట్ స్టేడియాన్ని కూడా నిర్మించేందుకు చంద్రబాబు సిద్ధమయ్యారు... ఇక తాజాగా చంద్రబాబు హైడ్రోజన్ వ్యాలీని కూడా ప్రచారం చేయడం మొదలు పెట్టారు. గ్లోబల్ వార్మింగ్ నేపథ్యంలో గ్రీన్ హైడ్రోజన్ కు ప్రాధాన్యం పెరిగిందని, దీనిపై పరిశోధనలు చేయాలని చంద్రబాబు అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా గ్రీన్ హైడ్రోజన్ కు ప్రాధాన్యత ఇస్తుందని, భవిష్యత్ లో ఆంధ్రప్రదేశ్ గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా తయారవుతుందని అన్నారు. ఎస్ఎఆర్ఎం యూనివర్సిటీలో విద్యార్థులను ఉద్దేశించి చేసిన ఈ వ్యాఖ్యలపై వైసీపీ సోషల్ మీడియాలో సెటైర్లు వినిపిస్తున్నాయి. అమరావతి ఒక పెద్ద వ్యాలీ అని, అక్కడ ఇంకా ఎన్ని వ్యాలీలు తెస్తారంటూ వైసీపీ నేతలు సోషల్ మీడియాలో సెటైర్లు వేస్తున్నారు. మొత్తం మీద అమరావతిని ప్రపంచంలో ప్రమోట్ చేయడంలో మాత్రం చంద్రబాబు ఏ విషయంలో తగ్గడం లేదన్నది విశ్లేకుల అంచనా. మరి చంద్రబాబు కలలు సాకారమవుతాయా? లేదా? అన్నది భవిష్యత్ లో తేలనుంది.

## ఇంటికి చేరుకున్న ముద్రగడ

కిర్లంపూడి జూలై 21,

సీనియర్ నే ముద్రగడ పద్మనాభం సోమవారం అంబులెన్స్ లో కిర్లంపూడి తన నివాసానికి చేరుకున్నారు. పద్మనాభరెడ్డికి అయన భార్య దిష్టి తీసిన తరువాత కుటుంబ సభ్యులు ఇంట్లోకి తీసుకెళ్లారు. మాజీ ఎంపీ వంగా గీత జగ్గంపేట వైఎస్ఆర్సీపి ఇన్చార్జి మాజీమంత్రి తోట నరసింహం తదితరులు అయన ఇంటికి వచ్చారు.

## మృతుని కుటుంబానికి సంతాపం తెలిసినడీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి

బద్వేలు

బద్వేలు నియోజకవర్గ అట్లూరు మండలము వేములూరు గ్రామ వాస్తవ్యులు దేవర సీమయ్య నిన్నటి దినమున స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకున్న కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలియజేసినారు. ఈ కార్యక్రమములో మండల టిడిపి ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా ప్రమాణస్వీకారం

కౌతాళం

మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా వెంకటపతి రాజు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి తనయుడు తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి అనంతరం చైర్మన్ గా ఎన్నికైన వెంకటపతి రాజు కు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం రైతులకు వ్యవసాయ సహకార సంఘం ద్వారా రైతులకు మేలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప ధని, తెలుగు రైతు జిల్లా కార్యదర్శి బాపురం శివ మోహన్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి కోట్రేష్ గౌడ్, రమేష్ గౌడ్,కురుగోడు, దోడ్డన్న గౌడ్,అబ్దుల్ రెహ్మాన్,సోమశేఖర చౌదరి,శివప్ప గౌడ్,సిద్దు,రాజా బాబు, మంజునాథ ధని, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులకు ఆర్థిక చేయూత అందించాలి - ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి దబ్బేట తిరుపతి

పెద్దపల్లి

మత్స్య శాఖ సొసైటీలకు రుణ సహాయాన్ని అందించాలని రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల, యువజన సర్వీసుల మంత్రి వాకిటి శ్రీహరికి ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి దబ్బేట తిరుపతి వినతి అందజేశారు. సోమవారం ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి, స్టేట్ వీషరీస్ మల్టీ స్టేట్ కోఆపరేటివ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి దబ్బేటతిరుపతి నేతృత్వంలో మచ్చ గాంధీ మల్టీ స్టేట్ ఫిషర్ మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ పులబోయన భీమన్న ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని మంత్రి కార్యాలయంలో కలిశారు. ముదిరాజులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక చేయూతను అందించాలని, మత్స్య శాఖ సొసైటీలకు రుణ సహాయాన్ని కల్పించాలని ఈ సందర్భంగా వారు కోరినట్లు వివరించారు. సొసైటీ నెలకొల్పి రెండేళ్లు గడుస్తున్నా రుణ సహాయం లేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని మంత్రికి దృష్టికి తీసుకు వచ్చినట్లు పేర్కొన్నారు. ముదిరాజు కుటుంబాలు కేవలం పండ్లతోటలు, చేపల అమ్మకం మీద జీవనం చేస్తున్నారని వారికి ఆర్థిక చేయూతను అందించాలని, ప్రభుత్వ సహకారం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని రాష్ట్ర మంత్రి కి విన్నవించారు. తమ సమస్యలపై సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర అధ్యక్షులు దామెర రాజయ్య, ప్రచార కార్యదర్శి బోయపోతుల కొమరయ్య, ఫిషరీస్ సభ్యులు ఊదరి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## అరుణాచలం కు ఆర్టీసీ బస్సు

జయశంకర్ భూపాలపల్లి,

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రజానికానికి ఒక శుభవార్త... ఈ నెల 28 జూలై రోజున కాణిపాకం, గోల్డెన్ టెంపుల్, అరుణాచలం, కాంచీపురం, తిరుపతి, శ్రీకాళహస్తి ప్రత్యేక బస్సు నడిపించబడుతుందని డిపో మేనేజర్ ఇందు తెలిపారు. ఈ టూర్ ప్యాకేజ్ టికెట్ ధర ఒక్కరికి 5300 రూపాయలు. ప్రయాణం చేయాలనుకునేవారు సీటు బుకింగ్ కోసం ఈ నెంబర్‌కు కాల్ చేయవచ్చని తెలిపారు: 9701967519, 8801778959 మరియు వచ్చే నెలలో కూడా వారానికి ఒకటి చొప్పున టూర్ ప్యాకేజీలు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా విజయవాడ, అన్నవరం , భద్రాచలం, పంచారామాలు, షిరిడి వంటి ప్రముఖ యాత్ర స్థలాలు ఉండనున్నాయి.

# 2 కిలోలు 22 వేలు

కాకినాడ, జూలై 21,

వర్షాకాలం వచ్చిందంటే చాలు పులసలు ఎప్పుడు వస్తాయా వేలంలో ఎంతకు దక్కించుకుంటామా అని ఎదురుచూస్తుంటారు. ఈ సీజన్ ఇదివరకే రెండు పులసలు మత్స్యకారుల వలకు పడ్డాయి. ఈ సీజన్లో ఖరీదైన పులస చేప శనివారం జాలర్ల చేతికి చిక్కడంతో వారి పంట పండింది. యానాం గోదావరిలో మత్స్యకారులకు చిక్కిన పులస వేలంపాటలో 22,000 రూపాయలు పలికింది. గోదావరికి ఎదురీదుతూ వచ్చే పులసను పుస్తెలమ్మి అయినా తినాల్సిందే అంటారు.ఒక కేజీ 800 గ్రాముల బరువు ఉన్న ఆ పులస చేపను యానాం బీచ్ లో జరిగిన వేలంపాటలో స్థానిక మహిళ పొన్నమండ రత్నం రికార్డు ధరకు దక్కించుకున్నారు. దాంతో ఈ సీజన్లో ఇప్పటివరకూ ఇద ఖరీదైన పులస చేపగా నిలిచింది. మల్లాడి ప్రసాద్ అనే మత్స్యకారుడికి ఆ పులస చేప దొరికింది. కొందరు ఆ పులసను వేలంలో దక్కించుకుని వండుకుని తింటారు. మరికొందరు పులస చేపను మరొకొంత లాభానికి ఇతరులకు విక్రయిస్తుంటారు. గత ఏడాది ఇదే మత్స్యకారుడి వలకు చిక్కిన పులస రికార్డు స్థాయిలో రూ.23 వేల ధర పలికింది. ఈ సీజన్లో తాజాగా రూ.22 వేలు పలికిన పులస ఇప్పటివరకూ ఖరీదైనదిగా చెప్పవచ్చు.ఈ ఏడాది గోదావరిలో పులస చేప దాదాపు రెండు వారాల కిందట మత్స్యకారుల వలకు చిక్కింది. అది ఈ సీజన్లో తొలి పులస చేప. కాగా, యానాం బీచ్ లో వేలం పాటలో కేవలం రూ.4 వేలు ధర పలికింది. రెండు రోజుల కిందట మరో మత్స్యకారుడి వలకు చిక్కిన పులస చేప కాస్త పరవాలేదనిపించింది. రెండో పులస చేప రూ.12 వేలు ధర పలికింది. ఈ ఏడాది పులస చేపలకు డిమాండ్ తగ్గిందా ఏంటి అని స్థానికంగా చర్చ జరుగుతున్న క్రమంలో తాజాగా రికార్డు ధర వచ్చింది. స్థానిక మహిళ రూ.22 వేలకు పులసను దక్కించుకుంది. పులస చేపను యానాంలోని రాజీవ్ బీచ్ లో వేలం వేస్తుంటారు. వేలంలో పాల్గొనేవారు ఓసారి ముందుగా పులస చేపను చూసుకుంటారు.



వేలంలో పాల్గొనేవారు ఒక్కొక్కరుగా వెళ్లి పులస చేపను పరిశీలిస్తారు. అంతా ఓకే అనుకుంటే వేలంలో పాల్గొని తమకు తోచిన ధర పాడి పులస చేపను పట్టుకెళ్తారని వేలం పాట నిర్వాహకులు, స్థానికులు తెలిపారు. జులై నుంచి అక్టోబర్ వరకు పులసలు సముద్రం నుంచి గోదావరి నదిలోకి ఎదురీదుతూ వస్తాయి. ఇక్కడ గుడ్లు పెట్టి వెళ్లే క్రమంలో మత్స్యకారుల వలకు చిక్కుతుంటాయి. దాంతో మత్స్యకారులకు పులస రికార్డు రేటు పలికితే మంచిగా గిట్టుబాటు అయినట్లే.కొందరు వేరే చేపలను తెచ్చి పులస చేప అని విక్రయించాలని చూస్తుంటారు. కానీ గోదావరి ప్రజలు, స్థానికులు పులస చేప కాదని ఈజీగా గుర్తు పడతారు. విక్రయించే వారు చాలా జాగ్రత్త పడతారు.

# జైలులో జగన్ కోటరీ

రాజమండ్రి, జూలై 21,

వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు అంత్యంత సన్నిహితులుగా ఉన్నవారంతా జైలు ఊచలు లెక్కపెట్టేందుకు సిద్ధంగా ఉండాల్సిందే. గత ఐదేళ్లలో జగన్ కు అనుకూలంగా ఉన్న అనేక మందిని ఇప్పటికే జైలుకు పంపారు. మద్యం స్కామ్ కేసులో ముఖ్యమంత్రి కార్యాలయంలో పనిచేసిన మాజీ ఐఏఎస్ అధికారి ధనుంజయ్ రెడ్డి తో పాటు ఓఎస్డీగా వ్యవహరించిన కృష్ణమోహన్ రెడ్డి, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో పాటు తాజాగా మిథున్ రెడ్డి కూడా అరెస్ట్ అయ్యారు. అంటే జగన్ కు అత్యంత సన్నిహితంగా వ్యవహరించిన వారు ఇదే కేసులో జైలులో ఉన్నట్లయింది. జగన్ కు అత్యంత ఆప్తులుగా గత ఐదేళ్లలో వ్యవహరించిన వారందరూ వరసగా జైలుకు వెళుతున్నారు.కేవలం మద్యం కేసు మాత్రమే కాదు.. అనేక కేసులు వరసగా వైసీపీ నేతలను చుట్టుముట్టేటట్లు కనిపిస్తున్నాయి. తర్వాత మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ శాఖ భూములను కబ్జా చేశారన్న ఆరోపణలపై అరెస్ట్ చేసే అవకాశాలను కొట్టిపారేయలేం. ఎందుకంటే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇద్దరూ తొలి నుంచి వైరంతో ఉన్నవాళ్లే. కళాశాలలో చదివే నాటి నుంచి వీరి మధ్య వైరం ఉందంటారు. అదే వైరం రాజకీయాల్లోనూ కొనసాగుతూ వచ్చింది. ఇక మద్యం స్కామ్ కేసులో కాకుంటే మరొక కేసులో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కూడా అరెస్ట్ అయ్యే అవకాశాలున్నాయని చెబుతున్నారు. ఇప్పటికే పలు కేసులు ఆయనపై నమోదయ్యాయి.మరొకవైపు గత ఐదేళ్ల కాలంలో సకల శాఖ మంత్రిగా వ్యవహరించారని తెలుగుదేశం పార్టీ ఆరోపించిన సజ్జల రామకృష్ణారెడ్డిని కూడా కేసులు వదిలపెట్టవన్నది వాస్తవం. ఆయనపై కూడా కేసులు నమోదు చేయడమే కాకుండా కటకటాలు లెక్కపెట్టిస్తారన్న టాక్ బలంగా వినపడుతుంది. ఐదేళ్ల పాటు తమ పార్టీ కార్యకర్తలు, నేతలపై అక్రమ కేసులు బనాయించడంలోనూ, పోలీసు అధికారులకు డైరెక్షన్ ఇవ్వడంలో సజ్జల రామకృష్ణారెడ్డి ప్రమేయం ఉందని తెలుగుదేశం పార్టీ శ్రేణులు గుర్రుగా ఉన్నాయి. సోషల్ మీడియాలోనూ ఆయన అరెస్ట్ ఎప్పుడంటూ ప్రశ్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే సజ్జల రామకృష్ణారెడ్డిని కూడా త్వరలో అరెస్ట్ చేస్తారన్న ప్రచారం అయితే ఊపందుకుంది. ఈ ఏడాదిలోనే ఈ కేసులన్నీ పూర్తిచేసి కీలమైన నేతలను అరెస్ట్ చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తుంది.

# సర్వేల వెనుక ప్రభుత్వ పెద్దలు

నెల్లూరు,జూలై 21

ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతోంది. అయితే ఈ ఏడాదిలోని అనేక రకాల సర్వేలు వచ్చాయి. ప్రభుత్వ పెద్దల పనితీరుపై మంచి మార్కులే పడ్డాయి. కానీ కొంతమంది ఎమ్మెల్యేల తీరు బాగా లేదంటూ సర్వేలు తేల్చి చెప్పాయి. అయితే అసంతృప్తి, వ్యతిరేకత అనే అంశాల చుట్టూ ఈ సర్వేలు కొనసాగాయి. కానీ ఏడాది పాలనలోనే ఇలా సర్వేలు చేయడం ఏపీలో ప్రత్యేకత. అయితే ఈ సర్వేల వెనుక ఎవరు ఉన్నారన్నది ఒక అనుమానం. అయితే ఈ సర్వేల వెనుక ప్రభుత్వమే ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. 2029 ఎన్నికలను లక్ష్యంగా చేసుకొని సీఎం చంద్రబాబు పక్కగా అడుగులు వేస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల నాడిని పట్టుకునేందుకు ఈ సర్వేల ద్వారా ప్రభుత్వమే ముందుకు వెళుతోందన్నది ఒక ప్రధానమైన అనుమానం. దాదాపు అన్ని సర్వేలు ప్రభుత్వ పెద్దల పనితీరు బాగుందని చెప్పడం విశేషం.ఈసారి కూటమి కట్టడంతో అద్భుత విజయం దక్కించుకున్న ఈ మూడు పార్టీలు. కనీసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదు. అయితే ఏపీ రాజకీయాలు ప్రత్యేకంగా ఉంటాయి. అందుకే ఈసారి జగన్మోహన్ రెడ్డికి అవకాశం ఇవ్వకూడదని చంద్రబాబు, పవన్ ద్వయం భావిస్తోంది. అందుకే వరుసగా సర్వేలు చేపట్టి ప్రజల మూడ్ కు అనుగుణంగా పాలన సాగించాలని భావిస్తున్నట్లు సమాచారం. పైగా ఇది ఎమ్మెల్యేలకు హెచ్చరికల ఉంటుందని భావించి ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే కూటమి ఎమ్మెల్యేలకు చంద్రబాబు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించారని.. వారి ఆకాంక్షలకు అనుగుణంగా నడుచుకోవాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. అటు తరువాత చాలామంది ఎమ్మెల్యేల పనితీరుపై అభ్యంతరాలు ఉండడంతో నేరుగా హెచ్చరికలు కూడా జారీ చేశారు. అయినా వారి తీరులో మార్పు రాకపోవడంతో ఈ సర్వేల ద్వారా వారిని అదుపులోకి తెచ్చుకోవాలని ప్రయత్నించినట్లు సమాచారం.చాలామంది ఈసారి కొత్తవారు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. అటువంటి వారు ఎక్కువగా దూకుడు కనబరుస్తున్నారని ప్రచారం సాగుతోంది. రాజకీయాలకు కొత్త కావడంతో ఒత్తిడికి గురవుతున్నారని.. వారిపైనే అవినీతి ఆరోపణలు ఎక్కువగా వస్తున్నాయని తెలుస్తోంది. అందుకే వారిని సైతం అదుపులో పెట్టేందుకు ఈ కొత్తగా సర్వే పేరుతో కట్టడి చేసే ప్రయత్నం చేస్తున్నారని తెలుస్తోంది. ఇప్పటివరకు వెళ్లడైనా సర్వేలు చూస్తే.. గతంలో అవి తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ఫలితాలు ఇచ్చినవే. టిడిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఆ పార్టీకి అనుకూలంగా పనిచేసినవి. అటువంటిది టిడిపి అధికారంలో ఉన్న పార్టీ. ఈ సమయంలో ఆ పార్టీకి వ్యతిరేకంగా సర్వేలు ఇవ్వాల్సిన అవసరం లేదు. ఏడాది పాలనలోనే అన్ని జరిగిపోవు. కానీ ఈ ఏడాది పాలనపై సర్వేలు ఇవ్వడం మాత్రం నిజంగా ఆలోచించదగ్గ విషయం. పైగా ప్రభుత్వ పెద్దల పనితీరు బాగుంది.. ప్రభుత్వం పట్ల ప్రజలు సంతృప్తితో ఉన్నారు.. కానీ ఎమ్మెల్యేల ప్రవర్తన పై వ్యతిరేకిస్తున్నారు. ఇలా చెబుతున్నాయి ఆ సర్వేలు. సో ఈ సర్వేల వెనుక కచ్చితంగా ప్రభుత్వ పాత్ర ఉందన్నది విశ్లేషకుల అభిప్రాయం. 2029 ఎన్నికల వరకు ఇలాంటి సర్వేలు వస్తూనే ఉంటాయి. అయితే ఇప్పుడు వచ్చిన సర్వేల ఫలితాలను చూసి వైసిపి మురిసిపోవడం లేదు. కచ్చితంగా దీని వెనుక ప్రభుత్వ పాత్ర ఉంటుందన్న అనుమానాలు ఆ పార్టీకి లేకపోలేదు. చూడాలి ఎవరి లెక్కలు వారివి..

## కళ్యాణ మహోత్సవానికి మంత్రి ఆనం ను ఆహ్వానించిన ఫిట్ పర్సన్

బ్రహ్మంగారిమఠం భూత, భవిష్యత్తు, వర్ధమాన కాలజ్ఞాని జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాములవారి మఠంలో ఆగస్టు నెల ఎనిమిదో తారీఖున బ్రహ్మంగారిమఠం లో శ్రీ మాతా గోవింద మాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మాస కల్యాణ మహోత్సవము జరుపుతున్నామని ఆ కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి గారిని ఆహ్వానించడం జరిగినదని అందుకు మంత్రిగారు సుముఖత వ్యక్తం చేస్తూ తప్పకుండా ఈ మాస కల్యాణ మహోత్సవానికి తాను హాజరవుతానని మంత్రి చెప్పినట్లు బ్రహ్మంగారిమఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ సోమవారం ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రిని కలిసిన సందర్భంలోనే ఆగస్టు నెలలో జరిగే మాస కల్యాణ మహోత్సవానికి సంబంధించిన గోడ పత్రికను కూడా మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందన్నారు .ఈ సందర్భంగా మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠంలో మొట్టమొదటిసారిగా ఈ యొక్క మాస కల్యాణ మహోత్సవం ప్రతినెల జరపడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని ఆయన కొనియాడారు సంవత్సరానికి రెండుసార్లు మాత్రమే శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి సమేత మాత గోవింద మాంబతో కలిపి కళ్యాణం జరుగుతూ ఉండేదని ఇప్పుడు నెలకోసారి ఈ మాస కళ్యాణం జరగడం భక్తులు స్వామివారి కల్యాణాన్ని దగ్గరుండి చేపించే అవకాశం బ్రహ్మంగారిమఠం వారు ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. ఈ మాస కల్యాణ ఉత్సవాన్ని స్వామి వారి భక్తులు అందరూ, విరివిగా ఉపయోగించుకొని ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని ప్రజలు, భక్తులకు మంత్రి పిలుపునిచ్చారన్నారు. అలాగే స్వామివారి రథం మాడవీధులు రోడ్డు విస్తరణకు ప్రభుత్వం తరఫున అన్ని విధాల సహాయ సహకారములు ఉంటాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలియజేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఆనం అల్లుడు బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ రితీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి మాస కల్యాణ మహోత్సవాలను నెలనెలా ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని దగ్గరుండి భక్తులు వారి వారి పేర్ల మీద చేపించేందుకు సులువుగా ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని రితీష్ కుమార్ అని పిలుపునిచ్చారు. అలాగే ఈ మాస కల్యాణ మహోత్సవాలలో పాల్గొనేందుకు తమ కుమారుల పేరిట రెండు లక్షల రూపాయలు ఈ యొక్క మాస కళ్యాణంనకు శాశ్వత ఉభయదారులుగా ఉంటాము అని రితీష్ కుమార్ రెడ్డి హామీ ఇవ్వడం జరిగినదని బ్రహ్మంగారిమఠం దేవాలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మఠం సిబ్బంది తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే రోడ్డు వేయించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్.

మైదుకూరు మైదుకూరు మునిసిపాలిటీ పరిధిలోని 13వ వార్డు శ్రీరామ నగర్ వీధి లో చిన్నపాటి వర్షానికి వర్షపు నీటితో దయనీయంగా తయారైన రోడ్డు సమస్యను మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారుల చేత రోడ్డు వేయించినందుకు 13వ వార్డు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వివరాల్లోకి వెళితే రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి మైదుకూరు మున్సిపాలిటీ 13 వ వార్డు శ్రీరామ్ నగర్ వీధి రోడ్డు దెబ్బతిని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అనే విషయం టీడీపీ నాయకులు పాశం మారుతీ , రేనాటి వెంకట సుబ్బయ్య ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ వెను వెంటనే మున్సిపాలిటీ అధికారులకు తెలియజేసి ఇవాళ రోడ్డు వేయించటం జరిగిందని శ్రీరామ్నగర్ వీధి ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శ్రీరామ నగర్ వీధి ప్రజలు మాట్లాడుతూ ఎమ్మెల్యే తమ సమస్యను తెలుసుకొని, వెంటనే స్పందించి రోడ్డు వేయించినందుకు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ కి కృతజ్ఞతలు తెలియ చేశారు.

# మళ్లీ ఆశ చిగురిస్తోందా

విశాఖపట్టణం,జూలై 21 ,

ఆంధ్రప్రదేశ్ లో భారతీయ జనతా పార్టీకి ఓటు బ్యాంకు లేదు. మోదీ చరిష్మా ఉన్నప్పటికీ స్థిరమైన ఓటు బ్యాంకు కొన్ని దశాబ్దాల నుంచి లేదు. నేటికీ ఆ ఓటు బ్యాంకు శాతం మాత్రం పెరగలేదు. టీడీపీతో పొత్తు పెట్టుకుని పోటీ చేసిన నాడే ఏదో నాలుగైదు సీట్లువస్తాయి. ఇక్కడ పార్టీ అధ్యక్షులు మారినా.. సామాజికవర్గాల పరంగా ఎంపిక చేసినా.. ఫలితం లేదు. అనేక ప్రయోగాలు చేసిన కేంద్ర నాయకత్వం చివరకు ఆంధ్రప్రదేశ్ లో ఒంటరిగా వెళ్లలేమని డిసైడ్ అయినట్లుంది. అందుకే తొలి నుంచి పార్టీని నమ్ముకున్న వారికి మాత్రమే కీలక పదవులను అప్పగిస్తూ వస్తుంది. ఎవరికీ విడిగా పోటీ చేసే పరిస్థితి లేదు. 2019లో బీజేపీ ఒంటరిగా పోటీ చేసి ఉద్దండులైన వారంతా ఓటమినే చవి చూశారు... ఎవరూ గెలవలేదు. కొన్ని చోట్ల అయితే డిపాజిట్లు కూడా రాలేదు. ఇప్పుడు పొత్తుతో ఎన్నికయిన పురంద్రీశ్వరి పార్లమెంటు సభ్యురాలిగా విశాఖలో ఒంటరిగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. మొన్న పొత్తుతో రాజమండ్రి నుంచి గెలిచారు. విష్ణుకుమార్ రాజు 2014లో గెలిచారు. 2014 ఎన్నికల్లోనూ ఎమ్మెల్యేగా గెలిచారు. అంతే తప్ప 2019 ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి గెలవలేకపోయారు. ఇక సోము వీర్రాజు కూడా అంతే. కన్నాలక్ష్మీనారాయణ నరసరావుపేట ఎంపీగా 2019 ఎన్నికలలో పోటీ చేసి ఓడిపోయి మొన్న టీడీపీలో చేరి సత్తెనపల్లి ఎమ్మెల్యేగా గెలిచారు. ఇలా చాలా ఎవరిని తీసుకున్నా బీజేపీ ఒంటరిగాపోటీ చేసినప్పుడు తోలని చెప్పుకుంటున్న వారు కూడా గెలవలేకపోయారు. . అంటే బీజేపీకి ఏపీలో ఏ మాత్రం ప్రజాదరణ, ఓటు బ్యాంకు ఉందో అర్థం చేసుకోవచ్చు. నాయకత్వ లేమితో పాటు ఎవరికీ వ్యక్తిగత ఇమేజ్ లేదని, వారికి గెలిచే సత్తా లేదని రికార్డులు చెబుతున్నాయి. అందుకే బీజేపీ కేంద్ర నాయకత్వం కూడా ఈ సారి గెలిచినప్పటికీ పార్టీలో తామే కీలకం అని భావిస్తున్న వారిని పక్కన పెట్టింది. కేంద్ర మంత్రి పదవిని శ్రీనివాసరాజుకు ఇచ్చింది. రాష్ట్ర మంత్రి పదవిని సత్యకుమార్ యాదవ్ కు కేటాయించింది. రాజ్యసభ పదవిని పాక సత్యనారాయణకు ఇచ్చింది. అంటే కమలం పార్టీ నాయకుల సత్తా కేంద్ర నాయకత్వానికి అర్థమయిందనే అంటున్నారు. అందుకే పార్టీ వీరికి పెద్దగా ప్రాధాన్యం ఇవ్వలేదని చెబుతున్నారు. ఇటీవల బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కూడా పార్టీకి నమ్మకంగా ఉన్న మాధవ్ ను ఎంపిక చేసిందంటున్నారు. మొత్తం మీద కేంద్ర నాయకత్వానికి రాష్ట్ర నాయకుల మీద విశ్వాసం లేదన్నది మాత్రం అర్థమయినట్లు కనిపిస్తుంది.

# ఉద్యమకారుల హక్కులు, ఆత్మగౌరవం,కొరకు చలో గన్ పార్క్...

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి పిలుపు.**

జమ్మికుంట, ప్రజాక్రాంతి జూలై 21...

సోమవారం జమ్మికుంట లో ఏర్పాటు చెసినా విలేకరుల సమావేశములో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మట్లాడుతుతెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్, ఆదేశాల మేరకు హుజురాబాద్ నియోజకవర్గం మరియు జమ్మికుంట, ఇల్లంతకుంట మండల కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి, నియామాకపు ఉత్తర్వులు అందజేశారు. హుజురాబాద్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా నకీర్త.రాజు, ను జమ్మికుంట మండల ఉపాధ్యక్షునిగా పేరవేని. రమేష్, ఇల్లంతకుంట మండల సహాయ కార్యదర్శిగా గుడికందుల.రాజయ్య,ను నియమిస్తూ, ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎక్కటి సంజీవరెడ్డి, మరియు నాయకులు మాట్లాడుతూ: మంగళవారం రోజు చలో ఘన్‌పార్క్ హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమానికీ తెలంగాణ ఉద్యమకారులు తమ విధిగా భావించి హజరు అయి వారి హక్కుల కోరకు ఉద్యమకారుల ఆత్మగౌరవం కోసం హజరు కాగలరని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎక్కటి.సంజీవరెడ్డి పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమములో ఆరే.రమేష్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ కార్యదర్శి పాకాల.మల్లారెడ్డి, గురుకుంట్ల.రాజీరు, ముత్యాల.రమేష్, పెరవేన.కుమార్ యాదవ్, మిల్కూరి.మల్లారెడ్డి, తధితరులు పాల్గొన్నారు...

## బైక్ దొంగల అరెస్టు

గుడివాడ

రాష్ట్రంలోని ఐదు జిల్లాల పరిధిలో చోరీలకు పాల్పడుతున్న బైక్ దొంగలను కృష్ణాజిల్లా గుడివాడ పోలీసులు అరెస్టు చేశారు. స్వాధీనం చేసుకున్న బైక్ లు, పోలీసులు మీడియా ముందు ప్రదర్శించగ, గుడివాడ డిఎస్పి ధీరజ్ వినిల్ వివరాలు వెల్లడించారు.ఐదు జిల్లాల్లోనీ 11 పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను అరెస్టు చేసినట్లు



తెలిపారు.దొంగల్లో ఒకరు ఆటో డ్రైవర్ కాగా, మరొకరు టాపిక్ పని చేస్తున్నారన్నారు.వారి వద్ద ఆరు లక్షల, 50వేల విలువచేసే 14 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని డిఎస్పి ధీరజ్ వినీల్ చెప్పారు. పార్కింగ్ ప్రాంతాలు మరియు, రద్దీ ప్రదేశాల్లో రెక్కి నిర్వహించి వీళ్ళు దొంగతనాలు చేస్తున్నారని ఆయన తెలిపారు. నిందితులను కోర్టులో హాజర పరుస్తామని ఆయన అన్నారు. దొంగలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన వన్టౌన్ సి.ఐ కే.శ్రీనివాస్, ఎస్సై గౌతమ్ కుమార్, కానిస్టేబుళ్లు సురేంద్రబాబు, వేణుగోపాల్, మురళీకృష్ణ, సత్యనారాయణలను అభినందించిన డిఎస్పి ధీరజ్ వినీల్ వారికి రివార్డులు అందించారు.

## వైభవంగా స్వామివారి తులసీ దళార్చన

సింహాచలం

సింహాచలం ఆలయ వైదిక సిబ్బంది ఆలయ అధికారులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు తులసి దళాల తో అత్యంత వైభవంగా తులసీ దళార్చన తులసీ దళార్చన లో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తులు సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా తులసీ దళార్చన అత్యంత వైభవంగా, నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధీష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి తులసీ దళార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

## వైకాపా నిరసన

కొవ్వూరు

ఎంపీ మిథున్ రెడ్డి అక్రమ అరెస్టుకు నిరసనగా మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, రాజమండ్రి పార్లమెంట్ ఇంచార్జ్ గూడూరు శ్రీనివాస్,కొవ్వూరు ఇంచార్జ్ తలారి వెంకట్రావు, పార్టీ శ్రేణులతో కలిసి తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు బస్టాండ్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు..ఈసందర్భంగా మాజీ మంత్రి వేణు మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి బదులు రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని రాష్ట్రంలో చంద్రబాబు లోకేష్ చెప్పిన విధంగా రాజ్యాంగ వ్యవస్థలన్నీ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని మాత్రమే అమలు చేస్తూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నాయి రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తూ చంద్రబాబు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలియజేశారు...

# వర్మపైనే గీత భారమంతా...

పిఠాపురం, జూలై 21

పిఠాపురంవిషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆలోచన ఏంటి? కనీసం అక్కడ వాయిస్ వినిపించేవారు లేరు. మొన్నటి ఎన్నికల్లో పోటీ చేసిన వంగా గీత పెద్దగా కనిపించడం లేదు ఎందుకు? పొలిటికల్ సర్కిల్లో ఇదే ఆసక్తికర చర్చ. 2019లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచారు పెండ్యం దొరబాబు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ఆయన జనసేనలో చేరిపోయారు. దీంతో జనసేన బలమైన శక్తిగా ఎదిగింది. ఎందుకో వంగా గీత మాత్రం పెద్దగా స్పందించడం లేదు. పార్టీ కార్యక్రమాలను తూతూ మంత్రంగా చేపట్టి వదిలేస్తున్నారు. అయితే భవిష్యత్తు కార్యాచరణ దృష్ట్యా ఆమె వెనక్కి తగ్గినట్లు ప్రచారం నడుస్తోంది.వంగా గీతాది సుదీర్ఘ రాజకీయ నేపథ్యం. ఆమె తెలుగుదేశం పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు. ఆ పార్టీలో చురుగ్గా పనిచేశారు. తరువాత ప్రజారాజ్యం పార్టీలో చేరారు. ఆ సమయంలో మెగాస్టార్ కుటుంబంతో ఆమెకు మంచి సంబంధాలే నడిచాయి. వంగా గీత విషయంలో మెగా ఫ్యామిలీ కూడా చాలా సానుకూలంగా ఉంటుంది. అయితే వైసిపి హయాంలో కాకినాడ ఎంపీగా పనిచేశారు గీత. తరువాత పవన్ కళ్యాణ్ పై అనూహ్య పరిస్థితుల్లో పోటీకి నిలబడాల్సి వచ్చింది. అయితే ఆ సమయంలో సైతం పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తన ప్రత్యర్థి వంగా గీత మంచి మహిళ అని.. ఎప్పటికైనా ఆమె జనసేనలో చేరడం ఖాయమని తేల్చి చెప్పారు. అయితే పిఠాపురం నియోజకవర్గంలో రెండు మూడు ఘటనలు జరిగాయి. కానీ వంగా గీత పెద్దగా స్పందించలేదు.తాజాగా రాష్ట్రస్థాయిలో కూటమి ప్రభుత్వవైఫల్యాలపై ఆందోళనలు జరపాలని జగన్మోహన్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కానీ పిఠాపురం నియోజకవర్గంలో మాత్రం ఎక్కడ ఆందోళనలు జరగలేదు. తొలి రెండు రోజులు వంగా గీత నేతృత్వంలో కార్యక్రమాలు నిర్వహించారు. కానీ 100కు మించి వైసిపి కార్యకర్తలు హాజరు కాలేదు. దీంతో ఆమె పునరాలోచనలో పడిపోయినట్లు తెలుస్తోంది. మరోవైపు గీత భవిష్యత్తు విషయంలో ఒక ఆలోచనకు వచ్చినట్లు ప్రచారం నడుస్తోంది. పిఠాపురం వర్మ విషయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ భిన్న ప్రచారం చేస్తోంది. ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరితే సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే భవిష్యత్తులో వర్మ వైసీపీలోకి వస్తే తన పరిస్థితి ఏంటనేది గీతకు తలెత్తుతున్న అనుమానం. అందుకే పార్టీ కార్యక్రమాలను ఏదో తూతూ మంత్రంగా నిర్వహించాలన్న ఆలోచనతో ఆమె ఉన్నట్లు వైసిపి వర్గాలు చెబుతున్నాయి. అందుకే పిఠాపురం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉన్నా.. లేనట్టేనని ఆ పార్టీ వర్గాలే చెబుతుండడం విశేషం.ప్రస్తుతం అక్కడ జనసేన బలంగా ఉంది. వైసీపీ ఎమ్మెల్యేగా ఐదేళ్లపాటు పదవి చేపట్టిన పెండ్యం దొరబాబు తన అనుచరులు, క్యాడర్ తో జనసేనలోకి వచ్చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంప్రదాయ ఓటు బ్యాంకు కొనసాగుతూ వస్తోంది. అయితే వైసిపి ఎక్కువగా వర్మపై ఫోకస్ పెడుతుండడం.. గీత భవిష్యత్తుపై నీలి నీడలు కమ్ముకుంటున్నాయి. అయితే మెగా ఫ్యామిలీతో ఆమెకు ఉన్న అనుబంధం దృష్ట్యా జనసేనలోకి వచ్చినా ఆశ్చర్యపోనవసరం లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. భవిష్యత్తులో పిఠాపురం నియోజకవర్గ రాజకీయాల్లో సంచలనాలు నమోదయ్యే అవకాశాలు మాత్రం స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# అధ్యక్షా ... అనడం కోసం తాపత్రయం

## ఎన్నాళ్లీ... ఎదురుచూపులు

అనంతపురం, జూలై 21,

చాలామంది తమ వారసులను రాజకీయంగా ఉన్నత పదవుల్లో చూడాలని పరితపిస్తుంటారు. కానీ కొందరే సక్సెస్ అవుతారు. తాము క్రియాశీలకంగా ఉన్నప్పుడే వారసులను రాజకీయంగా సెట్ చేయాలని ఎక్కువ మంది భావిస్తారు. కానీ కొంతమందికి అది వీలవుతుంది. చాలామంది దశాబ్దాలుగా ఎదురు చూడాల్సి వస్తుంది. అటువంటి యువ నేతలు, వారసులు ఏపీలో చాలామంది ఉన్నారు. దశాబ్దాలుగా సరైన విజయం దక్కక.. చట్టసభల్లో అడుగుపెట్టలేక రాజకీయాల్లో ఇబ్బంది పడిన వారు ఉన్నారు. అయితే ఒకసారి రాజకీయాల్లోకి రావడమే కానీ.. తిరిగి వెళ్లే పరిస్థితి ఉండదు. ఇప్పుడు కూడా చాలామంది వారసులు సరైన విజయం కోసం పరితపిస్తూనే ఉన్నారు. అటువంటి వారసుల తండ్రులు పేరు మోసిన నేతలే. కానీ క్షేత్రస్థాయిలో వారికి విజయం అందని ద్రాక్ష గానే ఉంది.తండ్రి అకాల మరణంతో రాజకీయాల్లోకి వచ్చారు కింజరాపు రామ్మోహన్ నాయుడు. అంతవరకు ఎర్రం నాయుడుకు ఒక కుమారుడు ఉన్నారని కూడా ఎవరికీ తెలియదు. కానీ చక్కటి వాగ్దాటితో, చరిస్మ కలిగిన నేతగా ఎదిగారు రామ్మోహన్ నాయుడు. మూడుసార్లు వరుసగా ఎంపీగా గెలిచి అతి చిన్న వయసులోనే కేంద్ర పౌర విమానయాన శాఖను దక్కించుకున్నారు. నారా లోకేష్ తో పాటు చంద్రబాబు కు ఇష్టమైన యువనేతగా మారిపోయారు. అటు తరువాత అమలాపురం ఎంపీ హరీష్ కుమార్ తండ్రి వారసత్వంగా రాజకీయాల్లోకి వచ్చి తొలి ప్రయత్నంలో విఫలమయ్యారు. రెండో ప్రయత్నంలో ఎంపీ అయ్యారు.అయితే చాలామంది వారసులు సరైన గెలుపు కోసం ఎదురు చూస్తూనే ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసి సత్తా చాటాలని భావిస్తున్నారు. వంగవీటి మోహన్ రంగా కుమారుడు రాధాకృష్ణ 2004లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. అటు తరువాత ఎన్నికల్లో పోటీ చేస్తూ వస్తున్నారే కానీ గెలుపు తట్టలేదు. గత రెండు ఎన్నికల్లో ఆయన పోటీ చేసే అవకాశం చిక్కలేదు. వచ్చే ఎన్నికల్లో మాత్రం పోటీ చేసి చట్టసభల్లో అడుగుపెట్టాలని గట్టి ప్రయత్నం లోనే ఉన్నారు. దేవినేని నెహ్రూ కుమారుడు అవినాష్ పరిస్థితి అలానే ఉంది. కాంగ్రెస్, టిడిపి, వైసీపీ నుంచి ఆయన చేయని ప్రయత్నం లేదు. కానీ గెలుపు బాట పట్టలేదు. వచ్చే ఎన్నికల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు ఇప్పటినుంచి ప్రయత్నాలు చేస్తున్నారు.మరోవైపు రాయలసీమలో పరిటాల కుటుంబం నుంచి ఎదురుచూస్తున్నారు శ్రీరామ్. ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జిగా ఉండగా.. ఆయనకు మొన్నటి ఎన్నికల్లో సీటు దక్కలేదు. ఎమ్మెల్యేగా ఎన్నికై అసెంబ్లీలో అడుగు పెట్టాలని ఆయన భావిస్తున్నారు. నేదురుమల్లి కుటుంబానికి సుదీర్ఘ రాజకీయ నేపథ్యం ఉంది. మాజీ ముఖ్యమంత్రి జనార్దన్ రెడ్డి కుమారుడు రామ్ కుమార్ రెడ్డి వైసీపీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. వచ్చే ఎన్నికలపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఇంకా మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు కుమారుడు రామ్ మనోహర్ నాయుడు, తమ్మినేని సీతారాం కుమారుడు చిరంజీవి వెంకట నాగ్, అయ్యన్నపాత్రుడు కుమారుడు చింతకాయల విజయ్.. ఇలా చెప్పుకుంటూ పోతే చాలామంది వారసులు గెలుపు కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ వారి ప్రయత్నాలు ఎంతవరకు వర్కౌట్ అవుతాయో చూడాలి.

# మళ్లీ కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు హరీష్ రావు

సిద్దిపేట

ఒకప్పుడు తెలంగాణలో ఎకరా భూమి అమ్మితే ఏపీలో పదేకరాల భూమి వచ్చేది. కానీ ఇక్కడ రేవంత్ రెడ్డి అక్కడ చంద్రబాబు వచ్చాక సీన్ రివర్స్ అయింది. ఏపీలో ఎకరా అమ్మితే తెలంగాణలో రెండెకరాల భూమి వస్తుంది. రేవంత్ కి పాలన చేతకాక తెలంగాణలో ఇలాంటి పరిస్థితి వచ్చింది. మళ్ళీ కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని హరీష్ రావు అన్నారు.

కాంగ్రెస్ 20 నెలల పాలనలో రాష్ట్రం అధోగతి పాలైంది. కాంగ్రెస్ పాలనలో ప్రజలు స్వీయ అనుభవం చెందారు. రేవంత్ రెడ్డి చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఏడాదికి 2 లక్షల



ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను కాంగ్రెస్ పార్టీ రెచ్చగొట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఒక్కరికి కూడా పెన్షన్ ఇవ్వలేదు కానీ 2 లక్షల పెన్షన్లు తీసేశారని అనంనారు.

కాంగ్రెస్ పాలనలో ఎరువుల కోసం చెప్పులు క్యూలైన్ లో పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. కేసీఆర్ హయాంలో నాట్లకు నాట్లకు రైతు బంధు వచ్చేది. రేవంత్ రెడ్డి హయాంలో ఓట్లకు ఓట్లకు మధ్య రైతు భరోసా వస్తుంది. కాంగ్రెస్ వచ్చాక బోరుబావుల మోటర్ల మెకానిక్ లు మాత్రమే బాగుపడ్డారని అన్నారు.

ఒకప్పుడు తెలంగాణలో ఎకరా భూమి అమ్మితే ఏపీలో పదేకరాల భూమి వచ్చేది. కానీ ఇక్కడ రేవంత్ రెడ్డి అక్కడ చంద్రబాబు వచ్చాక సీన్ రివర్స్ అయింది. ఏపీలో ఎకరా అమ్మితే తెలంగాణలో రెండెకరాల భూమి వస్తుంది. రేవంత్ కి పాలన చేతకాక తెలంగాణలో ఇలాంటి పరిస్థితి వచ్చింది. మళ్ళీ కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.

గజ్వేల్ లో కాంగ్రెస్ నేతలు వసూళ్లకు పాల్పడుతున్నారు. గజ్వేల్ లో అన్ని మండలాల్లో గులాబీ జెండా ఎగరాలి. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గజ్వేల్. స్థానిక సంస్థల ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దు. సిద్దిపేట జిల్లాపై కాంగ్రెస్ పార్టీ పగపట్టింది. నాయకులు ఎవరు గ్రూపుల జోలికిపోవొద్దు. రిజర్వేషన్లు వచ్చినప్పుడు ఎవరు పోటీలో ఉంటారనేది చర్చించి నిర్ణయం తీసుకుందామని అన్నారు.

## ఖర్గెకు జన్మదిన శుభాకాంక్షలు

హైదరాబాద్‌పి సి సి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే 83 సంవత్సరాల నుండి 84 సంవత్సరాల కి అడుగుపెడుతున్న సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంబర్పేట్ లోని తన నివాసంలో జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేశారు. పార్లమెంటులో మోడీ చేస్తున్న విధానాలకు వ్యతిరేకంగా, ఆర్ఎస్ఎస్, బిజెపి లకు వ్యతిరేకంగా పనిచేస్తున్న తమ నాయకుడు ఖర్గే అని అన్నారు.

# టెక్నాలజీతో నెంబర్ వన్ గా మారిన అహ్మదాబాద్ సిటీ

గాంధీనగర్, జూలై 21 గుజరాత్‌లోని అహ్మదాబాద్ దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన నగరంగా అవతరించింది. స్వచ్ఛ సర్వేక్షన్ 2024-25 ర్యాంకింగ్స్‌లో మొదటి స్థానంలో నిలిచింది. పారిశుధ్య నిర్వహణలో భాగంగా చెత్త సేకరణ, వ్యర్థాల ప్రాసెసింగ్, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఆ నగరం అనేక చర్యలు తీసుకుంటోంది. వరదలను నివారించడానికి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తూ, రియల్ టైమ్ పర్యవేక్షణ చేస్తోంది. అయితే హైదరాబాద్‌ను మాత్రం వరదల సమస్య పట్టిపీడిస్తోంది. జాతి పిత మహాత్మా గాంధీ పరిశుభ్రతకు చాలా ప్రాధాన్యత ఇచ్చేవారు. పొలిటికల్ ఫ్రీడమ్ కంటే పరిశుభ్రతే ముఖ్యం అని ఆయన చెప్పారు. పారిశుద్ధ్యం లేకుండా కేవలం రాజకీయ శక్తి ఏం చేయలేదని అన్నారు. అయితే మహాత్ముని మాటలే అక్షరాలా పాటిస్తూ..దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన నగరంగా అవతరించింది గుజరాత్‌లోని అహ్మదాబాద్. పది లక్షల కన్నా జనాభా ఎక్కువ ఉన్న పెద్ద నాగరాల్లోకెల్లా.. క్లీనెస్ట్ సిటీగా నిలిచింది. స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకింగ్‌లు ప్రారంభమైనప్పటి నుంచి.. తన ర్యాంక్‌ను మెరుగుపరుచుకుంటూ వస్తోంది సిటీ.పరిశుభ్రత విషయంలో మేటిగా ఉన్నా.. ఈ నగరాన్ని వరదలు వేధిస్తున్నాయి. ఇప్పుడు ఈ నగరం ఫ్లడ్ మేనేజ్‌మెంట్‌పై ఫోకస్ పెట్టింది. ఈ నేపథ్యంలో నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి అహ్మదాబాద్ మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? ఎలా అమలు చేస్తున్నారు? వరదల నివారణకు అహ్మదాబాద్ ఏం చేస్తోంది? చిన్న వర్షానికే రోడ్లు నదులుగా మారే హైదరాబాద్.. దాన్నుంచి ఏం నేర్చుకోవచ్చు అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.స్వచ్ఛ సర్వేక్షన్ 2024-25 జాబితాలో టాప్‌లో నిలిచిన అహ్మదాబాద్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అవార్డు బహూకరించారు. భోపాల్, లఖ్‌నవూ.. తర్వాతి స్థానంలో ఉన్నాయి. ఇక ఇండోర్, సూరత్, నవీ ముంబై వంటి సిటీలు సూపర్ స్వచ్ఛ్ లీగ్ గ్రూప్‌లోకి వెళ్లగా.. హైదరాబాద్ ఆరో స్థానంలో నిలిచింది. కంటోన్మెంట్ బోర్డు ర్యాంకుల్లో.. సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు తొలి స్థానంలో నిలిచి రికార్డు క్రియేట్ చేసింది. అయితే ఈ లిస్ట్‌లో అహ్మదాబాద్‌కు మొదటి స్థానం ఊరికే రాలేదు. దాని కోసం అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చాలా శ్రమించింది. అనేక చర్యలు చిత్తశుద్ధితో అమలు చేసింది.అహ్మదాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ ప్రతిరోజు 20 లక్షల గృహాలు, 5 లక్షల కమర్షియల్ ప్రాపర్టీల నుంచి చెత్త సేకరిస్తోంది. ఇందుకోసం జీపీఎస్ ఉన్న 1,850 పైగా వాహనాలు ఉపయోగిస్తోంది. 4800 మంది రాత్రి రోడ్లు ఊడ్చే పారిశుద్ధ్య కార్మికులతో సహా మొత్తం 9000 మంది, 56 మెకానికల్ రోడ్ స్వీపింగ్ మెషీన్లు ప్రతిరోజు 1500 కిలో మీటర్ల రోడ్లను ఊడుస్తున్నాయి. నగరంలో 43,000 పాయింట్లను గుర్తించి.. టార్గెటెడ్ మెయింటెనెన్స్ చేస్తున్నారు.తెలంగాణలో ఇంతకుముందు చేసినట్లే తడి చెత్త, పొడి చెత్త వేరు చేయాలని విస్తృతంగా ప్రచారం కల్పిస్తున్నారు. రెడ్యూస్, రీ-యూజ్, రీసైకిల్ అనే త్రీఆర్ సూత్రాల ఆధారంగా చెత్త నిర్వహణ చేస్తున్నారు. నగర సాలిడ్ వేస్ట్‌ను 100 శాతం ప్రాసెస్ చేస్తున్నారు. 'మై థైలీ' (పాత దుస్తుల నుంచి క్యారీ బ్యాగ్‌లు తయారు చేయడం) వంటి వాటిలో ప్రజలను భాగస్వామ్యం చేస్తున్నారు.రెగ్యులర్‌గా మెయింటేన్ చేసే పబ్లిక్ టాయిలెట్లను నగరవ్యాప్తంగా ఏర్పాటు చేశారు. 250 పైగా టాయిలెట్లను రెనోవేట్ చేశారు. మహిళల కోసం పింక్ టాయిలెట్లను అందుబాటులోకి తీసుకువచ్చారు. చెత్త కుండీలను ఏర్పాటు చేశారు. డ్రైనేజీ, పైపులైన్ వ్యవస్థలను అప్‌గ్రేడ్ చేశారు. వేస్ట్ టూ ఆర్ట్ అనే ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు.పిరానా డంప్‌యార్డ్‌లో పేరుకుపోయిన 12.5 మిలియన్ మెట్రిక్ టన్నుల చెత్తను మొత్తం ప్రాసెస్ చేశారు. బయోరీమిడియేషన్ పద్ధతిలో తొలగించి.. దాన్ని రెఫ్యూజ్ డెరైవ్డ్ ఫ్యూయెల్ - రీసైకిల్ చేయలేని సాలిడ్ వేస్ట్‌ను ప్రాసెస్ చేస్తే వచ్చే ఇంధనం), ఇనర్ట్ మెటీరియల్‌గా (సాధారణ పరిస్థితుల్లో ఇతర పదార్థాలతో రియాక్షన్ కానివి, మట్టిలో అంత త్వరగా కలిసిపోనివి) మార్చారు.రోజుకు 1,000 మెట్రిక్ టన్నుల చెత్తను ప్రాసెస్ చేసే సామర్థ్యంతో ఏర్పాటు చేసిన వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్.. 15 మెగా వాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తోంది. ఇక పొడి చెత్తను నిర్వహించేందుకు 9 మెటీరియల్ రికవరీ ప్లాంట్లను మహిళను ఆపరేట్ చేస్తున్నారు.నగరంలోని గోడలపై అందమైన కళారూపాలను వేస్తున్నారు. అలాగే చారిత్రక వారసత్వ కట్టడాలు, ప్రాంతాల వద్ద, పబ్లిక్ ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉండేటట్లు చర్యలు చేపడుతున్నారు.పరిశుభ్రత నిబంధనలు పాటించని వారికి జరిమానాలతో బుద్ధి చెబుతోంది అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్. ఇప్పటివరకు ఫైన్ల రూపంలో రూ.12 కోట్లు వసూలు చేసిందంటేనే.. ఎంత పకడ్బందీగా నిబంధనలు అమలు చేస్తోందో తెలుసుకోవచ్చు.చెత్త నిర్వహణ సమర్థంగా చేయడానికి ఏఎంసీ టెక్నాలజీని ఉపయోగించుకుంటోంది. చెత్త కుండీలు, చెత్త సేకరించే వాహనాలకు జీపీఎస్, రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ ట్యాగ్‌లు జతచేశారు. దీని ద్వారా వేస్ట్ కలెక్షన్ రూట్లు, వాహనాల కదలికలు, చెత్త నిర్వహణ సమర్థతను.. సెంట్రల్ కంట్రోల్ రూమ్‌తో పర్యవేక్షిస్తున్నారు. ఇక చెత్త సేకరణ, ట్రాన్స్‌పోర్టేషన్‌ను పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో నిర్వహిస్తున్నారు. కాంట్రాక్టర్లకు సరైన సమయంలో ఏఎంసీ పేమెంట్లు చేస్తోందని తెలుస్తోంది. దానివల్ల జవాబుదారీ తనం ఉంటోందని సమాచారం. ప్రజల ఫిర్యాదులను కూడా ట్రాక్ చేసి, పరిష్కరిస్తున్నారు.స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో వరదల నిర్వహణను కూడా పరోక్షంగా పరిగణలోకి తీసుకుంటారు. అర్బన్ వాటర్, సానిటేషన్ మౌలిక వసతులు సరిగా ఉన్నాయా లేవా అని కూడా లెక్కిస్తారు. అయితే వరదలను నియంత్రించడంలో అహ్మదాబాద్ కూడా చాలా సవాళ్లు ఎదుర్కొంటోంది. నగరంలో మూడింట్లో ఒకవంతు మాత్రమే డ్రైనేజీ నెట్వర్క్ ఉంది. కానీ, హైదరాబాద్‌తో పోలిస్తే అహ్మదాబాద్ మెరుగైన చర్యలు తీసుకుంటోంది.ఆ 14 గ్రామాల్లో ఇద్దరు సర్పంచ్‌లు, రెండు రాష్ట్రాల స్కీమ్‌లు.. తెలంగాణ, మహారాష్ట్ర మధ్య పంచాయితీ తెగేదెలా? ప్రజల కోరిక ఏంటి?వరదలను అంచనా వేయడానికి 25 ఆటోమెటిక్ రెయిన్ గేజ్‌లను అహ్మదాబాద్ మోహరించింది. 19 కంట్రోల్ రూమ్‌లు, 2500 సీసీటీవీ కెమెరాలతో రియల్‌టైమ్ పర్యవేక్షణ, ప్రతిస్పందనలను చూసుకుంటోంది. నగరవ్యాప్తంగా ఇంకుడు గుంతలను నిర్మిస్తోంది. దీనివల్ల వరద రిస్క్ తగ్గడమే కాకుండా భూగర్భ జలాలు కూడా పెరుగుతాయి. ఇక లోకేషన్ స్పెసిఫిక్ వరద నిర్వహణ మోడల్స్ అభివృద్ధి చేయడానికి ఐఐటీ గాంధీనగర్, యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జ్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది.మరోవైపు, హైదరాబాద్‌లోనూ వరద సమస్య తీవ్రంగా ఉంది. చిన్న వర్షం పడితేనే రోడ్లు జలమయం అవుతున్నాయి. గచ్చిబౌలి లాంటి ప్రాంతాల్లో కూడా రోడ్లు నదుల్లా మారాయి. నాలాలు, చెరువులు ఆక్రమణకు గురవడం, సరైన డ్రైనేజీ నిర్వహణ లేకపోవడంతో పరిస్థితి మరింత దిగజారింది. చిన్న వర్షానికే రోడ్లపై పొంగిపొర్లే డ్రైనేజీలు చూస్తే.. సిటీ డ్రైనేజీ వ్యవస్థ ఏ తీరున ఉందో చెబుతోంది. రోడ్లే కాదు, ఆఖరికి ఫ్లైఓవర్లు కూడా నదుల్ని తలపిస్తున్నాయంటే.. వరద నిర్వహణ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.భారత్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న అర్బన్ ప్రాంతాలు పరిశుభ్రతతో పాటు వరద నిర్వహణపై కూడా శ్రద్ధ పెట్టాలి. ఇక దాదాపు 10 లక్షల కంటే ఎక్కువ జనాభా కలిగిన అహ్మదాబాద్, హైదరాబాద్ లాంటి నగరాలు మరింత దృష్టి సారించాలి. పరిశుభ్రత, వరద నిర్వహణ వంటి విషయాల్లో అహ్మదాబాద్, సూరత్, ఇండోర్ వంటి నగరాలు తీసుకుంటున్న చర్యలను అధ్యయనం చేసి.. వాటిని హైదరాబాద్‌కు ఉపయోగపడేలా మలచుకోవాలి. అప్పుడే సుందర, సురక్షిత భాగ్యనగరం సాకారం అవుతుంది.

## త్రివర్ణ పతాకానికి 78 ఏళ్ళు...

### -పింగళి వెంకయ్య రూపొందించిన త్రివర్ణ పతాకాన్ని జాతీయ జెండాగా రాజ్యాంగ సభ ఆమోదించింది ఈ రోజే

పింగళి వెంకయ్య రూపొందించిన త్రివర్ణ పతాకాన్ని జాతీయ జెండాగా రాజ్యాంగ సభ ఆమోదించింది ఈ రోజే.. త్రివర్ణ పతాకాన్ని అధికారిక పతాకంగా స్వీకరించి 78 ఏళ్ళు అయ్యింది. భారత జాతీయ పతాకం అన్నది దీర్ఘ చతురస్రాకారంలో కాషాయం, తెలుపు, పచ్చ రంగులు సమ నిష్పత్తిలో త్రివర్ణంగా ఉంటూ మధ్యలో 24 ఆకులు కలిగిన నేవీ బ్లూ రంగులో ఉండే చక్రమైన అశోక చక్రంతో ఉంటుంది. 1947 జూలై 22న భారత రాజ్యాంగ పరిషత్ సమావేశంలో ప్రస్తుతం ఉన్న రూపంలో ఆమోదం పొందింది, 1947 ఆగస్టు 15న భారత డొమినియన్‌కు అధికారిక పతాకంగా ఆమోదం పొందింది. తర్వాత క్రమేపీ భారత గణతంత్రానికి అధికారిక పతాకంగా స్వీకరించారు. భారతదేశంలో తిరంగా లేక ట్రైకలర్ అన్న పదాలు భారత జాతీయ పతాకాన్ని సూచిస్తాయి. ఈ త్రివర్ణ పతాకాన్ని మన తెలుగువాడైన పింగళి వెంకయ్య రూపొందించారు. చట్టప్రకారం జెండా ఖద్దరుతో




తయారుచేయాలి. జాతీయోద్యమానికి, స్వరాజ్య పోరాటానికి సంకేతంగా మహాత్మా గాంధీ ఖద్దరును ఉపయోగించడం దీనికి కారణం. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ పతాకాన్ని తయారుచేయాల్సిన పద్ధతిని, ప్రత్యేక లక్షణాలను నిర్దేశించింది. పతాకాన్ని తయారుచేయడానికి ఖాదీ అభివృద్ధి, గ్రామీణ పరిశ్రమల కమిషన్‌కే హక్కు ఉంది. ఈ కమిషన్ ఇతర స్థానిక గ్రూపులకు తయారీ అప్పగించిస్తుంది. 2009 నాటికి పతాకం ఏకైక తయారీదారుగా కర్ణాటక ఖాదీ గ్రామోద్యోగ సంయుక్త సంఘం ఉంది. భారత జెండా కోడ్, జాతీయ చిహ్నాలకు సంబంధించిన ఇతర చట్టాలు జెండా వాడుకకు వర్తిస్తాయి. మొదట్లో ఈ కోడ్ భారత స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం వంటి జాతీయ దినోత్సవాల సందర్భంగా తప్ప మిగతా రోజుల్లో సాధారణ పౌరులు జెండాను వాడడం నిషేధించింది. 2002లో నవీన్ జిందాల్ అభ్యర్థన పరిశీలిస్తూ భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సాధారణ పౌరులు జెండాను వాడుకునేందుకు వీలుగా కోడ్‌ను సవరించమని భారత ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేసింది. దాన్ని అనుసరించి భారతీయ కేంద్ర మంత్రివర్గం కోడ్‌ను పరిమితంగా వాడేందుకు సాధారణ పౌరులకు వీలునిస్తూ సవరించింది. 2005లో మరోసారి కోడ్‌ను సవరించి కొన్ని రకాల దుస్తుల మీద ఉపయోగించడం సహా మరికొన్ని అదనపు వాడుకలను అనుమతించారు. జెండాను ఎగురవేయడం, ఇతర జాతీయ, సాధారణ జెండాలతో కలిపి భారత జాతీయ పతాకాన్ని వాడేప్పుడు అనుసరించాల్సిన విధానాలకు ఆ కోడ్ వర్తిస్తుంది.

## ఉచిత పథకాలపై నియంత్రణ రావాలి మండలి చైర్మన్ గుత్తా

నల్లగొండ జూలై 21, (

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాట్ కామెంట్స్ చేసారు. ప్రస్తుత రాజకీయాల్లో నాయకులు మాట్లాడే భాషపై.. ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఇప్పటికే ప్రజల్లో ఈసడింపు ఉంది.. భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తగా మసలుకోండి. వ్యక్తులు కాదు.. వ్యవస్థలు ముఖ్యమన్నారు.

దేశంలో పలు రాష్ట్రాల్లో అవినీతి పెరుగుతుంది. కేంద్రం, సుప్రినీకోర్టు, ఈసీ . ఎన్నికల ఖర్చుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఉచిత పథకాలపై నియంత్రణ తీసుకురావాలి. ఉచితాలతో ప్రభుత్వాలపై అదనపు భారం పడుతుందని అన్నారుఉ.

ఉచితాలతో.. తెలంగాణ ప్రజలు కష్టపడి పనిచేసే తత్వం కోల్పోతున్నారు. బీహార్, ఛత్తీస్ ఘడ్ నుంచి కూలీ పనులకు వస్తున్నారు. ప్రజలు ప్రభుత్వం వైపు చేయి చాపాల్సిన అవసరం ఉండొద్దు.. ఇది మంచి పద్ధతి కాదు. ప్రజలకు పని, ఉపాధి కల్పించడం మీద దృష్టి పెట్టాలి. ఇరిగేషన్ శాఖలో అధికారులు అవినీతి అంతా, ఇంతా కాదు. ఎస్టిమేట్ పెంచి భారీ దోపిడికి పాల్పడుతున్నారు. జయలలిత, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పోయేటప్పుడు ఏమి తీసుకోలేదు. బనకచర్ల కు తెలంగాణ వ్యతిరేకం. కవిత - తీన్మార్ మల్లన్న విషయంలో.. అందరూ సంయమనం పాటించాలి. ప్రజా ప్రతినిధులు విలువలను పాటించాలి.. ప్రజలు ఈసడినీచుకుంటున్నారని అన్నారు.


## రెండు రూపాయలకే షర్ట్

మెదక్

నర్సాపూర్ లో ఓ బట్టల షాపులో 2 రూపాయలకే షర్ట్ అంటూ ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ కావడంతో కలకలం రేగింది. సోమవారం జు ఉదయం 11 గంటల నుంచి 11 గంటల 10 నిమిషాల వరకు రెండు రూపాయలకే షర్ట్ ఇస్తానని ఓనర్ ప్రచారం చేసుకున్నాడు. ఇన్ స్టా పోస్ట్ వైరల్ అవ్వడంతో షాపు వద్దకు యువకులు భారీగా వచ్చారు. షాపు వద్ద యువకుల మధ్య తోపులాట జరిగింది. భారీగా యువకులు రావడంతో ఓనర్ షాపు క్లోజ్ చేసి పరార్ అయ్యాడు. పోలీసులు వచ్చి యువకులను చెదరగొట్టారు.

# అకీరానందన్ కటౌట్

బెంగళూరు, జూలై 21, (



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరో గా నటించిన 'హరి హర వీరమల్లు'చిత్రం మరో 3 రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా అభిమానులు రెండు తెలుగు రాష్ట్రాల్లో కోలాహలం చేయడం మొదలు పెట్టేశారు. థియేటర్స్ బయట కటౌట్స్, బ్యానర్స్, బ్యాండ్ ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయి. సాధారణంగా ఇలాంటివి సినిమా విడుదల రోజు చేస్తుంటారు. కానీ ఇక్కడ మాత్రం నాలుగు రోజుల ముందే మొదలు పెట్టేశారు. ఎంతైనా పవన్ కళ్యాణ్ సినిమా వచ్చి మూడేళ్లు దాటింది. అభిమానుల్లో ఆ మాత్రం ఆకలి ఉండడం సహజమే. బెంగళూరు లో ఈరోజు పవన్ కళ్యాణ్ అభిమానులు సంధ్య థియేటర్ వద్ద చేసిన హంగామాకు సమందించిన వీడియోస్ ఇప్పుడు సోషల్ మీడియా లో సెన్సేషనల్ టాపిక్ గా మారింది. ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా 12 కటౌట్స్ ని థియేటర్ వద్ద ఏర్పాటు చేశారు.అంతే కాకుండా పవన్ కళ్యాణ్ తనయుడు అకిరా నందన్ కి సంబందించిన కటౌట్ ని కూడా లాంచ్ చేశారు. అందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియా లో బాగా వైరల్ అయ్యింది. అకిరా నందన్ ఈమధ్య కాలం లో సోషల్ మీడియా లో బాగా వైరల్ అయ్యాడు. ఒకప్పుడు కెమెరా ముందుకు రావడానికే భయపడే అకిరా నందన్, ఇప్పుడు తన తండ్రితో కలిసి జాలీగా తిరుగేస్తున్నాడు. ఆయనకు సంబంధించిన లేటెస్ట్ ఫోటోలలో ఒకటి ఎంచుకొని ఈ కటౌట్ ని లాంచ్ చేశారు. దీనికి ఆడియన్స్ నుండి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఆ వీడియో ని మీరు కూడా క్రింద చూసేయండి. అదే విధంగా విజయవాడ లో కూడా అభిమానులు కటౌట్ ని లాంచ్ చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఇది కూడా ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. కటౌట్ లాంచ్ ఈవెంట్ కి అంత మంది అభిమానులు రావడం ఏంటి బాబోయ్ అని ఆశ్చర్యపోయారు.ఇప్పుడే ఇలా ఉందంటే ఇక విడుదల రోజు ఎలా ఉంటుందో. పైగా పైడ్ ప్రీమియర్ షోస్ కూడా ఉన్నాయి. రాబోయే రోజులు మొత్తం పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ హంగామా ఆన్లైన్ లో ఆఫ్ లైన్ లో నాన్ స్టాప్ గా చూడబోతున్నాం అన్నమాట. ఆరేళ్ళ తర్వాత వస్తున్న సినిమా కావడం తో ఈ చిత్రం పై మామూలు ఆడియన్స్ లో కావాల్సినంత హైప్ జనరేట్ అవ్వలేదు అనేది వాస్తవం. కానీ రేపు హైదరాబాద్ శిల్ప కళా వేదికలో జరగబోయే ప్రీ రిలీజ్ ఈవెంట్ మాత్రం ఒక రేంజ్ లో హైప్ ని జనరల్ ఆడియన్స్ లో క్రియేట్ చేస్తుందని, అభిమానులు కంగారు పడాల్సిన అవసరమే లేదని అంటున్నారు. అంతే కాదు మూవీ టీం తరుపున రేపు ఒక మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు. దీనికి పవన్ కళ్యాణ్ కూడా హాజరు కాబోతున్నాడట.

# ఈటెల పార్టీపై చర్చ షురూ...



హైదరాబాద్, జూలై 21,

పేరు ప్రస్తావించకుండా భారతీయ జనతా పార్టీలో కీలక నాయకుడి మీద తీవ్రస్థాయిలో మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు చేశారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాలలో సంచలనం సృష్టించాయి. ఇంతకీ ఏ నాయకుడిని ఉద్దేశించి ఆయన ఆ మాటలు మాట్లాడారు? శాంతంగా ఉండే ఆయన ఎందుకు ఒక్కసారిగా ఈ స్థాయిలో స్పందించారు? నిదానంగా మాట్లాడే ఆయన ఎందుకు ఈ రేంజ్ లో మండిపడ్డారు? అనే ప్రశ్నలకు సమాధానాలను రాజకీయ విశ్లేషకులు రకరకాలుగా చెబుతున్నారు.కమలం పార్టీ నుంచి బయటికి వెళ్లడానికి మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు సిద్ధంగా ఉన్నారని.. ఇటీవల పార్టీ అధ్యక్ష పీఠాన్ని ఆయన అధిరోహించాలని అనుకున్నారని.. చివరి నిమిషంలో అది తప్పిపోయిందని.. అందువల్లే తన రాజకీయ ప్రస్థానాన్ని మార్చుకోవాలని అనుకుంటున్నారని ఆ పత్రిక తన కథనంలో పేర్కొంది. కొత్త రాజకీయ వేదికన ఏర్పాటు చేసేందుకు ఈటెల వేగంగా అడుగులు వేస్తున్నారని.. ఆయన సన్నిహితులు బహుజన జనతా సమితి పేరుతో ధ్రువీకరణ ప్రక్రియను పూర్తి చేశారని ఆ పత్రిక వివరించింది. అందువల్లే ఆయన ప్రతి వార్డ్ మెంబర్ మనవాళ్లే అంటూ సందేశం ఇచ్చినట్టు తెలుస్తోందని ఆ పత్రిక రాసిన కథనంలో స్పష్టం చేసింది. పార్టీ పెట్టాలంటూ అభిమానులు తీసుకొస్తున్నారని.. అందువల్లే ఈటెల ఫైర్ బ్రాండ్ లాగా మాట్లాడారని ఆ పత్రిక విశ్లేషించింది.." లాభనష్టాలు.. సాధ్యా సాధ్యాలను పరిశీలించిన తర్వాత.. అందరిని కలుపుకొని పోయే విధంగా ప్రణాళిక రూపొందించి.. ఈటల పార్టీ పేరును ప్రకటిస్తారని" ఆ పత్రిక తన కథనంలో వెల్లడించింది.." భారతీయ జనతా పార్టీ అధిష్టానానికి అన్ని వివరించిన తర్వాతే కీలక ప్రకటన చేస్తారు. కొత్త పార్టీ విషయం బయటకి పొక్కకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. బిజెపిలో రాష్ట్రస్థాయి నేతలు కొట్టుకుంటున్నారు. అందువల్లే ఈనెల చివరిలో తాడోపేడో తేల్చుకోవడానికి ఎంపీ వర్గం సిద్ధమైందని" ఆ పత్రిక తన కథనంలో వివరించింది.వాస్తవానికి ఈటల రాజేందర్ ది పీడీఎస్ యూ నేపథ్యం. పైగా ఆయన వామపక్ష భావజాలం కలిగిన నాయకుడు. అందువల్లే ఆయన మాటలో సూటితనం కనిపిస్తుంది. భారత రాష్ట్ర సమితిలో కొనసాగినప్పుడు.. అంతకుముందు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నప్పుడు.. ఈటల రాజేందర్ నిక్కచ్చిగా వ్యవహరించేవారు. అందువల్లే ఆయన గులాబీ పార్టీకి ఓనర్లం అని వ్యాఖ్యానించారు. అదే ఆయనను ఆ పార్టీ నుంచి బయటికి వెళ్లేలా చేసిందని సన్నిహితులు అంటుంటారు. నాడు తన రాజకీయ గమనానికి సంబంధించి అనివార్య పరిస్థితుల్లో ఈటెల రాజేందర్ భారతీయ జనతా పార్టీలోకి వెళ్లారని.. అంతే తప్ప పార్టీ సిద్ధాంతాలు నచ్చిన కాదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.. ఏది ఏమైనప్పటికీ పార్టీ ఏర్పాటు చేయాలని.. రాజకీయ కార్య క్షేత్రాన్ని మార్చుకోవాలని ఈటెల అనుకుంటే.. అది తెలంగాణలో మరో పరిణామానికి దారితీస్తుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో ఒక పార్టీని నడపడం అంత సులభం కాదని.. గతంలో పార్టీలు ఏర్పాటు చేసిన వారు ఎలాంటి అనుభవాలు ఎదుర్కొన్నారో ఈటలకు తెలుసని.. అందువల్లే ఆయన కొత్త పార్టీ పెట్టే ధైర్యాన్ని చేయకపోవచ్చని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# రేవంత్ కామెంట్స్ పై గుర్రు.. గుర్రు

హైదరాబాద్, జూలై 21, (

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామెంట్స్ కాంగ్రెస్ పార్టీలో ఒక రకంగా కలకలం రేపుతున్నాయి. నిన్న మొన్నటి వరకూ పదేళ్ల వరకూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా తానే పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉంటానంటూ చెప్పడంపై కాంగ్రెస్ లో విభిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. అయితే కొందరు బయటపడుతుండగా, మరికొందరు మాత్రం లోలోపల ఈ వ్యాఖ్యలపై మండిపడుతున్నారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ లో ముఖ్యమంత్రి ఎవరు అన్నది నిర్ణయించాల్సింది హైకమాండ్ మాత్రమే. హైకమాండ్ నిర్ణయం మేరకే ఎమ్మెల్యేలు ఎన్నికలు జరిగిన తర్వాత శాసనసభ పక్ష నేతగా ఎన్నుకుంటారు. కాని అందుకు విరుద్ధంగా మాట్లాడటం కొందరు తప్పుపడుతుండగా, ప్రజల్లో విశ్వాసం కలిగించేందుకు మాట్లాడటంలో తప్పేమిటని మరికొందరు ప్రశ్నిస్తున్నారు. అయితే తాను మాత్రం పదేళ్ల కాలం పాటు ముఖ్యమంత్రిగా ఉంటానంటూ రేవంత్ రెడ్డి చెప్పడాన్ని కొందరు తీవ్రంగా తప్పుపడుతున్నారు. సీనియర్ నేతలు కూడా ఈ వ్యాఖ్యలపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. బయటపడింది కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాత్రమే కావచ్చు. రాజగోపాల్ రెడ్డి అంటే ఒకింత అసంతృప్తిగా ఉన్నారు. నిజానికి రేవంత్ రెడ్డి కేబినెట్ లోనూ మంత్రులు కొందరు ముఖ్యమంత్రి పదవి కోసం పోటీ పడి చివరకు అధిష్టానం నిర్ణయంతో మంత్రులుగా మారారు. గతంలో పీసీసీ అధ్యక్షులుగా పనిచేసిన వారు కొందరయితే... సామాజికవర్గం కోణంలోనూ మరికొందరు పోటీ పడుతున్నారు. కాంగ్రెస్ లో ముఖ్యమంత్రి పదవి అదృష్టం కొద్దీ వరిస్తుంది. అంతే తప్ప అది శాశ్వతం అని భావించకూడదని సీనియర్ నేతలు కూడా చెబుతున్నారు. సీఎంలను మార్చే సంప్రదాయం... గతంలో ఇలా తామే ముఖ్యమంత్రి అనుకున్న వారు నయితం కనీసం మంత్రి పదవిని కూడా దక్కించుకోలేకపోయారన్న విషయాన్ని కొందరు గుర్తు చేస్తున్నారు. రేవంత్ రెడ్డి తనపై తనకున్న విశ్వాసంతో ఆ మాట అని ఉండవచ్చు. ఇటీవల కాలంలో రాహుల్ జమానాలో ముఖ్యమంత్రులను అంతతేలిగ్గా మార్చే సంప్రదాయానికి కాంగ్రెస్ తెరదించింది. గతంలో మాదిరిగా సీఎంలను వెంట వెంటనే మార్చే సంస్కృతి లేదు. కర్ణాటకలో సిద్ధరామయ్యను చూసిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అలాంటి వ్యాఖ్యలు చేసి ఉండవచ్చు అన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. డీకే శివకుమార్ వంటి బలమైన నేత పోటీపడినా చివరకు సిద్ధరామయ్యనే కర్ణాటక సీఎంగా మరోసారి కొనసాగించడాన్ని రేవంత్ సన్నిహితులు గుర్తు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలు అత్యధికంగా ఉన్నారు. ఇటీవల కాలంలో బీసీ ముఖ్యమంత్రి అంటూ నినాదం ఎక్కువయింది. గత ఎన్నికల్లోనే బీజేపీ బీసీ సీఎం నినాదాన్ని అందుకుంది. అయితే తెలంగాణలో రెడ్ల సామాజికవర్గం పెత్తనంతో పాటు పార్టీని గెలిపించే సత్తాతో పాటు అధికారాన్ని తెచ్చిపెట్టే వర్గంగా ముద్రపడింది. అందుకే రేవంత్ రెడ్డి తరుపున నేతలు ఆయన చేసిన వ్యాఖ్యల్లో తప్పేముందని? ప్రత్యర్థులను బలంగా ఎదుర్కొనడంలోనూ, వారికి ధీటుగా కౌంటర్లు ఇవ్వడంలో ముందుండే రేవంత్ నాయకత్వం వల్లనే పార్టీ అధికారంలోకి వచ్చిందంటున్నారు. అదే సమయంలో అంత మాత్రాన జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ లో వ్యక్తిగత ప్రతిష్ట పెంచుకునే ప్రయత్నం చేయడమేంటని సొంత పార్టీ నేతలే ప్రశ్నిస్తున్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి తరహా రాజకీయాలు చేయాలని రేవంత్ ఈ రకమైన కామెంట్స్ చేస్తున్నారని కూడా మరికొందరు అంటున్నారు.

## తెలంగాణ ప్రజల కన్నీళ్లను అగ్నిధారగా మలిచి నిజాం పాలన మీదికి ఎక్కుపెట్టిన మహాకవి దాశరథి కృష్ణమాచార్య -నేడు ఆయన జయంతి

(పెండ్యాల రామ్ కుమార్,మంథని)

దాశరథిగా ఆయన సుప్రసిద్ధుడు. పద్యాన్ని పదునైన ఆయుధంగా చేసుకొని తెలంగాణ విముక్తి కోసం ఉద్యమించిన దాశరథి ప్రాతఃస్మరణీయుడు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అని గర్వంగా ప్రకటించి తెలంగాణ ఉద్యమానికీ ప్రేరణనందించిన కవి దాశరథి. దాశరథి కృష్ణమాచార్య 1925 జూలై 22న వరంగల్ జిల్లా గూడూరు గ్రామంలో జన్మించాడు. ప్రస్తుతం ఈ గ్రామం ఖమ్మం జిల్లాలో ఉంది. బాల్యం ఖమ్మం జిల్లా మధిరలో గడిచింది. ఉర్దూలో మెట్రిక్యులేషను, భోపాల్ విశ్వవిద్యాలయం నుండి ఇంటర్మీడియెట్, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఇంగ్లీషు సాహిత్యంలో బిఎ చదివాడు. సంస్కృతం, ఆంగ్లం, ఉర్దూ భాషల్లో మంచి పండితుడు. చిన్నతనంలోనే పద్యం అల్లటంలో ప్రావీణ్యం సంపాదించాడు. హైదరాబాదు సంస్థానంలో నిజాం అరాచక ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో పాలుపంచుకున్నాడు. ఉపాధ్యాయుడిగా, పంచాయితీ ఇన్స్పెక్టరుగా, ఆకాశవాణి ప్రయోక్తగా ఉద్యోగాలు చేసాడు. సాహిత్యంలో దాశరథి అనేక ప్రక్రియల్లో కృషి చేసాడు. కథలు, నాటికలు, సినిమా పాటలు, కవితలు రాసాడు. నిజాం పాలనలో రకరకాల హింసలనుభవిస్తున్న తెలంగాణాను చూసి చలించిపోయాడు. పీడిత ప్రజల గొంతుగా మారి నినదించాడు. రైతుదే తెలంగాణము రైతుదే.ముసలి నక్కకు రాచరికంబు దక్కునే అని గర్జించాడు. దగాకోరు బటాచోరు రజాకారు పోషకుడవు, దిగిపొమ్మని జగత్తంత నగారాలు కొడుతున్నది, దిగిపోవోయ్, తెగిపోవోయ్ అని నిజామును సూటిగా గద్దిస్తూ రచనలు చేసాడు. నిరంకుశ నిజాము పాలన గురించి.. ఓ నిజాము పిశాచమా, కానరాడు నిన్ను బోలిన రాజు మాకెన్నడేని తీగలను తెంపి అగ్నిలో దింపినావు నా తెలంగాణ కోటి రతనాల వీణ ఎముకల్ మసిచేసి పొలాలు దున్ని భోషాణములన్ నవాబునకు స్వర్ణము నింపిన రైతుదే తెలంగాణము రైతుదే. ఆంధ్రమహాసభలో చైతన్యవంతమైన పాత్ర నిర్వహించి నిజాం ప్రభుత్వం చేత జైలు శిక్ష అనుభవించాడు. నిజామాబాదులోని ఇందూరు కోటలో ఆయన్ని మరో 150 మందితో ఖైదు చేసి ఉంచింది నిజాము ప్రభుత్వం. ఆయనతోపాటు ఖైదులో వట్టికోట ఆళ్వారుస్వామి కూడా ఉన్నాడు. పళ్ళు తోముకోవడానికిచ్చే బొగ్గుతో జైలు గోడల మీద పద్యాలు రాసి దెబ్బలు తిన్నాడు. మంచి ఉపన్యాసకుడు. భావప్రేరిత ప్రసంగాలతో ఊరూరా సాంస్కృతిక చైతన్యం రగిలించాడు. ఆంధ్ర సారస్వత పరిషత్తు నిర్మాతల్లో ఒకడు. 1953లో తెలంగాణ రచయితల సంఘాన్ని స్థాపించి అధ్యక్షుడుగా జిల్లాల్లో సాహితీ చైతన్యాన్ని నిర్మించాడు. ఆంధ్రప్రదేశ్ ఆస్థాన కవిగా 1977 ఆగష్టు 15 నుండి 1983 వరకు పనిచేసాడు. రాష్ట్ర, కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతులు గెల్చుకున్నాడు. అనేక సినిమాలకు గీతాలు రచించి అభిమానుల్ని సంపాదించుకున్నాడు. మిర్జాగాలిబ్ ఉర్దూ గజళ్ళను తెలుగులోకి గాలిబ్ గీతాలు పేర అనువదించాడు. తల్లి మీద, తల్లి తెలంగాణ మీద ఆయన రచించిన పద్యాలు ఇప్పటికీ ఎందరికో ఉత్తేజాన్ని కలిగిస్తున్నాయి. 1987 నవంబరు 5 న దాశరథి మరణించాడు. చిత్ర పరిశ్రమకు దాశరథి ఆగమనం'ఇద్దరు మిత్రులు' చిత్రం ద్వారా సుప్రసిద్ధ గేయ రచయిత చిత్రపరిశ్రమకు పరిచయం అయ్యారు. ఆయనే దాశరథి. ఈ పరిచయానికి పూర్వం దాశరథి తాను తెలుగులోకి అనువదించిన గాలిబ్ గేయాలను అక్కినేని నాగేశ్వరరావుకు అంకితం చేశారు. ఆ సభకు బూర్గుల రామకృష్ణారావుగారు అధ్యక్షత వహించారు. ఆ గేయ సంపుటిని మధుసూదనరావు చదివారు. ఆ శైలి ఆయనకు బాగా నచ్చింది. మీరు సినిమాలకు పాటలు వ్రాయకూడదా? అన్నారు మధుసూదనరావు. అందుకు సమాధానంగా "నాకు సంగీత పరిజ్ఞానం లేదు కదా ఎలా?" అన్నారు దాశరథి. "అదంతా మేం చూసుకుంటాం. మీరు వ్రాస్తారా ?" అన్నారు మధుసూదనరావు. ఒ.కె. అన్నారు దాశరథి. ఆ మర్నాడు మద్రాసు ప్రయాణమయ్యారు. తొలిసారిగా సంగీత దర్శకుడు ఎస్.రాజేశ్వరరావుతో మ్యూజిక్ సిట్టింగ్‌లో పాల్గొన్నారు దాశరథి. ట్యూన్‌కు రాస్తారా ? లేక మీరు రాస్తే నేను ట్యూన్ కట్టుకోవాలా? అనడిగారు రాజేశ్వరరావు. ట్యూన్‌కు రాయటమంటే ఏమిటి? ఆశ్చర్యంగా అడిగారు దాశరథి. అంటే 'నేను 'సరిగమలు' వ్రాసి ఇస్తే దాని ప్రకారం మీరు పదాలు వేయటం ఒక పద్ధతి. మీరు వ్రాస్తే దానికి నేను ట్యూన్ కట్టుకోవటం రెండవ పద్ధతి. ఈ రెంటిలో ఏది మీకు ఈజీ చెప్పండి' - అన్నారు రాజేశ్వరరావు. సరే మీరే ట్యూన్ ఇవ్వండి. రాస్తాను. ఛాయిస్ రాజేశ్వరరావు గారికే ఇచ్చారు దాశరథి. ట్యూన్ ఇచ్చి అలా తమలపాకు బిగిద్దామని వెళ్లారు రాజేశ్వరరావు. పది నిముషాల్లో తిరిగి వచ్చేసరికి 'రెడీ' అన్నారు దాశరథి. అప్పుడేనా? అని ఆశ్చర్యపోతూనే హార్మోనియంలో రాగాలాపన చేసి సరిచూసుకున్నారు రాజేశ్వరరావు. ఆయన ఆశ్చర్యానికి అంతులేదు. వెంటనే చరణాలకు ట్యూన్ ఇచ్చి ఇలా పక్కకు వెళ్లి మధుసూదనరావు చెవులో గుసగుసగా చెప్పారు.."అమ్మో ! ఈయన అఖండుడండీ. నేను ఇచ్చింది చాలా కష్టమైన ట్యూన్. పది నిముషాల్లో రాసి పడేసారంటే నమ్మండి" అంటూ తెగ మెచ్చుకున్నారు రాజేశ్వరరావు. ఈ విధంగా దాశరథి కలం నుండి జాలువారిన తొలి సినిమా పాట 'ఖుషీఖుషీగా నవ్వుతూ చెలాకి మాటలు రువ్వుతూ', 'పాడవేల రాధికా' అంటూ సాగింది. "ఖుషీ ఖుషీగా నవ్వుతూ" పాట ట్యూన్ ఒక ఇంగ్లీషు ఆల్బమ్ నుండి తీసుకున్నారు రాజేశ్వరరావు గారు. హైదరాబాద్‌లో ఉంటూ ఇక్కడి 'ఖవ్వాలి' పాటల తీరుతెన్నులు తెలిసిన వారు కావటంతో చిత్రంలోని ఒక ఖవ్వాలి పాటను కూడా ఆయనతో వ్రాయించారు. "నవ్వాలి నవ్వాలి నీ నవ్వులు నాకే ఇవ్వాలి" అన్న ఈ పాట "ఇద్దరు మిత్రులు" చిత్రంలోని తొలి పాట. అలా ఆయన వెండితెరపై గీతాలను శ్రోతలకు రుచి చూపించారు.

## తుంగతుర్తి కాంగ్రెస్ లో కీచులాటలు

నల్గొండ, జూలై 21,

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని తుంగతుర్తి కాంగ్రెస్‌లో వర్గపోరుకు పెట్టింది పేరు. ఇది కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సొంత నియోజకవర్గం. 2009 వరకు ఈ సెగ్మెంట్ జనరల్ క్యాటగిరి కింద ఉండటంతో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఇక్కడ నుంచి నాలుగు సార్లు ప్రాతినిధ్యం వహించారు. 2009 తర్వాత ఎస్సీ రిజర్వ్డ్ నియోజకవర్గంగా మారడంతో..ఆయన సూర్యాపేటకు షిఫ్ట్ అయ్యారు. అయినా తన సొంత సెగ్మెంట్ తుంగుతుర్తి పాలిటిక్స్ తన కనుసన్నుల్లోనే జరిగేలా చూసుకుంటారు దామోదర్ రెడ్డి ఇప్పటికీ తుంగతుర్తిలో దామోదర్ రెడ్డికి బలమైన అనుచరవర్గం ఉంది. అందుకే అక్కడ ఎవరు పోటీ చేయాలన్నా.. దామోదర్ రెడ్డి మద్దతు ఉండాల్సిందే. అయితే గతంలో తుంగతుర్తి నియోజకవర్గ ఇంఛార్జ్‌గా ఉన్న అద్దంకి దయాకర్, ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న మందుల సామేల్..దామోదర్ రెడ్డి వర్గాన్ని పక్కనపెట్టి పనిచేయాలని ప్రయత్నిస్తుండటంతో గ్రూప్ వార్ రచ్చకెక్కుతోంది. దీంతో నియోజకవర్గంలో ఏ కార్యక్రమం జరిగినా.. ఆధిపత్యపోరు..పరస్పరం దాడులతో ఇష్యూ అవుతోంది.

రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవం కోసం సీఎం రేవంత్ రెడ్డి తాజాగా తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరిలో పర్యటించారు. ఈ సందర్భంగా భారీ ఏర్పాట్లు చేశాయి పార్టీ శ్రేణులు. అయితే సీఎంకు స్వాగతం పలుకుతూ మాజీ మంత్రి దామోదర్ రెడ్డి వర్గం పెట్టిన ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చింపేశారు.ఎమ్మెల్యే తనయుడే ఫ్లెక్సీలను చింపేశారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇక గతంలోనూ పలు కాంట్రవర్సీల్లో మందుల సామేల్ పేరు ప్రచారం జరిగింది. కమిషన్ ఇవ్వాలంటూ లిక్కర్ వ్యాపారులతో ఆయన మాట్లాడినట్లు బయటికొచ్చిన వీడియోతో విమర్శలు ఎదుర్కొన్నారు ఎమ్మెల్యే. ఇక సొంత పార్టీ నేతలతో వైరం ఉండే ఉంది. ఈ అంశాలన్నీ సీఎం దృష్టికి వెళ్లడంతోనే..తిరుమలగిరి సభా వేదికగానే..పద్ధతి మార్చుకోవాలని డైరెక్ట్‌గా స్థానిక ఎమ్మెల్యేకు చురకలు అంటించారు రేవంత్.అసంతృప్తిగా ఉన్నవాళ్లను కూడా కలుపుకొని పోవాలని వేదిక మీదే చెప్పారు సీఎం రేవంత్. అసెంబ్లీ ఎన్నికల్లో కార్యకర్తలు అంతా ఒక్కటై గెలిపించారు..ఇప్పుడు వాళ్లను నువ్వు గెలిపించాలంటూ..తుంగతుర్తి ఎమ్మెల్యేపై చేయి వేసి మరీ మాట్లాడారు ముఖ్యమంత్రి. రేవంత్ మాటలను బట్టి చూస్తే..వ్యవహార శైలి మార్చుకోవాలని ఎమ్మెల్యేకి చెప్పినట్టేనన్న చర్చ జరుగుతోంది. అయితే ఎమ్మెల్యే సామెల్ అందర్నీ కలుపుకొని పోవడం లేదని..పాతవారిని పక్కనపెట్టి కొత్తవారిని ప్రోత్సహిస్తున్నారని లోకల్ లీడర్లు ఆరోపిస్తున్నారు.పాత కాంగ్రెస్ నేతలకు, కొత్త క్యాడర్‌కు గ్యాప్ ఉందన్న ప్రచారం జరుగుతోంది. వీటన్నింటిని ఇంటెలిజెన్స్ వర్గాలు ఎప్పటికప్పుడు సీఎంకు నివేదిస్తూనే ఉన్నాయట. దీంతో ఆయన కూడా నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలపై దృష్టి పెట్టారని.. అందులో భాగంగానే సభాముఖంగా అందరికీ విషయం అర్థం అయ్యేట్టు చెప్పారన్న చర్చ జరుగుతోంది. ఇప్పటికైనా ఆధిపత్య పోరు సమసిపోతుందా లేక ఎవరికీ వారే అన్నట్లు నడుచుకుంటారా అనేది వేచి చూడాలి.

## ప్రశాంతంగా తుడుందెబ్బ బంద్

ఆదిలాబాద్ జూలై 21,

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బంద్ కి తుడుందెబ్బ పిలుపునిచ్చి నేపథ్యంలో బంద్ ప్రశాంతంగా కొనసాగింది. ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమైయాయి. ఆదిలాబాద్ ఆర్టీసీ డిపో ముందు ఆదివాసీలు ధర్నాకు దిగారు. టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ ఫారెస్ట్ జి.ఓ.49 ని రద్దు చేయాలని ఆదివాసీ సంఘాల డిమాండ్.

## ఆ పులస ఖరీదు 22 వేలు

యానాం జూలై 21,

మాంసాహార ప్రియులు అత్యంత ఇష్టంగా తినే పులసల సీజన్ యానాం లో మొదలైంది.. యానాం గౌతమి గోదావరికి ఎర్ర నీరు పోటెత్తిన సమయంలో మత్స్యకారులకు పులసలు చిక్కుతున్నాయి. యానాంలో వేటకు వెళ్లిన మత్స్యకారులకు సుమారు రెండు కేజీల బరువు ఉన్న పులస వలకి చిక్కింది. దీనిని వేలం పాటలో మార్కెట్ లో చేపల విక్రయించే పోనమండ భద్రం రత్నం దంపతులు 22,000 కి వేలంపాటలో అత్యధిక ధరకు దక్కించుకున్నారు.

## గత ప్రభుత్వంలో రోడ్లు అద్వాన్నంగా ఉన్నాయి. మంత్రి బిసి జనార్ధనరెడ్డి

తిరుపతి జూలై 21,

జగన్ తీరు చూస్తుంటే, దొంగే దొంగా అన్నట్లు ఉంది. కక్షపూరిత రాజకీయాలకు జగన్ బ్రాండ్ అంబాసిడర్ అని రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన రెడ్డి అన్నారు. ప్రజావేదిక కూల్చివేత, చంద్రబాబుని జైలుకు పంపడం కక్ష కాదా.. రాష్ట్రంలో ఇసుక, మద్యం కుంభకోణం జరిగింది. అసలైన నిందితులు ఎవరనేది,సిట్ దర్యాప్తు సంస్థ విచారణ చేస్తోంది. కంపెనీలు సృష్టించి, నగదును అక్రమంగా తరలించారు. ప్రభుత్వం నడుపుతున్న మద్యం దుకాణాల్లో నగదు లావాదేవీలు ఏంటని ప్రశ్నించారు.నిందితులకు శిక్ష తప్పదు.. ఈ డబ్బు ఎక్కడికెళ్లింది, త్వరలో బయటకు వస్తుంది. కక్ష సాధింపులు లేవు కాబట్టే, మాకు ప్రజలు అధికారం ఇచ్చారు.

# ఆకాశంలోనే కాదు..అవినీతిలోనూ... అతివలు.

హైదరాబాద్, జూలై 21

ఎవరు ఏమైనా అనుకోని.. చేయి తడిపితేనే పని" ఇదే సిద్ధాంతాన్ని ఈ మహిళా అధికారులు పాటించారు. తమ పని చేస్తున్న ప్రభుత్వ శాఖలలో అడ్డగోలు వ్యవహారాలకు పాల్పడ్డారు.. వివిధ పనుల నిమిత్తం తమ వద్దకు వచ్చే ప్రజలనుంచి డబ్బులు వసూలు చేయడం మొదలుపెట్టారు. డబ్బులు ఇవ్వని వారి పనులను పక్కన పెట్టారు. తద్వారా భారీగా వెనకేసుకున్నారు. రోజులు మొత్తం ఒకేలా ఉండవు కాబట్టి.. వీరి లంచం వ్యవహారం బయటపడింది. చివరికి తెలంగాణ ఏసీబీ అధికారులు విస్తృతంగా నిర్వహించిన దాడుల్లో వీరి బాగోతం అందరికీ తెలిసిపోయింది.. ఇప్పుడు వారి జీవితం జైలు పాలైంది.సాధారణంగా నేటి కాలంలో ఆడవాళ్లు సాధిస్తున్న విజయాలు మగవాళ్లకు కూడా అసూయ కలిగిస్తున్నాయి. అనేక అడ్డంకులను దాటుకొని.. అనేక కట్టుబాట్లను పక్కనపెట్టి ఆడవాళ్లు గెలుపులను సొంతం చేసుకుంటున్నారు. వివిధ రంగాలలో తమకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంటున్నారు.. ఆకాశంలో సగం.. అవకాశాలలో సగం అని నిరూపిస్తున్నారు. అయితే కొంతమంది మహిళ అధికారులు మాత్రం అవినీతిలో పురుష అధికారులతో పోటీపడుతున్నారు. గతంలో అవినీతి నిరోధక శాఖ దాడులు చేసినప్పుడు పురుష అధికారులు మాత్రమే పట్టుబడేవారు. వారు మాత్రమే జైలుకు వెళ్లేవారు. కానీ నేటి కాలంలో పురుషులను మహిళా అధికారులు డామినేట్ చేస్తున్నారు. అవినీతి నిరోధక శాఖ వెల్లడించిన గణాంకాలు ఇందుకు నిదర్శనం గా నిలుస్తున్నాయి.. సంబంధిత శాఖలో మహిళా అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరించి.. భారీగా లంచాలు వసూలు చేస్తున్నారు. అయితే కొంతమంది అవినీతి నిరోధక శాఖను ఆశ్రయించడంతో ఈ మహిళ అధికారుల బండారం బయటపడింది.తెలంగాణ రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ చేసిన దాడుల్లో ఈ ఏడాది ఇప్పటివరకు 18 మంది మహిళ అధికారులు లంచాలు తీసుకుంటూ పట్టుబడ్డారు.. వేల నుంచి మొదలు పెడితే లక్షల వరకు లంచాలు తీసుకుంటూ దొరికిపోయారు.. పైగా లంచాలు తీసుకునే విషయంలో వీరు డిమాండ్ చేస్తూ ఉండడం గమనార్హం.. ఇక పురుష అధికారులలో వంద మందికి పైగా ఆఫీసర్లు ఏసీబీ అధికారుల దాడుల్లో పట్టుబడ్డారు.. అయితే మహిళా అధికారులు ఎక్కువగా రెవెన్యూ, ఇరిగేషన్, హైదరాబాద్ మహానగర పాలక సంస్థల పరిధిలో పని చేసేవారే ఏసీబీ దాడుల్లో పట్టుబడడం విశేషం..”మహిళా అధికారులు ఇటీవల మేము చేస్తున్న దాడుల్లో దొరికిపోతున్నారు.. లంచాలు వసూలు చేసే విషయంలో మహిళా అధికారులు ఏమాత్రం తగ్గడం లేదు. గతంలో మహిళ అధికారుల్లో కొంత భయం ఉండేది.కానీ ఇప్పుడు అది పూర్తిగా మారిపోయింది. పైగా డబ్బులు వసూలు చేసే విషయంలో వారు డిమాండ్ పూర్వక వైఖరి వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో ఈ తరహా అధికారులపై ఫిర్యాదులు పెరిగిపోయాయి..పక్కా ఆధారాలతో రంగంలోకి దిగిన తర్వాత.. ఇటువంటి లంచగొండి అధికారులను పట్టుకుంటున్నాం.. ఆధారాలతో సహా వారిని చట్టం ముందు దోషులుగా నిలబెడుతున్నామని” అవినీతి నిరోధక శాఖ అధికారులు అంటున్నారు.

# మూడు పార్టీలు.. అంతర్గత పోరు

హైదరాబాద్, జూలై 21

తెలంగాణలోని ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలలో అసమ్మతి రాగాలు సెగలు రేపుతున్నాయి. ఈ మూడు పార్టీల్లో గత కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలు అంతర్గతంగా తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. బీఆర్ఎస్ లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన రాజకీయ కార్యక్రమాలతో కాక పుట్టిస్తుండగా, బీజేపీలో ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ వాడివేడి వ్యాఖ్యలు కమలం పార్టీని కుదిపేస్తున్నాయి. ఇక అధికార కాంగ్రెస్ లో భువనగిరి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన కామెంట్స్ హస్తం పార్టీలో దుమారాన్నే లేపుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఈ అంతర్గత సమస్యలను పరిష్కరించకపోతే ఈ మూడు పార్టీలకు ఇబ్బందులు తప్పవని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన తర్వాత పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కు కల్వకుంట్ల కవిత రాసిన లేఖ విడుదల కావడం, ఆ తర్వాత పార్టీలో “దయ్యాలున్నాయని” వ్యాఖ్యలు చేయడం నుంచి తెలంగాణ జాగృతి జెండా, ఎజెండా వరకు గులాబీ పార్టీలో తీవ్ర ప్రకంపనలు రేపుతున్నాయి. ఏకంగా వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పైనే కవిత నేరుగా అసమ్మతి అస్త్రం సంధించడం విశేషం. ఇప్పటివరకు దీనిపై పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ గాని, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గాని ఎలాంటి చర్యలు తీసుకోని పరిస్థితి ఉంది. ఇలాగే కవిత తన సొంత ఎజెండాతో పని చేసుకుంటూ పోతే చర్యలు తప్పవన్న చర్చ పార్టీలో సాగుతోంది. ఏది ఏమైనా ప్రతిపక్షంగా బలపడాల్సిన తరుణంలో ఎమ్మెల్సీ కవిత చేస్తోన్న వ్యాఖ్యలు, రాజకీయంగా వేస్తున్న అడుగులు ఆ పార్టీని ఇబ్బందులకు గురి చేస్తున్నాయని పార్టీ ముఖ్యులు అంతర్గతంగా మదనపడుతున్నారు. అయితే బీఆర్ఎస్ పార్టీ చేపట్టాల్సిన కార్యాచరణే తాను చేపడుతున్నట్లు కవిత చెబుతున్నారు..తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి రేసులో ఉండి, చివరిలో తప్పిపోయినప్పటి నుండి ఎంపీ ఈటల రాజేందర్ రాజకీయంగా కొంత మౌనంగా ఉన్నారు. అయితే ఇటీవలే కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరైన తర్వాత ఆయన చేసిన కామెంట్స్‌పై బీజేపీలో రచ్చ రచ్చే నడిచింది. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి “ఏటీఎంగా మారిందని” ప్రధాని మోదీ గతంలో వ్యాఖ్యలు చేశారు. అయితే కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరైన తర్వాత ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ, “కాళేశ్వరం ప్రాజెక్టు క్యాబినెట్ అనుమతితోనే నిర్మించారు, నేను ఆర్థిక మంత్రిగా నిధుల విషయంలో మాత్రమే జోక్యం చేసుకున్నాను” అని చెప్పారు.”కాళేశ్వరం ప్రాజెక్టు రైతులకు మేలు చేసేదే, కానీ ఇందులో అవినీతి జరిగింది” అని కూడా చెప్పారు. అయితే ఇది ప్రధాని మోదీ వ్యాఖ్యలకు భిన్నంగా ఉందన్నది బీజేపీలోని కొందరి వాదన. దీనిపై వెంటనే కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ “తాము మాట మార్చేందుకు ఊసరవెల్లులం కాదని, ప్రధాని మోదీ అభిప్రాయమే పార్టీ అభిప్రాయమని” కుండబద్దలు కొట్టారు. ఇలా ఈ అంశం ఇరువురి మధ్య మాటల యుద్ధానికి దారి తీసింది. అధ్యక్ష పదవిని ఆశించినా హైకమాండ్ నుండి అతనికి గ్రీన్ సిగ్నల్ దక్కలేదు. ఆ పదవిని రాంచందర్ రావు ఎగురేసుకుపోయారు. అప్పటి నుండి ఈటలకు ప్రాధాన్యత ఉందన్న వాదన బీజేపీలో ఉంది. ఈ క్రమంలోనే ఈటల పార్టీలోని అసంతృప్తి నేతలతో మంతనాలు జరుపుతున్నారన్న వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈరోజు శామీర్‌పేటలోని తన నివాసంలో చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి:

”నీ చరిత్ర ఏంటో, నా చరిత్ర ఏంటో మొత్తం పైకి పంపిస్తా... నా చరిత్ర తెలియదు నా.....కొ...కా””2019లో మోదీ ప్రభంజనం ఉన్నా నేను గెలిచా. టీఆర్ఎస్‌కు 53 వేల మెజార్టీ వచ్చింది. నీకు మెజార్టీయే రాలేదు.””నేను ఎవరికీ భయపడేది లేదు. నాపై జరిగే కుట్రలను ఎదుర్కొంటా.””కడుపులో కత్తులు పెట్టుకునే వారు పార్టీలో ఉంటారు. వారితో యుద్ధం చేయడం కష్టం కానీ ఎదురెళ్లి నిలబడాల్సిందే.””నేను ఏ పార్టీలో ఉన్నా ప్రజల మధ్యే ఉంటా, నా బలం ప్రజాదరణ. పార్టీ కాదు, ప్రజలే.”ఈ వ్యాఖ్యలన్నీ కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను ఉద్దేశించి మాట్లాడినవే అన్న చర్చ సర్వత్రా సాగుతోంది. ఇటీవలే ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేయడం ఆ పార్టీలోని విభేదాలను ఆవిష్కరిస్తే, ఎంపీ ఈటల రాజేందర్ ఈరోజుటి వ్యాఖ్యలు పార్టీలోని అంతర్గత విభేదాలు తారాస్థాయిలో ఉన్నట్లు తెలుస్తోంది.బీఆర్ఎస్, బీజేపీలో అంతర్గత కుమ్ములాటలు ఇలా ఉంటే, అధికార పార్టీ కాంగ్రెస్ కూడా ఇందుకు మినహాయింపు కాదని ఎంపీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తేల్చి చెబుతున్నాయి. “పదేళ్లు నేనే సీఎం ఉంటా” అంటూ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఎంపీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. సీఎం పదవిని పార్టీలో “ఎవరూ శాశ్వతంగా రాయించుకోలేరని”, పార్టీలో “అందరి సమిష్టి నిర్ణయమని” సీఎం రేవంత్ రెడ్డిపై కౌంటర్ అటాక్ చేశారు. ఇది “పార్టీ విధానాలకు వ్యతిరేకం” అన్నారు. పార్టీని “సామ్రాజ్యంలా భావిస్తే, పార్టీ నేతలు, కార్యకర్తలు సహించరని” చెప్పారు.పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు “ప్రజాస్వామ్య పద్ధతిలో సీఎం ఎన్నిక ఉంటుందని” చెప్పారు. అంతే కాకుండా సీఎం పదవికి “తాను రేసులో ఉన్నానని”, మంత్రి పదవి కూడా దక్కకపోవడం పట్ల “తీవ్ర అసంతృప్తి ఉన్నట్లు” రాజగోపాల్ రెడ్డి బహిరంగంగా వ్యాఖ్యానించారు. ఆయన చేసిన వ్యాఖ్యలు నేరుగా సీఎంను ఉద్దేశించినవే కావడంతో అధికార పార్టీలోనూ అసమ్మతి నివురుగప్పిన నిప్పులా ఉందని అర్థమవుతోంది., బీజేపీలో ఉన్నట్లే కాంగ్రెస్, బీఆర్ఎస్ లోనూ అసమ్మతి వర్గం తయారవుతోందని తెలుస్తోంది. అయితే రానున్న రోజుల్లో ఈ మూడు పార్టీలు అసమ్మతి రాగాలను ఆపేలా ఎలాంటి చర్యలు తీసుకుంటాయన్న ఆసక్తి రాజకీయ వర్గాల్లో నెలకొంది. ఈ అసమ్మతి నేతలు సైతం పార్టీలో “ఉంటారా, వేరు కుంపటి పెడతారా” అన్న చర్చ నడుస్తోంది.

## రింగ్ రైలు డీపీఆర్ రెడీ

హైదరాబాద్, జూలై 21,

తెలంగాణలో ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్ట తుది అలైన్‌మెంట్ ఖరారైంది. 392 కిలోమీటర్ల ఈ ప్రాజెక్టుకు రూ.12,070 కోట్లు వ్యయం అవుతుందని అంచనా. దక్షిణ మధ్య రైల్వే దీన్ని 8 జిల్లాలు, 14 మండలాల పరిధిలో చేపట్టనుంది, ఇందులో 26 కొత్త రైల్వే స్టేషన్లు ఉంటాయి. ఆరు చోట్ల రైల్ ఓవర్ రైల్ వంతెనలు నిర్మిస్తారు. ఈ ప్రాజెక్టు రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధికి, రవాణా మెరుగుదలకు కీలకం కానుంది.తెలంగాణలో ప్రతిష్టాత్మక ఔటర్ రింగ్ రైలు (హైదరాబాద్ రీజినల్ రింగు రైల్) ప్రాజెక్టు తుది అలైన్‌మెంట్ ఖరారైంది. 392 కిలోమీటర్ల పొడవునా సాగే ఈ ప్రాజెక్టుకు రూ.12,070 కోట్లు వ్యయం అవుతుందని అంచనా. దక్షిణ మధ్య రైల్వే ఈ ప్రాజెక్టును రాష్ట్రంలోని 8 జిల్లాలు, 14 మండలాల పరిధిలో చేపట్టాలని సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఈ మార్గంలో 26 కొత్త రైల్వే స్టేషన్లు రానున్నాయిముందుగా 508 కిలోమీటర్ల పొడవుతో ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టును కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, గనుల మంత్రి కిషన్‌రెడ్డి సూచనల మేరకు 392 కిలోమీటర్లకు తగ్గించారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డుకు దగ్గరగా ఉండేలా ఈ అలైన్‌మెంట్‌ను ఎంపిక చేశారు. ఆర్‌ఆర్‌ఆర్‌కు 3-5 కి.మీ. దూరంలో ఉంటుంది, రెండు చోట్ల మాత్రం 11 కి.మీ. దూరం ఉండనుంది. దూరం తగ్గినా.. అభివృద్ధికి అధిక అవకాశాలున్న ప్రాంతాలకు దగ్గరగా ఈ మార్గం రానుండటం దీని ప్రధాన ఉద్దేశ్యం. ఈ 392 కిలోమీటర్ల రింగ్ రైలు ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికను సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు రైల్వే బోర్డుకు పంపించడానికి సిద్ధమవుతున్నారు.ఈ ప్రాజెక్టులో ఆరు చోట్ల రైల్ ఓవర్ రైల్ వంతెనలు నిర్మించనున్నారు. అంటే పాత రైలు మార్గాలపై కొత్త లైన్‌ను ఎత్తుగా, ఫ్లైఓవర్‌లో నిర్మిస్తారు. ఈ ప్రాంతాలుగా మాసాయిపేట, గుళ్లగూడ, బూర్గుల, వలిగొండ, వంగపల్లి, గజ్వేల్‌లను ప్రతిపాదించారు. ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టుతో పరిసర ప్రాంతాల్లో ఆర్థికాభివృద్ధి వేగవంతం అవుతుంది. ఈ రింగ్ రైలు మార్గాన్ని దగ్గరలోకి తీసుకురావడంతో రోడ్డు, రైలు మార్గంతో కూడిన రవాణా ఆధారిత అభివృద్ధి జోరందుకుంటుంది. ఈ ప్రాజెక్టుతో ఆయా రైల్వే స్టేషన్ల నుంచి నగరానికి బస్సులు, మెట్రో రైలు వంటి రవాణా సేవలతో మల్టీమోడల్ కనెక్టివిటీ ఏర్పడుతుంది. ఈ ప్రాజెక్టు తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

ఔటర్ రింగ్ రైలు వెళ్లే జిల్లాలు: మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ, యాదాద్రి-భువనగిరి, సిద్దిపేట.

అలైన్‌మెంట్ మార్గం: ఆలేరు, వలిగొండ, గుళ్లగూడ, మాసాయిపేట, గజ్వేల్ మీదుగా ఈ రింగ్ రైలు మార్గం అలైన్‌మెంట్ ఖరారు చేయబడింది.

## జువెలరీ షాప్ లో భారీ దొంగతనం

సూర్యాపేటసూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజి రోడ్డులో ఉన్న సాయి సంతోషి జువెలరీ షాప్ లో భారీ దొంగతనం జరిగింది. అర్ధరాత్రి సమయంలో గ్యాస్ కట్టర్ సహాయంతో మెయిన్ షెటర్ కట్ చేసి. మరోవైపు వెనుక నుంచి బాత్రూంకు రంధ్రం చేసి ఏకంగా 18 కేజీల బంగారు నగలను దొంగలు దోచుకెళ్ళారు. ఉదయం షాప్ ఓపెన్ చేసే సమయంలో గ్యాస్ కట్టర్ తో షట్టర్ కట్ చేసి ఉండటం, బంగారం దుకాణం అంతా నగల స్థానంలో ఖాళీగా ఉండడం, బాత్రూంలో గోడకు రంధరం చేసి ఉండటంతో.. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సూర్యాపేట పట్టణ పోలీసులు, క్లూస్ టీమ్ లు సంఘటనా స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరించే పనిలో ఉన్నారు. అలాగే సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు.

# వరంగల్ లో ఇంటర్నేషనల్ స్టేడియం

వరంగల్, జూలై 21,

వరంగల్‌లో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఎమ్మెల్యేల విజ్ఞప్తి మేరకు క్రీడా పాఠశాల, స్టేడియం ఏర్పాటుకు విధివిధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని సీఎం హామీ ఇచ్చారు. ఈ నిర్ణయం వరంగల్ క్రీడా రంగానికి కొత్త ఊపిరిని పోస్తుందని ఎమ్మెల్యేలు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర యువత, క్రీడాకారుల అభ్యున్నతికి కట్టుబడి ఉన్నారని మరోసారి రుజువైంది. వరంగల్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేల బృందం, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి నేతృత్వంలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి.. వరంగల్‌లో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తిపై సీఎం సానుకూలంగా స్పందించి.. వెంటనే అధికారులను విధివిధానాలు రూపొందించాలని ఆదేశించారు.హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ వద్ద ఉన్న సీఎం నివాసంలో జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, మామిడాల యశస్విని రెడ్డి, కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. రాష్ట్రంలో యువతకు నాణ్యమైన విద్య, క్రీడా ప్రోత్సాహం అందించడంలో సీఎం తీసుకుంటున్న చర్యలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ జిల్లా నుంచి ఇప్పటికే అనేక మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించారని.. కొందరు అర్జున, ద్రోణాచార్య అవార్డులు కూడా పొందారని ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి వివరించారు.ప్రస్తుతం వరంగల్‌లో జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం మాత్రమే ఉందని.. అయితే అది పెరుగుతున్న జనాభా, క్రీడాకారుల అవసరాలను తీర్చలేకపోతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో.. హనుమకొండ జిల్లాలో తెలంగాణ క్రీడా పాఠశాల ఏర్పాటుతో పాటు.. ప్రత్యేకంగా ఒక క్రికెట్ స్టేడియం నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. దీనికోసం అవసరమైన 30 ఎకరాల భూమి ధర్మసాగర్ మండలం ఉన్నికిచెర్ల గ్రామంలో.. జాతీయ రహదారి 163కి ఆనుకుని అందుబాటులో ఉందని వారు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు.వరంగల్ నగరం హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో రెండవ అతిపెద్ద నగరంగా.. ఉత్తర తెలంగాణలో విద్యా, వైద్య, ఇంజనీరింగ్, నిట్, కాకతీయ యూనివర్సిటీ వంటి విద్యా కేంద్రాలతో వేగంగా అభివృద్ధి చెందుతోందని ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. యువతలో క్రికెట్‌పై ఉన్న అపారమైన ఆసక్తిని దృష్టిలో ఉంచుకుని, వరంగల్‌లో ఒక ప్రత్యేక క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉందని వివరించారు. సీఎం ఇప్పటికే చేపడుతున్న నగర అభివృద్ధి చర్యలలో భాగంగా క్రికెట్ స్టేడియం మంజూరైతే, అది వరంగల్ నగరానికి ఒక మణిహారంగా మారుతుందని తెలిపారు.ఎమ్మెల్యేల విజ్ఞప్తిని సానుకూలంగా స్వీకరించిన సీఎం రేవంత్ రెడ్డి, తక్షణమే సంబంధిత శాఖ సెక్రటరీతో ఫోన్‌లో మాట్లాడారు. వరంగల్‌లో క్రీడా పాఠశాల, క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి, తగిన విధివిధానాలను రూపొందించాలని ఆదేశించారు. వరంగల్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని.. త్వరలోనే క్రీడా పాఠశాల, క్రికెట్ స్టేడియం మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటానని సీఎం హామీ ఇచ్చారు. ఈ హామీతో వరంగల్ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాజెక్టులు వరంగల్ క్రీడా రంగానికి కొత్త ఉత్సాహాన్ని అందించి, భవిష్యత్తులో అనేక మంది ప్రతిభావంతులైన క్రీడాకారులను తీర్చిదిద్దే అవకాశం ఉంది.

# నేడు IT 2.0 అప్లికేషన్ యొక్క విడుదల

విజయవాడ, భారత శక్తి ప్రతినిధి, జూలై 21:డిజిటల్ ఎక్సలెన్స్ మరియు దేశ నిర్మాణం వైపు మా ప్రయాణంలో ఒక పెద్ద ముందడుగును సూచిస్తూ, తదుపరి తరం ఏపీటీ, అప్లికేషన్ యొక్క ప్రారంభాన్ని ప్రకటించడానికి తపాలా శాఖ గర్వపడుతుందని సీనియర్ సూపరింటెండెంట్ మాడిశెట్టి నరసింహ స్వామి తెలిపారు. ఈ పరివర్తనాత్మక చొరవలో భాగంగా, అప్ గ్రేడ్ చేసిన వ్యవస్థ జూలై 22న విజయవాడ డివిజన్ పరిధిలోని అన్ని తపాలా కార్యాలయాలలో అమలు చేయబడుతుందని తెలిపారు. ఈ అధునాతన డిజిటల్ ప్లాట్ ఫామ్ కు సజావుగా మరియు సురక్షితంగా మారడానికి, జూలై 21న ప్రణాళికాబద్ధమైన డౌన్ టైమ్ షెడ్యూల్ చేయబడిందని, కనుక సోమవారం పోస్టాఫీసులలో ఎటువంటి లావాదేవీలు నిర్వహించబడలేదని తెలిపారు. డేటా మైగ్రేషన్, సిస్టమ్ ధ్రువీకరణలు మరియు కాన్ఫిగరేషన్ ప్రక్రియలను సులభతరం చేయడానికి, కొత్త వ్యవస్థ సజావుగా మరియు సమర్ధవంతంగా నవీకరణ అవుతుందని నిర్ధారించుకోవడానికి సేవల యొక్క ఈ తాత్కాలిక సస్పెన్షన్ అవసరం ఆయన అన్నారు.ఏపీటీ అప్లికేషన్ మెరుగైన వినియోగదారు అనుభవాన్ని, వేగవంతమైన సేవా డెలివరీని మరియు మరింత కస్టమర్-స్నేహపూర్వక ఇంటర్ ఫేసు ను అందించడానికి రూపొందించబడిందని, ఇది తెలివైన, సమర్ధవంతమైన మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న పోస్టల్ కార్యకలాపాలను అందించడంలో మా అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుందని తెలిపారు.మా విలువైన కస్టమర్లు దయచేసి తమ తపాలా అవసరాలను ముందుగానే ప్లాన్ చేసుకోవాలని మరియు ఈ స్వల్పకాలిక అంతరాయం సమయంలో మాతో సహకరించాలని మేము అభ్యర్థిస్తున్నాం అని అన్నారు. ఈ అసౌకర్యానికి మేము తీవ్రంగా చింతిస్తున్నామని, ప్రతి పౌరుడికి మెరుగైన, వేగవంతమైన మరియు మరింత డిజిటల్ సాధికారత కలిగిన సేవలను అందించే ఆసక్తితో ఈ చర్యలు తీసుకుంటున్నామని మీకు హామీ ఇస్తున్నామని విజయవాడ డివిజన్, పోస్టల్ సినియర్ సూపరింటెండెంట్ మాడిశెట్టి నరసింహ స్వామి తెలిపారు.

# ఇల్లెందు లో బైబిల్స్ తగులబెట్టిన 9 మంది దుండగులను అరెస్ట్ చేసిన పోలీస్ లకు కృతజ్ఞతలు

## ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం

### కఠినంగా చర్యలు చేపట్టాలి



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై21: సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని టౌన్ హాల్ నందు హుజూర్ నగర్ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. మేసా దేవసహాయం ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్, సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. గడ్డం డేవిడ్ రాజు మాట్లాడుతూ ఇటీవల కాలంలో దుండగులు, మతోన్మాదులు ఇల్లెందులో బైబిల్స్ తగలబెట్టటం హెయమైన చర్య అనీ, మతస్వేచ్ఛ అన్నీ మతాలకు రాజ్యాంగం కల్పించిన హక్కు అనీ,పర మత సహనం కలిగి ప్రతి ఒక్కరూ ఉండాలని, ప్రభుత్వం వెంటనే స్పందించి దోషులను ఆరెస్ట్ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, తెలంగాణ పోలీసులకు, ప్రభుత్వంనికి కృతజ్ఞతలు తెలిపారు. మరల ఇలాంటి సంఘటనలు పునరవృతం కాకుండా తెలంగాణ ప్రభుత్వం,పోలీస్ శాఖ, డీజీపీ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రల కో ఆర్డినేటర్ పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు రెవ. అన్నెపాక రవికాంత్,బిషప్ ముల్లంగి జాకబ్ రాజు, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ. జలగం జేమ్స్, హుజూర్ నగర్ పాస్టర్స్ చైర్మన్ రెవ తలకప్పల సుధాకర్, హుజూర్ నగర్ నియోజకవర్గ సెక్రటరీ రెవ. పాతకోటి దేవదానం,పాస్టర్ ఉటుకూరి రాజు, హుజూర్నగర్ మండల అధ్యక్షులు డికెన్ ఫాదర్ పి. ఆవెూస్, రెవ. బొక్క ఏలీయా రాజు,రెవ. ఏర్పుల క్రిస్టోఫర్,కొండేటి లాజర్, రెవ సి. హెచ్. కిరణ్ కుమార్,రూబెన్, యల్క ప్రభాకర్, భాస్కర్, మార్క్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి...

మైదుకూరు (బ్రహ్మంగారిమఠం)

ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్త దానం చేసి తద్వారా ప్రాణదాతలు కావాలని బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్ మైదుకూరు తహసీల్దార్ నరేంద్ర లు ప్రజలకు, యువతకు పిలుపునిచ్చారు. సోమవారంమైదుకూరు పట్టణంలోని స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మెగా రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్, మైదుకూరు తహసీల్దార్ నరేంద్రలు పాల్గొన్నారుఈ సందర్భంగా ఆర్డీఓ చంద్రవెూహన్ స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. సందర్భంగా బద్వేల్ మైదుకూరు ఆర్డీవో చంద్రమోహన్ మైదుకూరు తహసిల్దార్ నరేంద్రలు మాట్లాడుతూ తల్లి జన్మనిస్తే రక్తదానం పునర్జన్మనిస్తుందన్నారు. రక్తదానం పట్ల అపోహలు పోగొట్టుకొని యువత ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. రక్తదానం చేసిన సభ్యులందరికీ ఆర్డీవో, తాసిల్దారులు సర్టిఫికెట్లను అందజేశారు.ఈ సందర్భంగా సంతోష్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సుబ్రహ్మణ్యం ను అభినందించారు..

# ఫిర్యాదుదారులకు త్వరితగతిన పరిష్కారం చూపండి

## -ఇన్చార్జి కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్




వైయస్సార్ కడప జిల్లా, జులై 21(భారత శక్తి) : పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారం చూపాలని ఇన్చార్జి కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని సబా భవన్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ అదితిసింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ మాట్లాడుతూ... ఫిర్యాదులకు అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచిస్తూ.. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని పిర్యాదులు..ఎర్రగుంట్ల మండలం ప్రకాష్ నగర్ కు చెందిన మేరీ సుజిత తమ పిల్లలు ఆర్టిఈ ఆక్ట్ కింద ఆన్లైన్లో విజ్ఞాన్ విద్యానికేతన్ ప్రైవేట్ స్కూల్లో చదువుతున్నందువలన తల్లికి వందనం నగదు జమకాలేదని, మా అర్జీని పరిశీలించి తల్లికి వందనం పథకం మంజూరు చేయాలని సోమవారం పిజిఆర్ఎస్ నందు అర్జీ సమర్పించారు. ఉకాయిపల్లి గ్రామానికి చెందిన శమీర్ భాష మా గ్రామంలో 29 సెంట్లు భూమి కలదని మా భూమిని ఆనుకొని కేసీ కాలువ పోతున్నందున కేసీ కాలువ సరిహద్దులు తెలియచేయాలని జిల్లా కలెక్టర్ కు పిజిఆర్ఎస్ లో అర్జీ సమర్పించారు. కడప మూసాపేట నగర్ కు చెందిన అమూజాన్ తన తల్లి 35 సంవత్సరాల ఐసిడిఎస్ శాఖలో అంగన్వాడి వర్కర్ గా పనిచేసి ఇటీవల మరణించిన నేపథ్యంలో తమకు ప్రభుత్వం నుంచి రావాల్సిన బెనిఫిట్స్ ఇప్పించవలసినదిగా పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అర్జీ సమర్పించారుఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి,ఎస్డీసీ వెంకటపతి, జడ్పీ డిప్యూటీ సీఈవో సుబ్రహ్మణ్యం,వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పచ్చిరొట్ట ఎరువులతో భూమి సారవంతం: జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మరియు జెసి




వై ఎస్ ఆర్ కడప,జూలై 21(భారత శక్తి): పచ్చిరొట్ట ఎరువులతో భూమి సారవంతం అవుతుందని జిల్లా ఇంచార్జి కలెక్టర్ మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా సచివాలయం లోని సభా భవన్ నందు జిల్లా వ్యవసాయ శాఖ వారిచే "పచ్చిరొట్ట ఎరువు తో మట్టికి జీవం" నకు సంబంధించిన గోడ పత్రికల ను జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ...పచ్చిరొట్ట ఎరువుతో మట్టికి జీవం అని,పచ్చి రొట్టె ఎరువు మట్టి యొక్క నీటి నిలుపుదల సామర్థ్యాన్ని పెంచుతుందని,మొక్కలు వేగంగా పెరగడం వలన కలుపు మొక్కలు పెరుగు దల ను అరికడతాయని తెలిపారు. మొక్కలకు అవసరమైన నత్రజని భాస్వరం పొటాషియం అండ్ పోషకాలను నేలకు అందించడంలో వచ్చిరొట్ట ఉపయోగపడుతుందన్నారు. ఈ గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర్ నాయుడు,జిల్లా వ్యవసాయ అధికారి చంద్రా నాయక్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పచ్చి రొట్ట ఎరువులు/%ఖావీజా%(వర్షాకాలానికి ముందు పొడి విత్తనాలు విత్తడం):నేల సారం పెంపు, నేల నిర్మాణం పటిష్టం, ఆరోగ్యకరమైన నేల, నేలలో పోషకాల వృధా తగ్గింపు, సాగు ఖర్చులు తగ్గిస్తుంది, 25శాతం ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తాయి.మీరు జీవన ఎరువులు వినియోగిస్తే 10శాతం ఎరువులు ఆదా చేయవచ్చునని,జీవన ఎరువులతో పంటకు బలం చేకూరుతుందని తెలిపారు.

జీవన ఎరువులు (బయోఫర్టిలైజర్స్):

నత్రజని ఎరువులు : రైజోబియం, అజోటోబాక్టర్, అజోస్పైరిల్లం, బ్లూ గ్రీన్ అల్గే, అజోల్లా, మైకోరైజా, వాతావరణ నత్రజనిని మట్టిలో నిలిపి మొక్కకు ఉపయోగపడుతుంది.

ఫాస్పరస్ కరిగించు ఎరువులు (%ఖాదీ%), మరియు పొటాష్ కరిగించు ఎరువులు (%ఖాదీ /ఖవీదీ%) నేలలోని పోషకాలను కరిగించి పంటకు అందిస్తాయి.

జీవన ఎరువులు (బయోఫర్టిలైజర్స్) వాడేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు:

జీవన ఎరువుల కాలపరిమితి: 6-12 నెలలు.

గడువు మించని ఎరువులు వాడాలి. రసాయనిక ఎరువులు, కీటకనాశకాలతో కలిపి వేయకూడదు నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు వాడటం మంచిదని తెలిపారు.

# ఘనంగా యోకో హమ షోరూం ప్రారంభం:యోకోహమా బిజినెస్ హెడ్ అద్వైత్ సింగ్


ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)జూలై21: హనుమకొండ, హంటర్ రోడ్,శాయంపేట సర్కిల్ దగ్గర యోకో హమా త్రీడీ డిజిటల్ అలైన్మెంట్ షో రూమ్ ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి యోకో హమా ,తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్, బిజినెస్ హెడ్ అద్వైత్ సింగ్ జ్యోతి ప్రజ్వలన చేసి షోరూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోకోహమా షోరూమ్ ను హనుమకొండ లో ప్రారంభించడం చాలా సంతోషకరమైన విషయం అని ఆయన అన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని అన్నారు. సరసమైన ధరలలో వీల్స్ అండ్ టైర్స్, త్రీడి డిజిటల్ విల్ అలైన్మెంట్ సిస్టం ద్వారా వర్క్ చేయబడునని ఆయన తెలిపారు. మావద్ద వివిధ కంపెనీలకు



చెందిన గుడ్ ఇయర్ బ్రిడ్జి స్టోన్ కాంటినెంటల్ కంపెనీలకు చెందిన టైర్స్ వెల్స్ సరసమైన ధరలలో లభిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వంశీకృష్ణ ఆర్ ఎస్ ఎం, మహేష్ కుమార్ డి.ఎస్.ఎం, షోరూం ప్రోప్రైటర్ లోకటి రాజు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆది వరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానంలో సహస్రనామ ఫల పుష్పార్చన

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై21:సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ శ్రీ శాల్మలి కంద ఆది వరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానం లో బహుళ ఏకాదశి సందర్భంగా ఉదయం 10 గంటలకు 33 వ సహస్రనామ ఫల పుష్పార్చన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం యరగాని గోపాలం ధర్మపత్ని ఎలమంచమ్మ దంపతులు బూరుగడ్డ వారు చేయించగా,సురభి సైదులు ధర్మపత్ని శాంతమ్మ దంపతులు అన్నప్రసాధ వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు తిపిరిశెట్టి హరీష్ కుమార్. కోల కృష్ణ ప్రసాద్, గంధం అంజయ్య, వేముల నరసింహారావు, పెనుబేల్లి హనుమంతరావు, మెరిగా కవిత, మరియు ఆలయకార్యనిర్వహణాధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, పరవాస్తు శ్రీనివాసచార్యులు,వేముల వెంకట లక్ష్మణరావు, అద్దంకి శ్రీనివానరావు, యరగాని వీరస్వామి, మాడుగుల లింగయ్య, చిమాట సైదులు, యరగాని వెంకటేశ్వర్లు, గురవయ్య,రెబ్బ శ్రీనివాన్, కామిశెట్టి అంజయ్య, అనసూర్యమ్మ, మాధవి, నాగ సునీత, లక్ష్మమ్మ, అరుణమ్మ, రమాదేవి,అనిత,సుభద్ర, కామేశ్వరమ్మ, సురభి వెంకటమ్మ, సముద్ర మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



# కాకతీయ టయోటా ఖమ్మం కార్ షోరూమ్ మహా గ్రామీణ మహోత్సవంను ప్రారంభించిన ఎస్బిఐ రీజినల్ మేనేజర్ ప్రభాకర్



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై 21:కాకతీయ టయోటా ఖమ్మం కార్ షోరూమ్ వారు మహా గ్రామీణ మహోత్సవం సూర్యాపేట పట్టణంలో 21,22 మరియు 23 వ తేదీలలో ఎల్ఐసి ఆఫీసు ఎదురుగా 60 ఫీట్ రోడ్ నందు నిర్వహించుచున్నారు.ఈ కార్యక్రమ ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా ఎస్బిఐ రీజినల్ మేనేజర్ ప్రభాకర్ మరియు పట్టణ ప్రముఖులు ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈకార్యక్రమం ప్రారంభోత్సవానికి కాకతీయ టయోటా సిబ్బంది మరియు సూర్యాపేటలో ఉన్న అన్ని రకాల బ్యాంకర్లు మరియు కారు ఫైనాన్స్ సిబ్బంది పాల్గొన్నారు.కాకతీయ టయోటా కార్ షోరూమ్ వారు సూర్యాపేట పట్టణ ప్రజల సౌకర్యం కోసం అన్ని రకాల మోడల్ కార్లను అందుబాటులో ఉంచారు. మరియు అన్ని రకాల కార్లపై లక్ష వరకు డిస్కౌంట్లు కూడా కల్పిస్తున్నారు. మరియు అన్ని రకాల కార్లపై ఫైనాన్స్ సౌకర్యం మరియు మరియు ఎక్స్చేంజ్ సౌకర్యం కూడా కల్పిస్తున్నారు.

# సిపిఐ నేత దొడ్డ నారాయణ రావు మరణం సమాజంలోని అనేక వర్గాలకు, పార్టీకి తీరని లోటు:మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



సూర్యాపేట జిల్లా బ్యూరో( భారత శక్తి) జూలై 21:సిపిఐ నేత దొడ్డ నారాయణ రావు మరణం సమాజంలోని అనేక వర్గాలకు, పార్టీకి తీరని లోటు అని తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డ నారాయణరావు సంతాప సభలో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ జనం బాధలు తెలిసిన గొప్ప నాయకుడనిస్వాతంత్ర పోరాటంలోనూ సాయుధపోరాటంలోనూ చురుకైన పాత్ర పోషించిన గొప్ప నాయకుడన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేశాడని రాజకీయాల్లో మానవ విలువలు పెంచాలని కోరారు.దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా రాజకీయాలు వ్యాపారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రపంచంలోనే అనేక దేశాలపై ప్రపంచ పెద్దన్నగా వ్యవహరిస్తున్న వ్యక్తి ప్రజాస్వామ్యంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూలదోచేందుకు కుట్ర చేస్తున్నాయని ఆవేదన చెందారు. ప్రపంచంలోనే ఒక దేశానికి చెందిన ప్రధానమంత్రిని చంపుతామని బెదిరించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. రాజకీయాల్లో విలువలు దిగజారిపోతున్నాయని ఆవేదన చెందారు. వ్యాపార రాజకీయాలను దూరంగా పెట్టాలన్నారు. పేదల సంక్షేమానికి ప్రతి ఒక్కరూపాటుపడాలని పిలుపునిచ్చారు. నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు పోరాడిన గొప్ప నాయకుడు నారాయణరావు అని అన్నారు.కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పల్లా వెంకటరెడ్డి, చాడ వెంకటరెడ్డి, పశ్య పద్మ, గన్న చంద్రశేఖర్, బెజవాడ వెంకటేశ్వర్లు, సిపిఎం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి నాగార పాండు, సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్, బొమ్మ కంటి ప్రభాకర్ గౌడ్,పల్లె వెంకట్ రెడ్డి,ఎల్లావుల రాములు, గుండు వెంకటేశ్వర్లు, దంతాల రాంబాబు,సిపిఐ జాతీయ రాష్ట్ర నేతలు కనగాల వెంకటరామయ్య, బండ్లకోటయ్య, బూర వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు

బ్రహ్మంగారిమఠం

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రేకులకుంట పంచాయతీ బూత్ నెంబర్ 230 లక్ష్మీ బాలాజీ నగర్ నందు ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న బి.మఠం మండల మాజీ మండల అధ్యక్షులు మాలేపాటి సుబ్బారావు టిడిపి మండల యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జులు అమరావతి, వెంకటసుబ్బయ్య, పెరుగు వీరయ్య, టిడీపి కార్యకర్తలు జయన్న, పెంచలయ్య, కృష్ణయ్య,పెరుగు పెద్ద వీరయ్య, గుజ్జు రామాంజనేయులు, పుటాల శివ యాదవ్, బ్రహ్మనాయుడు, కిట్టి గారి వెంకటేశు, రాజారత్నం నరసయ్య, సిద్ధం డెన్నీ,మల్లేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఖర్గే పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఐఎన్ టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్



సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై21:హుజూర్ నగర్ పట్టణంలోని ఇందిరా భవన్ లో పట్టణ ఐఎన్ టి యు సి అధ్వర్యంలో జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖార్గే 86వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ పాల్గొని కేక్ కట్ చేసి ఖర్గే కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లిఖార్జున్,ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురువయ్య,బ్లాక్ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు చిట్యాల అమర్నాథ్ రెడ్డి, ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు మేళ్ళచెరువు ముక్కంటి, పట్టణ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు పాశం రామరాజు యాదవ్, పార్ బాయిల్డ్ రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు సలిగంటి జానయ్య, కాల్వ పెద్ద వేంకటేశ్వరావు, చీకురి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున్ ఖర్గే కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జులై 21: మరింత రెట్టింపు ఉత్సాహంతో ఆయురారోగ్యాలతో ఉంటూ, కాంగ్రెస్ పార్టీకి దిశా నిర్దేశం చేస్తూ, పార్టీని ముందుకు తీసుకువెళ్లాలని కోరుతూ, ఆలిండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే కి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ సోమవారం ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఖర్గేగారు కలకాలం ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఇంకొన్నేళ్లు దేశానికి ప్రజలకు సేవ చేయాలని కోరుకుంటున్నా అని అన్నారు. అదే విధంగా భారత ప్రజల పట్ల మీ నాయకత్వం, నిబద్ధత, అంకితభావం ఎల్లప్పుడూ మా అందరికీ స్ఫూర్తినిస్తాయని ఆయన అన్నారు.

## మోగనున్న పెళ్లి బాజాలు.. పెళ్లికి మంచి ముహూర్తాలు ఇవే..

ఈ నెల 25 నుంచి శ్రావణ మాసం ప్రారంభమవుతోంది. మళ్లీ తెలుగు రాష్ట్రాల్లో పెళ్లి బాజాలు మోగనున్నాయి. జులై 26, 30, 31, ఆగస్టు 1, 3, 5, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 17, సెప్టెంబర్ 24, 26, 27, 28, అక్టోబర్ 1 ,2 ,3 ,4 ,8, 10, 11, 12, 22, 24, 29, 30, 31, నవంబర్ 1 ,2 ,7 ,8, 12, 13, 15, 22, 23, 26, 27, 29, 30 తేదీల్లో పెళ్లికి ముహూర్తాలున్నాయని పండితులు చెబుతున్నారు. భాద్రపద మాసం-21- సెప్టెంబర్ 21 వరకు ముహూర్తాలు లేవు. ఆగస్టు, సెప్టెంబర్ ,అక్టోబర్, నవంబర్ నెలలో ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడా భారీగా పెళ్లిళ్లు జరగనున్నాయి. అందుకు తగ్గట్టుగానే ఇప్పటికే ఆగస్టు రెండో తేదీ నుంచి పెళ్లిళ్లు భారీగా మొదలు కాబోతున్నాయి. ఆషాడ మాసంలోనే పెళ్లిళ్లకు సంబంధించి బంగారం అంగల్లలో బంగారు కొనుగోలు భారీగా జరిగాయి. కిరాణా షాపులు కూడా కితకితలు కోసం వారు తహతహలాడుతూ ముందడుగు వేస్తున్నారనటంలో ఎటువంటి సందేహం లేదు.

# రేషన్ కార్డు అంటే ఆహార భద్రత

### 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు, సన్న బియ్యం దేశంలోనే ఒక రికార్డు

### అభివృద్ధి, సంక్షేమం జోడెట్ల మాదిరిగా పరుగులు పెట్టిస్తున్నాం

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు





ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి న్యూస్ ), జూలై 21:రేషన్ కార్డు అంటేనే ఆహార భద్రత అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం మధిర నియోజకవర్గం బోనకల్లు మండల కేంద్రంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడారు.అత్యంత పేదలతో పాటు, ఆర్థికంగా వెనుకబడిన మధ్యతరగతి వర్గాలకు కూడా ఇందిరమ్మ ప్రభుత్వంలో రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 1.15 లక్షల కుటుంబాలు ఉండగా 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వడమే కాదు, సన్న బియ్యం కూడా ప్రజా ప్రభుత్వంలో పంపిణీ జరుగుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి నెలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం భారతదేశ చరిత్రలో నే ఒక రికార్డు అని అన్నారు. లబ్ధిదారుల సంఖ్య రీత్యా చూసినా, సన్న బియ్యం వారీగా చూసిన ఈ దేశంలో ఆహార భద్రత విషయంలో తెలంగాణ రాష్ట్రం ఒక రోల్ మోడల్ గా నిలిచిందని తెలిపారు. కొత్తగా పెళ్లి అయిన వాళ్ళు గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు పేరు నమోదు, కుటుంబ సభ్యుల పేర్లు చేర్పులు, మార్పుల కోసం గత పది సంవత్సరాలు కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూసిన ఫలితం కనిపించలేదని తెలిపారు. ఒక మధిర నియోజకవర్గంలోనే కొత్తగా 13,767 మంది లబ్ధిదారులకు ఒకేరోజు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం సంతోషించదగిన అంశం అన్నారు. రేషన్ కార్డులో జారీ అనేది ఉమ్మడి రాష్ట్రంలో నిరంతర ప్రక్రియ కాగా ప్రతి సంవత్సరాలు పరిపాలించిన వారు ఈ విషయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలు పెట్టామని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుండగా ఈ పథకం కింద రాష్ట్రంలోని 51 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద పది లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు అందుబాటులోకి వచ్చిందని వివరించారు. ఇటీవలే తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతులకు రైతుబంధు పథకం ద్వారా పెట్టుబడి సాయం కింద రైతుల ఖాతాల్లో జమ చేశాం అని అన్నారు. అధికారంలోకి వచ్చిన మూడు నెలల వ్యవధిలోనే రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ కింద 21 వేల కోట్లు రైతుల పక్షాన బ్యాంకులకు చెల్లించామని వివరించారు. కేవలం సంక్షేమ కార్యక్రమాలే కాదు పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జోడేట్ల మాదిరిగా పరుగులు పెడుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి ఆర్ అండ్ బి శాఖ ద్వారా 20వేల కోట్లతో పనులు చేపట్టామని, విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ అందుబాటులోకి తీసుకువస్తున్నామని వివరించారు.

# సమిష్టి నిర్ణయంతో వ్యక్తిగత బాధ్యతలను నిర్వర్తించండి : కూనంనేని

### -పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు

### -బాధ్యతలు స్వీకరించిన దండి, జమ్ముల



ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి న్యూస్ ), జూలై 21: భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా సమితి సమిష్టి నిర్ణయాలు, వ్యక్తిగత బాధ్యతలు నిర్వర్తిస్తూ బలోపేతం కావాలని కూనంనేని సాంబశివరావు సూచించారు. నూతన నాయకత్వం సమర్థవంతంగా పనిచేయాలని నూతన ప్రాంతాలకు పార్టీ విస్తరించే -దిశగా కార్యక్రమాలను తీసుకోవాలని ఆయన కోరారు. సిపిఐ 23వ జిల్లా మహాసభలో జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన దండి సురేష్, సహాయ కార్యదర్శిగా ఎన్నికైన జమ్ముల జితేందర్రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పాల్గొని ఇద్దరిని శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో సిపిఐ కార్యకర్తలు హాజరై నూతన నాయకత్వాన్ని -అభినందించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు పార్టీకి ఒక చారిత్రిక నేపథ్యం ఉందని అనేక పోరాటాలతో వినతికెక్కిందన్నారు. పాలక వర్గాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై బహుముఖ పోరాటాలకు క్యాడర్ను సిద్ధం చేయాలన్నారు. పార్టీ శత వసంతాల ముగింపు సభ ఖమ్మంలో జరగనుందని అందుకు తగిన ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. డిసెంబర్ 26న ఐదు లక్షల మందితో బహిరంగ సభ జరగనుందని ఇందుకు సంబంధించి త్వరలోనే ఆహ్వాన సంఘాన్ని -ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర సమితి సభ్యులు -యర్రాబాబు, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సాధనలో మనమందరం భాగస్వామ్యులం అవుదాం

### -ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్,

### -ఈనాడు చీఫ్ ఎడిటర్ ఎం నాగేశ్వరరావు,

### -మాజీ ఇంటిలిజెన్స్ ఐజి ఏబి వెంకటేశ్వరరావు





తిరుపతి జిల్లా ప్రతి నిధి /విజయవాడ, జూలై 21(భారత శక్తి):- ప్రముఖ సంఘసంస్కర్త నాగులపల్లి భాస్కరరావు ఆధ్వర్యంలో కృష్ణ జిల్లా ముదునూరు గ్రామంలో ఏర్పాటు చేసిన సర్పంచుల సదస్సులో లిటిల్ రిపబ్లిక్కులుగా గ్రామాలు అనే పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ...గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని, గ్రామాభివృద్ధి జరిగితేనే రాష్ట్రానికి మరియు దేశానికి మేలు జరుగుతుందని, గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం మనమందరం కలిసికట్టుగా పని చేద్దామని, ఈరోజు భాస్కర రావు తలపెట్టిన ఈ కార్యక్రమం ద్వారా అందరిలో చైతన్యం కలగాలని, గ్రామాల్లో కనీస మౌలిక వసతులు అయిన త్రాగునీరు, సాగునీరు, డ్రైనేజీ, వీధిలైట్లు, రోడ్లు, స్కూల్స్ ఇలాంటివన్నీ కూడా మనం గ్రామ సభలు పెట్టి వాటిలో తీర్మానం చేసుకొని మన గ్రామాభివృద్ధిని మనమే చేసుకోవాలని మీరు తలపెట్టే ప్రతి కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఛాంబర్ అండగా ఉంటుందని రాజేంద్రప్రసాద్ అన్నారు. గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ప్రతి ఒక్కరు ఉద్యమకారులు కావాలి %-% ఈనాడు పేపర్ చీఫ్ ఎడిటర్ నాగేశ్వరరావు. ప్రపంచం ఆధునాతన టెక్నాలజీతో ముందుకు పోతున్నదని, మనం ఆ టెక్నాలజీని అందుపుచ్చుకోవటంతో పాటు మనం పుట్టి పెరిగిన గ్రామాన్ని కూడా ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలో అందరం కలిసికట్టుగా మాట్లాడుకుని సాధించుకోవాలని అన్నారు. గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధి కోసం సర్పంచులకు సహకరించాలి %-% మాజీ ఇంటెలిజెన్స్ ఐజి ఏబి వెంకటేశ్వరరావు.గ్రామాలలో నివసించే ప్రజలందరూ కూడా మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడంలో సర్పంచులకు సహకరించాలని, అందరూ గ్రామ సభలు ఏర్పాటు చేసుకుని గ్రామంలో ఏమేమి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తే మన గ్రామ ప్రజలకు ఉపయోగపడుతుందో మాట్లాడుకుని ఆ కార్యక్రమాలు సాధించుకొని దిశగా అడుగులు వేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోలి వసంత కుమార్, ముదునూరు గ్రామ సర్పంచ్ లక్ష్మీ మరియు వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మెగా మల్టీ సోలార్ స్పోర్ట్స్ బ్రాంచ్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)జూలై21:గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ పరిధిలోని ఎర్రగట్టుగుట్ట సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మెగా మల్టీ సోలార్ స్పోర్ట్స్ బ్రాంచ్ సోమవారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.తొలుత ఎమ్మెల్యే నాగరాజు కి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దిలీప్ రాజ్ కి పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మెగా మల్టీ సోలార్ స్పోర్ట్స్ బ్రాంచ్ యాజమాన్యం కు శుభాకాంక్షలు తెలియజేశారు.అదే విధంగా యాజమాన్యం ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా యూత్ అధ్యక్షుడు దిలీప్ రాజ్ ను శాలువాతో సత్కరించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలోడైరెక్టర్ లు సి. హెచ్.వెంకటరమణ, నవీన్ కుమార్, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోనమెత్తిన పటాన్చెరు..

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఫలహారం బండి ఊరేగింపు..

### గల్లి గల్లి లో బోనాల పండుగ వాతావరణం..

### అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి..

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..







పటాన్చెరు జూల్కై 21 (భారత శక్తి): పటాన్చెరు లో ఆషాడమాసం బోనాల సంబురాలు అంబరాన్నంటాయి. పట్టణంలోని ప్రతి అమ్మవారి ఆలయం భక్తులతో కిటికీటలాడింది.పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని మహంకాళి అమ్మవారి దేవాలయం నుండి భారీ ఫలహార బండి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. వందలాది మంది కళాకారులు, పోతురాజులు, శివ సత్తుల పూనకాలతో ప్రజలందరూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఎమ్మెల్యే జిఎంఆర్ కొద్దిసేపు నృత్యం చేసి అందరిని ఉత్సాహపరిచారు.

:: ఆలయాలను దర్శించుకున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ::

ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా పటాన్చెరు పట్టణంలోని వివిధ కాలనీలో గల అమ్మవారి దేవాలయాలను ఎమ్మెల్యే జిఎంఆర్ దర్శించుకున్నారు.బోనాల పండుగను పురస్కరించుకొని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి యాదమ్మ, వారి కుటుంబ సభ్యులు ఏడుగుల్ల పోచమ్మ దేవాలయంలో బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, గుమ్మడిదల మాజీ జడ్పీటీసీ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, సిఐ వినాయక్ రెడ్డి, గూడెం విక్రమ్ రెడ్డి, గూడెం సంతోష్ రెడ్డి, గూడెం సందీప్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, జిఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ట్రయిల్ రన్ ఈనెల 24 న నిర్వహించాలి : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

-నేషనల్ హైవే ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు మార్పు చేయాలి

-వెలుగుమట్ల అర్బన్ పార్కులో సాగునీటి పైప్ లైన్ వేయాలి

-ఖమ్మం నగరంలో రహదారుల విస్తరణ చేపట్టాలి.

-ఇళ్ళు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), జూలై 21: రఘునాధపాలెం మండలంలోని చెరువులన్నింటిని ఈనెల 24వ తేదీ న ట్రయల్ రన్ వేసి చెరువులు నీటితో నింపే లా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పెండింగ్లో ఉన్న పనులన్నీటిని సత్వరమే పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద సబ్ స్టేషన్ నిర్మాణం కోసం యన్.పి.డి.సి.యల్ సిఎండి వరుణ్ రెడ్డి తో మాట్లాడి తక్షణమే టెండర్లు పిలిచి పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు. ఇరిగేషన్ అడ్వైజర్ శ్రీ పెంటా రెడ్డి గారితో మాట్లాడి ఈనెల 24వ తారీఖున ట్రయిల్ రన్ నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే పై కోడుమూరు గ్రామం వద్ద ఉన్న హై టెన్షన్ లైన్ ను తక్షణమే మార్చేలా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో డైరెక్టర్ లతా వినోదకు సూచించారు. నేషనల్ హైవే మరియు ట్రాన్స్కో అధికారులు సమన్వయం చేసుకొని పనులు పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఇదిలా ఉండగా వెలుగుమట్ల అర్బన్ పార్క్ లో వన్యప్రాణులకు త్రాగు నీరు మరియు నర్సరీ మొక్కలకు నీటిని అందించేందుకు కొదమూరు లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి



వెలుగుమట్ల అర్బన్ పార్క్ వరకు పైప్ లైన్లు వేసేలా చర్యలు తీసుకోవాలని. ఆ డిజైన్లను డీఎఫ్ఓ తో సమన్వయం చేసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు సూచనలు చేశారు. ఖమ్మం నగర సుందరీకరణ కోసం రహదారులను విస్తరించాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. వ్యవసాయ మార్కెట్ యార్డు చుట్టూ రహదారుల విస్తరణను వ్యక్తిగతంగా పరిశీలించి ఎవరినైనా గృహాలు కోల్పోతే వారికి డబల్ బెడ్రూం ఇల్లులు కానీ ఇందిరమ్మ ఇల్లు కానీ కేటాయించాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు అదేవిధంగా మాస్టర్ ప్లాన్ ను సత్వరమే ఆమోదం పొందేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరినారు.

# వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యంను అభినందిస్తున్న వైసీపీ నేతలు

మైదుకూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ప్రకటించిన ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొలువులలో భాగంగా కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గానికి చెందిన రెడ్యం వెంకటసుబ్బారెడ్డిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పదవిని ఇచ్చారు. రెడ్యం కు రాష్ట్ర కార్యదర్శి పదవి రావడం పట్ల నియోజకవర్గంలోని పలువురు నేతలు ఆయన స్వగృహమైన కాజీపేట మండలం దుంపలగట్టు గ్రామంలో ఉన్న తనను పలువురు నేతలు , కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి రెడ్యంను కలిసి శాలువాలు కప్పి పూలమాలలు వేసి అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా రెడ్యం వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ తాను చాలా కాలం నుంచి పనిచేస్తున్నానని గత ఎన్నికల ముందు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చానని అయితే తనను గుర్తించి తనకు రాష్ట్ర కార్యదర్శి పదవిని అప్పజెప్పిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి రుణపడి ఉంటానని పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తానని ఆయన తెలిపారు. అలాగే నా పదవి వచ్చేందుకు కృషిచేసిన మా పెద్దాయన మా పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు మైదుకూరు మాజీ శాసనసభ్యులు శ్రీ శెట్టిపల్లి రఘురాం రెడ్డి గారికి ,కడప పార్లమెంటు సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి గారికి ,అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పోచంరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే నన్ను అభినందించేందుకు పెద్ద ఎత్తున తరలి వచ్చిన వస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు వైసీపీ కుటుంబ సభ్యులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోసం తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు .తర్వాత జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో తిరిగి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తధ్యమని వెంకట సుబ్బారెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ నేతలు క్రియేటివ్ చేసి దొంగ కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారని అవి ఎంతకాలమో కేసులు నిలబడవని ఇటువంటి కేసులు పెట్టడం వల్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భయపడదని ఆయన పేర్కొన్నారు.

# ఆదానీ కంపెనీతో కూటమి ప్రభుత్వం "సేకీ ఒప్పందం" రద్దు చేయాలి.

-ప్రజలపై విద్యుత్ భారాలు వేయటంలో వైసీపీ బాటలోనే టిడిపి నడుస్తోంది.

- విద్యుత్ ట్రూ ఆఫ్ చార్జీలు వెనుక "బాబు-ఆదానీ కిట్ ప్రోకో అవినీతి" ఉంది.

- "సోలార్ విండో విద్యుత్" యూనిట్ 4.75 పైసలు నుండి రూ 7 కు, 25 సం.కు ఒప్పందం ప్రమాదం.

- సెల్ ఫోన్స్ రీఛార్జ్ లాగా విద్యుత్ రీఛార్జ్ ఆదాని కి ప్రభుత్వం అనుమతించింది.

సిపిఎం జిల్లా కార్యదర్శి, జి.చంద్రశేఖర్.







కడప, భారత శక్తి ప్రతినిధి, జూలై 21: సోమవారం ఉదయం 10 గంటలకు, బద్వేలు స్థానిక ఎన్జీవో హెూం నందు, సిపిఎం బద్వేల్ పట్టణ కార్యదర్శి కె.శ్రీను అధ్యక్షతన " స్మార్ట్ మీటర్లు–ఆదానికిలి వరం–రాష్ట్రలి ప్రజలకు శాపం". అనే అంశంపై "ప్రాంతీయ సదస్సు" జరిగింది. ఈ సదస్సును ఉద్దేశించి భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు), సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ... 1998 లో నాటి ఉమ్మడి రాష్ట్రం ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు విద్యుత్ సంస్కరణల పేరిట ప్రైవేట్ రంగాన్ని ప్రవేశపెట్టి ప్రజలపై మోయలేని విద్యుత్ చార్జీల భారాన్ని ప్రారంభించారన్నారు. ప్రజల్లో పెద్ద ఎత్తున తిరుగుబాటు వచ్చి "బషీర్బాగ్ ప్రజా ప్రతిఘటన"పై కాల్పులు జరిగారని ముగ్గురు సిపిఎం కార్యకర్తలు అమరులైనారని గుర్తు చేశారు. వై.యస్.రాజశేఖర్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా నాడు కమ్యూనిస్టుల ఉద్యమానికి మద్దతు తెలియజేసి, అధికారంలోకి వచ్చాక అదే విద్యుత్ సంస్కరణలను అమలు చేసి ప్రజలపై భారాలు కొనసాగించారని గుర్తు చేశారు.

2014 రాష్ట్ర విభజన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్ సీ.ఎం. గా మళ్లీ టిడిపి అధికారంలోకి రావటంతో విద్యుత్ భారాలు కొనసాగించారన్నారు. 2019లో జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు వాగ్దానం చేసి మాట నిలబెట్టుకోలేదని అన్నారు. 5 సంవత్సరాల ఆయన పరిపాలనలో ఆయన జోబి విద్యుత్తు కాంట్రాక్ట్ సంస్థలను ప్రవేశపెట్టి వారికి వేలకోట్ల విద్యుత్తు కాంట్రాక్టులు అప్పగించి ప్రజాధనాన్ని పరోక్షంగా లబ్ధి పొందారన్నారు. ఆదానితో సోలార్ విండో విద్యుత్తు ఒప్పందాలు మరొకసారి పునరుద్ధరించుకొని యూనిట్ విద్యుత్తు 2.45 ఉండగా ఒకే మారు 4.75 పైసలకు అమాంతంగా పెంచి ప్రజాతనాన్ని దోచుకోవడానికి కార్పొరేట్ సంస్థలకు అవకాశం కల్పించాలన్నారు.

ఆదాని కంపెనీల లక్ష కోట్ల లబ్ధి చేకూర్చి వారి నుండి కిట్ ప్రోకో పద్ధతిలో 32 వేల కోట్లు వైసిపి ప్రభుత్వం ఎన్నికల నిధుల లబ్ధి పొందిందని పత్రికల్లో రాస్తున్నారని గుర్తు చేశారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో టిడిపి, బిజెపి, జనసేన ఎన్డీఏ కూటమి తిరిగి అధికారులకు వచ్చాక, 2024- 2025 "సేకి విద్యుత్తు ఒప్పందాలు" ఆదానే కంపెనీలతో, భవిష్యత్తు 25 సంవత్సరాలకు యూనిట్ విద్యుత్తు7 రూపాయలకు పెంచుకొని విక్రయించేందుకు ఒప్పందం చేసుకొని 1 లక్ష, 50 వేల కోట్ల రూపాయలు ప్రజలపై భారాలు వేసి, ప్రజలు నిలువు దోపిడీ చేయడానికి ఆదానికి లైసెన్సు ఇచ్చారని ఇందులోనూ ఆదాని కూటమి నాయకుల మధ్య కిట్ ప్రోకో అవినీతి జరిగిందని ఆరోపించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీ.శివకుమార్ , జిల్లా కమిటీ సభ్యులు పి.చాన్ బాషా లు మాట్లాడారు.

బద్వేల్ పట్టణ కమిటీ మోక్షమ్మ, బాబు, చిన్ని, షరీఫ్, శివ, సుబ్బరాయుడు, రాయప్ప, శాఖ కార్యదర్శులు బాలమ్మ, మస్తాన్ బి, కొండయ్య, మోరా ప్రసాద్ , బద్వేల్ రూరల్ కమిటీ కార్యదర్శి దాసరి వెంకటేష్, జయరాజ్ కృష్ణ, యానాదయ్య, వెంకటేష్, సరస్వతి, పుష్ప, మరియమ్మ, అట్లూరు కమిటీ కన్వీనర్ రమణయ్య, దుర్గమ్మ, రవిచంద్ర, స్వప్న, లతా, గంగయ్య , సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ నియోజకవర్గంలో కల్తీ మద్యం తయారీ కేంద్రం పై ఏపీ తెలంగాణ ఎక్సైజ్ పోలీసుల దాడులు

గుంటూరు జిల్లా ఎక్సైజ్ స్పెషల్ ఫోర్స్ విచారణ తో కల్తీ మద్యం దందా గుట్టు రట్టు

పరారీ లో ప్రధాన సూత్రధారి









సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జూలై 21:సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం రామాపురం లో కల్తీమద్యం తయారు చేసి ఆంధ్ర, తెలంగాణ లలో ని వైన్స్ ల ద్వారా విక్రయాలు జరుపుతున్న ముఠాను ఏపీ పోలీసులు గుట్టు రట్టు చేశారు. రామాపురం లో ఓ మూతబడిన రైస్ మిల్ లో స్పిరిట్, డిస్టిల్డ్ వాటర్ మిక్స్ చేసి మద్యం తయారు చేసి విక్రయిస్తుండగా ఏపీలోని గుంటూరు జిల్లా రేపల్లె లో తెలంగాణ నుంచి వెళ్లిన మద్యం లోడు లారీ ఎక్సైజ్ స్పెషల్ ఫోర్స్ పోలీసులకు దొరకడంతో లారీలో ఉన్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ జరపగా తెలంగాణలోని హుజూర్ నగర్ నియోజకవర్గంలోని మేళ్లచెరువు మండలం రామాపురంలో డొంక కదిలింది సోమవారం ఏపీ



పోలీసులు,తెలంగాణ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కు సమాచారం ఇవ్వడంతో ఏపీ ఎక్సైజ్ అధికారులు,తెలంగాణ స్టేట్ ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అధికారులు సూపర్డెంట్ అంజిరెడ్డి ఆధ్వర్యంలో హుజూర్ నగర్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది తో కలసి సంయుక్తంగా దాడులు నిర్వహించడం జరిగింది. మేళ్లచెరువు మండలం రాంపురం గ్రామానికి చెందిన తోట శివ శంకర్, సూర్యప్రకాష్ అను వ్యక్తి ఇల్లు మరియు షెడ్ లో సుమారు 832 లీటర్ల స్పిరిట్ ను నిల్వ చేయడం జరిగింది.ఖాళి బాటిల్స్ లో స్పిరిట్ ను నింపి మూతలు బిగించి నకిలీ లేబుళ్ల ని అతికించి అమ్మకం చేస్తున్నారు. ఈ దాడుల లో 832 లీటర్ల స్పిరిట్ తో పాటు 326 లీటర్ల బ్యాటిల్ లో నింపబడిన 38 కాటన్ల ఎం సి విస్కీ బాటిల్స్ ను స్వాధీనం చేసుకోవడమైనది.నకిలీ లేబుల్స్ మరియు ఎక్సైజ్ హీల్స్ తో పాటు స్వాధీనం చేసుకోవడమైనది. ఎక్విప్మెంట్ ని సీజ్ చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు.ఇట్టి కేసు లో తోట శివ శంకర్ తో పాటు దుర్గి కి చెందిన శ్రీరాం మహేష్ షెడ్ ఓనర్ సూర్య ప్రకాష్ పై కేసు నమోదు చేయడమైనది మొదటి వ్యక్తి తోట శివశంకర్ పరారీ లో వుండగా మిగిలిన వారిని అరెస్టు చేయడమైనది. వీరికి స్పిరిట్ లేబుల్స్ క్యాప్స్ సప్లై చేసిన హైదరాబాద్ కు చెందిన రూతుల శ్రీనివాస్ తో పాటు శ్రీ కృష్ణా ఫార్మా కు చెందిన శివ చరణ్ సింగ్ పై కూడా కేసు నమోదు చేయడమైనదని హుజూర్ నగర్ ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ నాగార్జున రెడ్డి ప్రకటన విడుదల చేశారు.మేళ్లచెరువు మండలం వేపల మాదారం గ్రామానికి చెందిన లొడంగి నవీన్ వ్యక్తి ఇంటిపై సోమవారం ఉదయం దాడి చేసి 150 స్పిరిట్ (20 లీటర్ల వాటర్ క్యాన్లు) ఉపయోగించిన క్యాన్లు ను ఎక్స్చేంజ్ అధికారులు స్వాధీనం చేసుకొని నవీన్ ను కూడా తీసుకెళ్లినట్టుగా సమాచారం. ఇట్టి విషయంపై నాగార్జున రెడ్డి వివరణ కోరగా నవీన్ వద్ద ఖాళీ బాటిల్స్ మాత్రమే లభించాయని విచారణ కొనసాగుతుందని వెల్లడించారు. మేళ్లచెరువులో 35 లీటర్లు పట్టే నీలి రంగు క్యానులు 24ఐ35=840 లీటర్లు,కార్మెల్ బాటిల్స్ 12, రామాపురంలో 38 కాటన్స్ ఒక్కొక్క కాటన్ లో 48 బాటిల్స్(180ఎం ఎల్) 328.32 లీటర్లు,హీల్స్ ఒక బండిల్, లేబుల్స్ 170 సీట్స్ 7820 లేబుల్స్,స్టీల్ వేసిల్స్ 5,ఎస్సేన్స్ ఫ్లవర్(బ్లెండ్స్) 9 క్యాన్స్, ఓ ఏ బి లిక్కర్ యాప్స్ 56.3 కేజీలు, ఎంసీ లిక్కర్ క్యాప్స్ 42.8 కేజీలు, ఎంసీ లిక్కర్ ఎంపీ బాటిల్స్ 59బ్యాక్స్59ఐ200=11,800బాటిల్స్, మరియు 4 విల్లర్ ఏపీ 07 డి జెడ్ 6789 లను సీజ్ చేసి స్వాధీనం చేసుకున్నారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలో భారీగా కల్తీ మద్యం స్వాధీనం చేసుకోవడంతో మద్యంప్రియులు ఉలిక్కి పడ్డారు. కల్తీ మద్యం తయారు చేసిన వారిపై దానికి సహకరించిన అధికారులపై కూడా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, మద్యంప్రియులు కోరుతున్నారు.

# నిర్మల్ నుండి బైంసా వరకు నాలుగు వరసల (4-లైన్)జాతీయ రహదారికి కి కేంద్రం పచ్చ జెండా.

ఫలించిన మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్ ల కృషి.!!

రోడ్డు విస్తరణతో తీరనున్న ట్రాఫిక్ సమస్య, ప్రమాదాలు





భారత శక్తి ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో., జూలై 21:నిర్మల్ నుండి కళ్యాణ్ %చీస% 61 ప్రస్తుత రెండు(2) వరుసల రోడ్డును తెలంగాణ పరిధిలోని 53 కి.మీ లు నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్రం పచ్చజెండా ఊపింది. గతంలో స్థానిక ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్, పాల్వాయి హరీష్ మరియు ఎంపీ గోడం నగేష్ డిల్లీలో కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ గారికి ఈ రోడ్డు విస్తరణ పనుల పై విన్నవించడం జరిగింది. తాజాగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో 15 రోడ్లను నాలుగు వరుసల జాతీయ రహదారులుగా నిర్మాణం చేపట్టుటకు రూ. 33,690 కోట్ల వ్యయంతో 2028 సంవత్సరం వరకు పూర్తి చేయాలని నిర్ణయించింది. దీనికి సంబంధించిన పూర్తి %ణూ=% ను త్వరగా తయారు చేయాలని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది. ఈ నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణం పూర్తయితే రోడ్డు ప్రమాదాలతో పాటు, ట్రాఫిక్ సమస్యలు కూడా తీరనున్నాయి. జాతీయ రహదారి విస్తరణలో నిర్మల్ జిల్లా కు ప్రాధాన్యత ఇవ్వడం పట్ల ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్ లు కేంద్ర ప్రభుత్వానికి మరియు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గారికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా తెలంగాణలో గడిచిన 11 సం. రాలలో వేల కి.మీ ల జాతీయ రహదారులను కేంద్రం ప్రభుత్వం నిర్మాణం చేపట్టిందని అన్నారు.

భారత శక్తి
మంగళవారం, 22 జూలై 2025




# ‘ఐపీఓ’లు బంపర్ హిట్

## జనవరి-జూన్‌లో రూ.45,350 కోట్ల సమీకరణ

## 2024 ఇదే సమయం కంటే 45% అధికం

దిల్లీ: ఈ ఏడాది ప్రథమార్ధం (జనవరి- జూన్)లో తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)ల ద్వారా కంపెనీలు రూ.45,350 కోట్లు సమీకరించాయి. గతేడాది ఇదే సమయంలో సమీకరించిన రూ.31,281 కోట్లతో పోలిస్తే ఈ మొత్తం 45% ఎక్కువ. అంతర్జాతీయ వాణిజ్య ఒడుదొడుకులు, భౌగోళిక ఉద్రిక్తతలు, స్థూల ఆర్థిక ఆందోళనలు ఉన్నా, దేశీయంగా ఐపీఓలు రాణించడం గమనార్హం. 2024 జనవరి-జూన్‌లో 36 ఐపీఓలు రాగా.. ఈ సారి ఆ సంఖ్య 24కు పరిమితమైంది. అయితే సమీకరించిన మొత్తం భారీగా పెరిగింది. అంటే పబ్లిక్ ఇష్యూ సగటు పరిమాణం పెరుగుదలను ఇది సూచిస్తోంది. ఈ ఏడాది ద్వితీయార్ధంలోనూ ఐపీఓ మార్కెట్ ఆశావహంగా ఉండొచ్చని.. అప్రమత్తత కొనసాగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. దేశీయ పెట్టుబడుల జోరు, సానుకూల మదుపర్ల సెంటిమెంట్, బలమైన వృద్ధి అంచనాలు ఇందుకు దోహదపడొచ్చని అంటున్నారు.

ఈ ఏడాది ప్రథమార్ధంలో మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ వద్ద 118 కంపెనీలు ముసాయిదా పత్రాలు దాఖలు చేశాయి. గతేడాది ఇదే కాలంలో ఈ సంఖ్య 52గా ఉంది.

మర్చంట్ బ్యాంకర్ల పరంగా ఈ ఏడాది ఇష్యూల పరిమాణం, విలువలో జేఎం ఫైనాన్షియల్ అగ్రస్థానంలో నిలిచింది. 2025-26 ఏప్రిల్-జూన్‌లోనే ఈ సంస్థ నిర్వహించిన 10 ఐపీఓలు రూ.26,838 కోట్లు సమీకరించాయి.

ఈ ఏడాది జనవరి-జూన్‌లో వచ్చిన 24 మెయిన్‌బోర్డ్ ఐపీఓల్లో 67% షేర్లు ఇష్యూ ధర కంటే ఎక్కువగా నమోదయ్యాయి. సగటున మదుపర్లకు దాదాపు 25% ప్రతిఫలాన్ని అందించాయి.

ఈ ఏడాది వచ్చిన అతిపెద్ద ఐపీఓల్లో హెచ్‌డీబీ ఫైనాన్షియల్ సర్వీసెస్ (రూ.12,500 కోట్లు), హెగ్జావేర్ టెక్నాలజీస్ (రూ.8,750 కోట్లు), స్కోలాస్ బెంగళూరు (రూ.3,500 కోట్లు), ఏథర్ ఎనర్జీ (రూ.2,981 కోట్లు) ఉన్నాయి.

ఈ నెలలో ఇప్పటివరకు 4 ఐపీఓలు మార్కెట్‌లోకి రాగా.. మరో 5 సంస్థలు నిధుల సమీకరణకు సిద్ధంగా ఉన్నాయి. స్థిరమైన మార్కెట్ కార్యకలాపాలను ఇది సూచిస్తోంది.

### 24 నుంచి బ్రిగేడ్ హోటల్ వెంచర్స్ ఐపీఓ

దిల్లీ: బెంగళూరు, చెన్నై, కోచి, మైసూరు, గిఫ్ట్ సిటీల్లో 9 హోటళ్లకు యజమానిగా బ్రిగేడ్ హోటల్ వెంచర్స్ లిమిటెడ్ తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) ఈ నెల 24న ప్రారంభమై 28న ముగియనుంది. ఐపీఓ ద్వారా కంపెనీ రూ.749.6 కోట్లు సమీకరించడానికి సన్నాహాలు చేస్తోంది. యాంకర్ మదుపర్లు ఈనెల 23న బిడ్లు దాఖలు చేసుకోవచ్చు. ఈ ఐపీఓ పూర్తిగా తాజా షేర్ల ఇష్యూగా రానుంది. సమీకరించే నిధుల్లో రూ.468.14 కోట్లను రుణాల చెల్లింపునకు కంపెనీ వినియోగించనుంది. ప్రమోటర్ నుంచి భూమి కొనుగోలుకు రూ.107.52 కోట్లు వెచ్చించనుంది. మిగతా మొత్తాన్ని ఇతర సంస్థల కొనుగోళ్లు, వ్యూహాత్మక కార్యక్రమాలు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వాడనుంది. ఈ నెల ప్రారంభంలో 360 వన్ ఆల్టర్నేటివ్స్ అసెట్ మేనేజ్‌మెంట్‌కు ఈక్విటీ షేర్లను విక్రయించడం ద్వారా కంపెనీ రూ.126 కోట్లు సమీకరించింది. బెంగళూరుకు చెందిన స్థిరాస్తి కంపెనీ బ్రిగేడ్ ఎంటర్‌ప్రైజెస్‌కు అనుబంధ సంస్థగా బ్రిగేడ్ హోటల్ వెంచర్స్ ఉంది. ఈ సంస్థ హోటళ్లను మారియట్, అకార్ అండ్ ఇంటర్ కాంటినెంటల్ హోటల్స్ గ్రూప్ వంటివి నిర్వహిస్తున్నాయి.

### ఎన్ఐఆర్ఎల్ రూ.4,000 కోట్ల ఐపీఓ

దిల్లీ: ప్రభుత్వ రంగ సంస్థ ఎన్ఎల్‌సీ ఇండియాకు చెందిన పునరుత్పాదక ఇంధన విభాగం ఎన్ఐఆర్ఎల్ ఐపీఓకు రానుంది. వచ్చే ఆర్థిక సంవత్సరం (2026-27) రెండో త్రైమాసికంలో ఎన్ఐఆర్ఎల్ ఐపీఓ ద్వారా రూ.4,000 కోట్లు సమీకరించనున్నామని, విస్తరణ ప్రణాళికలకు వీటిని వినియోగించనున్నట్లు ఎన్ఎల్‌సీ ఇండియా సీఎండీ ప్రసన్న కుమార్ మోటుపల్లి తెలిపారు. ప్రస్తుతం ఉన్న 1.4 గిగావాట్ సామర్థ్యాన్ని 2030కు 10 గిగావాట్‌కు పెంచాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. 2026-27 మొదటి త్రైమాసికంలో మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ వద్ద కంపెనీ ముసాయిదా పత్రాలు దాఖలు చేయాలని భావిస్తోంది. పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని దాదాపు 7 రెట్లు పెంచేందుకు రూ.50,000-60,000 కోట్ల పెట్టుబడులను ఎన్ఎల్‌సీ ఇండియా పెట్టనుంది. ఇందుకోసం నిధులను ఈక్విటీ, రుణాల ద్వారా సమీకరించాలని చూస్తోంది. గుజరాత్‌లోని గాంధీనగర్ కేంద్రంగా ఈవీసీ కార్యకలాపాలు నిర్వహించే ఎస్ఎంఈ సంస్థ శావి ఇన్‌ఫ్రా లాజిస్టిక్స్ ఐపీఓ ఈనెల 21న ప్రారంభమై, 23న ముగియనుంది. ఇందుకు ధరల శ్రేణి రూ.114-120. ఎన్ఎస్ఈ ఎమర్జ్ ప్లాట్‌ఫామ్‌పై ఈ షేర్లు నమోదవుతాయి.

# ఇన్‌స్టా స్క్రోలింగ్ ఆపి ఏఐ టూల్స్‌పై దృష్టి పెట్టండి..

## యువతకు పర్‌ప్లెక్సిటీ CEO సూచన



ఇన్‌స్టాగ్రామ్‌లో నిరంతరం స్క్రోలింగ్ చేయడం తగ్గించి, దానికి బదులుగా ఏఐ టూల్స్ వినియోగంలో ప్రావీణ్యం సంపాదించడంపై దృష్టి పెట్టాలని పర్‌ప్లెక్సిటీ సీఈవో అరవింద్ శ్రీనివాస్ యువతకు ( సూచించారు. ఇటీవల ప్రముఖ టెక్ జర్నలిస్ట్ మాథ్యూ బెర్మాన్‌తో జరిగిన చర్చా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఏఐని సరిగా ఉపయోగించడం తెలిసిన వారికి జాబ్ మార్కెట్‌లో అనేక అవకాశాలు ఉన్నాయన్నారు.

వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత ఏఐ యుగంలో మూడు నుంచి ఆరు నెలల వ్యవధిలోనే భారీ మార్పులు చోటుచేసుకుంటున్నాయని శ్రీనివాస్ అన్నారు. దాంతో పోటీ పడకపోతే ఉద్యోగ అవకాశాల పరంగా వెనకబడిపోతామని పేర్కొన్నారు. “సాంకేతికతతో పాటు వృద్ధి చెందడం అంతతేలికైన పని కాదు. ఇప్పటివరకూ చూసుకుంటే మానవాళి ఇలా పెద్ద స్థాయిలో మార్పులకు త్వరగా సర్దుబాటు కాలేదన్న ఉదాహరణలెన్నో ఉన్నాయి” అని శ్రీనివాస్ అన్నారు.

### ఏఐతో రిక్రూటర్ల స్థానం భర్తీ

ప్రముఖ టెక్ మీడియా సంస్థ ‘ది వెర్జ్’ డీకోడర్ పాడ్‌కాస్ట్ తాజా ఎపిసోడ్‌లో శ్రీనివాస్ మాట్లాడుతూ.. పర్‌ప్లెక్సిటీకి చెందిన ఏఐ కామెట్ బ్రౌజర్ మానవ రిక్రూటర్ల పనిని పూర్తిగా భర్తీ చేసే స్థాయికి ఎదగవచ్చని అభిప్రాయపడ్డారు. “ఒక రిక్రూటర్ వారం రోజుల పాటు చేసే పని, ఒక్క మంచి ప్రాంప్ట్‌తోనే పూర్తవుతుంది. సదరు అభ్యర్థుల వివరాలు సేకరించడం, వారికి మెయిల్ పంపించడం, వారి స్పందనలను ట్రాక్ చేయడం, గూగుల్ షీట్‌లో స్టేటస్ అప్‌డేట్ చేయడం, ఫాలోఅప్‌లు ఇవ్వడం, గూగుల్ క్యాలెండర్‌తో సింక్ చేయడం, మీటింగ్‌కు ముందు బ్రీఫింగ్ పంపడం.. ఇవన్నీ ఆటోమేటిక్‌గా జరగాలి. ఇదే వచ్చే తరంలోని ఏఐ టూల్స్ లక్ష్యం’’ అని చెప్పారు. ప్రస్తుతం కామెట్ బ్రౌజర్‌ను పెర్‌ప్లెక్సిటీ సబ్‌స్క్రిప్షన్ ఉన్న వినియోగదారులకే పరిమితం చేశారు. త్వరలో ఫ్రీ యూజర్లకు కూడా ఆహ్వానాలు పంపడం ప్రారంభించినట్లు సంస్థ ప్రకటించింది.

ఎవరీ అరవింద్ శ్రీనివాస్: అరవింద్ శ్రీనివాస్ భారతీయ యువ పారిశ్రామికవేత్త, కంప్యూటర్ సైంటిస్ట్. పెర్‌ప్లెక్సిటీ ఏఐ సంస్థకు సహ వ్యవస్థాపకుడు, సీఈఓ. 1994 జూన్ 7న చెన్నైలో జన్మించారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (%××ు%) మద్రాస్ నుంచి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో బీటెక్, ఎంటెక్ డిగ్రీలు పొందారు. తర్వాత యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, బర్కిలీ నుంచి కంప్యూటర్ సైన్స్‌లో పీహెచ్‌డీ పూర్తి చేశారు.



# స్టాక్ మార్కెట్‌లో రీఎంట్రీకి జేన్‌స్ట్రీట్‌కు

## సెబీ గ్రీన్ సిగ్నల్

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్‌లో అక్రమ పద్ధతుల ద్వారా వేల కోట్లు కొల్లగొట్టిన అమెరికా హెడ్జ్ ఫండ్ జేన్ స్ట్రీట్‌పై విధించిన నిషేధాన్ని సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజీ బోర్డు ఎత్తివేసింది. తాము విధించిన రూ.4,800 కోట్ల జరిమానాను ఆ సంస్థ ఎస్క్రో ఖాతాలో డిపాజిట్ చేసిన నేపథ్యంలో స్టాక్ మార్కెట్‌లోకి మళ్లీ ప్రవేశించేందుకు అనుమతిచ్చినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి

నిషేధం ఎత్తివేసిన విషయాన్ని అటు జేన్‌స్ట్రీట్‌తో పాటు స్టాక్ ఎక్స్ఛేంజీలకు, డిపాజిటరీలకు, కస్టోడియన్లకు సెబీ సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. జరిమానా మొత్తాన్ని ఎస్క్రో ఖాతాలో జమ చేసిన సందర్భంగా తమపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయాలని ఆ సంస్థ కోరిన నేపథ్యంలో సెబీ నిషేధం ఎత్తివేయడం గమనార్హం. ఒకసారి జేన్‌స్ట్రీట్ ఉదంతం బహిర్గతమైన నేపథ్యంలో ఆ సంస్థ రోజువారీ కార్యకలాపాలపై ఎక్స్ఛేంజీలు నిఘా ఉంచే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

అక్రమ పద్ధతులకు పాల్పడిన జేన్ స్ట్రీట్ సంస్థపై సెబీ జులై 3న చర్యలు తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ సంస్థ దాదాపు రూ.44,358 కోట్లు అక్రమంగా ఆర్జించినట్లు నిర్ధరించింది. అదే సమయంలో స్టాక్ ఫ్యూచర్స్‌లో రూ.7,208 కోట్లు, ఇండెక్స్ ఫ్యూచర్స్‌లో రూ.191 కోట్లు, నగదు విభాగంలో రూ.288 కోట్లు పోగొట్టుకుంది. ఈ నష్టాలను మినహాయిస్తే, నికరంగా రూ.36,671 కోట్లు అక్రమంగా ఆర్జించినట్లు గుర్తించారు. అందులో రూ.4,843 కోట్ల సొమ్మును జరిమానాగా చెల్లించాలని సెబీ ఆదేశించింది. దేశీయ స్టాక్‌మార్కెట్ల చరిత్రలో సెబీ ఇంత పెద్దమొత్తాన్ని పెనాల్టీ విధించడం ఇదే ప్రథమం. ఆ మొత్తాన్ని గతవారం జేన్‌స్ట్రీట్ డిపాజిట్ చేసింది.

# ఎంజీ ఎం9 ఎలక్ట్రిక్ లిమోసిన్ విడుదల: ధరెంతో తెలుసా..

విద్యుత్తు కార్ల మార్కెట్లో పోటీని జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ మరో మెట్టు పైకెక్కించింది. భారత్‌లో విలాసవంతమైన ఎం9 కారును తక్కువ ధరకే అందుబాటులోకి తెచ్చి సంచలనం సృష్టించింది. ఈ కారు ప్రారంభ ఆఫర్ ధర (ఎక్స్‌షోరూమ్) రూ.69.90 లక్షలుగా ప్రకటించింది. దీని డెలివరీలు ఆగస్టు 10 నుంచి ప్రారంభిస్తామని సంస్థ వెల్లడించింది. ప్రస్తుతం రూ. లక్ష చెల్లించి ఎంజీ సెలక్ట్ వెబ్‌సైట్‌లో లేదా 13 నగరాల్లో ఏర్పాటు చేసిన ఎక్స్‌క్లూజీవ్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్లలో బుక్ చేసుకోవచ్చు.



### బ్యాటరీ.. రేంజి..!

ఎం9లో 90 కిలోవాట్ అవర్ ఎన్ఎంసీ బ్యాటరీని అమర్చారు. ఇది ఒక సారి ఫుల్‌ఛార్జింగ్ చేస్తే 548 కిలోమీటర్ల రేంజి ఇస్తుంది. ఈ కారు మోటార్ 245 బీహెచ్‌పీ శక్తి, 350 ఎన్ఎం టార్క్‌ను విడుదల చేస్తుంది. దీనిలో 11 కిలోవాట్స్ వాల్‌బాక్స్ చార్జర్, 3.3 కిలోవాట్స్ పోర్టబుల్ ఛార్జర్‌ను ఇవ్వనుంది. ఇక హైఓల్టేజీ బ్యాటరీపై లైఫ్‌టైమ్ వారెంటీ, 3 ఏళ్లపాటు అన్‌లిమిటెడ్ కిలోమీటర్స్ వెహికల్ వారెంటీని ఇస్తుంది.

### లగ్జరీ ఇంటీరియర్..

ఎం9 కారులో ఇంటీరియర్ విలాసవంతమైన బిజినెస్ క్లాస్‌ను తలపిస్తుంది. 16 రకాలుగా అడ్జస్ట్ చేసుకునే విధంగా ప్రెసిడెన్షియల్ సీట్స్‌ను దీనిలో అమర్చారు. వెంటిలేషన్, హీటింగ్, 8 మసాజ్ ఫంక్షన్స్ వంటి వాటిని ఇంటెలిజెంట్ ఆర్మ్‌రెస్ట్ సాయంతో నియంత్రించవచ్చు. ప్రీమియం క్వాలిటీ లెదర్ సీట్లు కారు అందాన్ని మరింత పెంచాయి. 13 స్పీకర్లతో సౌండ్ సిస్టమ్, 64 రంగుల యాంబియంట్ లైటింగ్, డ్యూయల్ యాట్చ్ స్టైల్ సన్‌రూఫ్, 1720 లీటర్ల స్టోరేజ్ దీనిని అత్యంత సౌకర్యవంతంగామార్చాయి.

కారు బయటవైపు ట్రాపెజోడియల్ గ్రిల్, స్ప్లిట్ ఎల్ఈడీ హెడ్‌లైట్స్, వాటర్‌ఫాల్ స్టైల్ రియర్ ఎల్ఈడీ లైట్స్, 19 అంగుళాల కాంటీసీల్ సెల్ఫ్ సీలింగ్ టైర్లు అదనపు ఆకర్షణలుగా నిలిచాయి. ఈ కారు మెటల్ బ్లాక్, కాంక్రీట్ గ్రే, పెర్ల్ లస్ట్రే వైట్ రంగుల్లో లభ్యం కానుంది.

# వాహన ఎగుమతులు 22% పెరిగాయ్

దిల్లీ: మన దేశం నుంచి ఈ ఏడాది ఏప్రిల్-జూన్‌లో 14,57,461 వాహనాలు ఎగుమతి అయ్యాయని వాహన తయారీదార్ల సమాఖ్య సియామ్ వెల్లడించింది. 2024 ఇదే కాల ఎగుమతులు 11,92,566తో పోలిస్తే, 22% అధికం.

కార్ల ఎగుమతులు 1,80,483 నుంచి 13% వృద్ధితో 2,04,330కు చేరాయి. పశ్చిమాసియా, లాటిన్ అమెరికాల నుంచి వీటికి అధికంగా గిరాకీ లభించింది. శ్రీలంక, నేపాల్ వంటి పొరుగు దేశాలతో పాటు జపాన్ నుంచీ గిరాకీ పుంజుకుందని, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ)తో ఆస్ట్రేలియా వంటి దేశాలకు ఎగుమతులు పెరిగాయని సియామ్ పేర్కొంది.

ద్విచక్ర వాహన ఎగుమతులు 9,23,148 నుంచి 23% పెరిగి 11,36,942కు చేరాయి.

వాణిజ్య వాహన ఎగుమతులు 23% వృద్ధితో 19,427కు పెరిగాయి. త్రిచక్ర వాహన ఎగుమతులు 34% పెరిగి 95,796కు చేరాయి.

### అగ్రస్థానంలో మారుతీ

మారుతీ సుజుకీ వాహన ఎగుమతులు 69,962 నుంచి 37% వృద్ధితో 96,181కు చేరినట్లు సంస్థ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (కార్పొరేట్ వ్యవహారాలు) రాహుల్ భారతి తెలిపారు. గత నాలుగేళ్లుగా కార్ల ఎగుమతుల్లో అగ్రస్థానంలో కొనసాగుతున్నామని పేర్కొన్నారు. ఈసారి మొత్తం ఎగుమతుల్లో తమ సంస్థ వాటా 47 శాతానికి పైగా నమోదైందని వెల్లడించారు. మిగిలిన కంపెనీల పరిమాణం 2% తగ్గగా, తమ ఎగుమతుల పరిమాణం 37 శాతానికి పైగా పెరిగిందని వివరించారు.

హ్యుందాయ్ ఎగుమతులు 42,600 నుంచి 48,140కు పెరిగాయి.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) మొదటి త్రైమాసికంలో మన దేశ ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు 47% పెరిగి 12.41 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయని వాణిజ్య శాఖ తెలిపింది. మన దేశం నుంచి ఎలక్ట్రానిక్స్ ఎక్కువగా ఎగుమతి అయిన దేశాల్లో అమెరికా, యూఏఈ, చైనా మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి.



# ఆ గాయాల ఎఫెక్ట్.. చావో రేవో పోరులో వీరికి రెస్ట్ లేనట్టేనా?

మాంచెస్టర్ వేదికగా ఇంగ్లాండ్‌తో భారత్ నాలుగో టెస్ట్ ఆడేందుకు సన్నద్ధమవుతోంది. ఇప్పటికే 1-2 తేడాతో వెనకబడిన టీమ్‌ఇండియాకు ఈ మ్యాచ్ చావోరేవో లాంటిది. ఇలాంటప్పుడే పుండుమీద కారంలా.. గాయాలు గిల్ సేనను ఉక్కిరిబిక్కిరి చేస్తుండటంతో అభిమానుల్లో టెన్షన్ నెలకొంది. విశ్రాంతి ఇద్దామనుకున్న వారినీ బరిలోకి దింపాల్సిన పరిస్థితి తప్పేలా లేదు. ఈ క్రమంలో టీమ్‌ఇండియా 'ఫైనల్ XI'పై ఓ లుక్కేద్దాం.

ఆ ముగ్గురూ లేకపోతే..

నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తుంటే అర్ష్‌దీప్ సింగ్‌కు గాయమైంది. తెలుగు కుర్రాడు నితీశ్‌కుమార్ రెడ్డి జిమ్‌లో గాయపడ్డాడు. సిరీస్ మొత్తానికి దూరమని బీసీసీఐ అధికారికంగా ప్రకటించింది. ఇక మూడో టెస్టులో గాయంతోనే ఆడిన రిషభ్ పంత్ విషయంలో మేనేజ్‌మెంట్ రిస్క్ తీసుకోదు. సీనియర్ బౌలర్లు జస్‌ప్రీత్ బుమ్రా లేదా సిరాజ్‌లలో ఒకరికి విశ్రాంతి ఇచ్చి అర్ష్‌దీప్‌ను అరంగేట్రం చేయిద్దామని భారత మేనేజ్‌మెంట్ భావించింది. కానీ, అదీ సాధ్యపడలేదు. అతడు గాయం కారణంగా నాలుగో టెస్టుకు దూరమని మేనేజ్‌మెంట్ వెల్లడించింది. ఇప్పటికే అన్షుల్ కాంబోజ్‌ను స్క్వాడ్‌లోకి తీసుకుంది. రిషభ్ పంత్ గాయం తీవ్రతపై స్పష్టత లేదు. అయినా సరే నాలుగో టెస్టులో ఆడించకుండా ఐదో మ్యాచ్‌కు సిద్ధం చేసే అవకాశాలే ఎక్కువ.

పాపం.. విశ్రాంతి కష్టమే..?

ఇంగ్లాండ్ పర్యటనకు రాకముందే.. జస్‌ప్రీత్ బుమ్రాను మూడు టెస్టుల్లోనే ఆడిస్తామని మేనేజ్‌మెంట్ చెప్పింది. అందుకుతగినట్టుగానే రెండో మ్యాచ్‌కు విశ్రాంతి ఇచ్చింది. సిరాజ్, ఆకాశ్ దీప్ అదరగొట్టి జట్టును గెలిపించారు. మూడో టెస్టుకు బుమ్రా వచ్చి ఐదు వికెట్ల ప్రదర్శన చేసినా భారత్‌కు ఓటమి తప్పలేదు. నాలుగో మ్యాచ్‌లో ఆడించాలా? వద్దా? అనే మీమాంసలో మేనేజ్‌మెంట్ ఉంది. మరోవైపు సిరాజ్‌కూ రెస్ట్ అవసరమనే వాదనా మొదలైంది. ఇలాంటి సమయంలో ఆకాశ్‌దీప్ కూడా గాయపడినట్లు వార్తలు వచ్చాయి. ఒకవేళ ఇద్దరు సీనియర్లకు ఒకేసారి రెస్ట్ ఇచ్చి.. ఆకాశ్‌దీప్ కూడా లేకపోతే అంతా కొత్త కుర్రాళ్లే అవుతారు. అప్పుడు ఇంగ్లాండ్‌పై ఒత్తిడి తీసుకురావడం చాలా కష్టమే. తొలి రెండు టెస్టుల్లో విఫలమైన ప్రసిద్ధ్ కృష్ణపై నమ్మకంతో తుది జట్టును ప్రకటిస్తే ఇబ్బందికరమే అవుతుంది. లేకపోతే కొత్త కుర్రాడు అన్షుల్ కాంబోజ్‌ను ఫైనల్ %ఞ×%కి తీసుకుంటే ఫలితం ఎలా ఉంటుందో తెలియని పరిస్థితి. అయితే, ఇటీవలే ఇంగ్లాండ్‌లో అనధికారిక టెస్టులో కాంబోజ్ ఆల్‌రౌండ్ ప్రదర్శన చేయడం గమనార్హం.

నితీశ్‌కు బదులు మళ్లీ శార్దూల్

రెండు టెస్టులు ఆడిన నితీశ్ ఫర్వాలేదనిపించాడు. శార్దూల్‌తో పోలిస్తే మంచి ప్రదర్శనే చేశాడు. కానీ, ఇప్పుడు తెలుగు కుర్రాడు గాయపడ్డాడు. ఆల్‌రౌండర్‌ను భర్తీ చేయాలంటే శార్దూల్ వైపు మొగ్గు చూపిస్తారా? లేకపోతే అన్షుల్ కాంబోజ్‌ను తీసుకుంటారో చూడాలి. ఒకవేళ పేస్ ఆల్‌రౌండర్ లేకుండానే బరిలోకి దిగినా పెద్ద ఇబ్బంది ఉండదు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌ను తీసుకోవాలనే డిమాండ్లూ వినిపిస్తున్నాయి. కుల్‌దీప్ యాదవ్ రూపంలో బెస్ట్ ఆప్షన్ ఎలానూ ఉంది. మాంచెస్టర్‌లో మూడో రోజు నుంచి స్పిన్ ప్రభావం ఎక్కువగానే ఉ ఒంటుందని క్రికెట్ విశ్లేషకుల అంచనా. చైనామన్ బౌలర్ కుల్‌దీప్ కీలకపాత్ర పోషించే అవకాశం ఉంది. పిచ్ మందకొడిగా ఉంటే కుల్‌దీప్ నెమ్మదిగా విసిరే బంతులను ఆడటం ప్రత్యర్థులకు కష్టమే.

తుది జట్టుపై ఓ అంచనా

ఇంగ్లాండ్ గడ్డ మీద బౌలింగ్‌తోపాటు బ్యాటింగ్ అత్యంత కీలకం. క్రీజ్‌లో నిలదొక్కుకుంటేనే పరుగులు చేయడం ఇక్కడ సులువు. ఇదే విషయం ఇప్పటికే నిరూపితమైంది. ఇలాంటి సమయంలో భారత్ తన తుది జట్టుపై మరింత దృష్టిపెట్టాలి. కరుణ్ నాయర్‌కు బదులు సాయి సుదర్శన్‌కే అవకాశం ఇవ్వాలనేవారూ లేకపోలేదు. ఈ క్రమంలో టీమ్‌ఇండియా తుది జట్టుపై ఓ అంచనా వేద్దాం. జట్టులో ఐదుగురు స్పెషలిస్ట్ బ్యాటర్లు, ఇద్దరు స్పిన్ ఆల్‌రౌండర్లు, ఒక స్పెషలిస్ట్ స్పిన్నర్, ముగ్గురు ప్రధాన పేసర్లు ఉంటే సమతూకంగా ఉండే అవకాశం ఉంది. మరి మేనేజ్‌మెంట్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి మరి.

# 2-టైర్ టెస్టు ఫార్మాట్ అమలుపై ఐసీసీ కమిటీ.. మళ్లీ ఛాంపియన్స్ లీగ్

టెస్టు క్రికెట్ విషయంలో ఐసీసీ కీలక అడుగు ముందుకేసింది. అదేవిధంగా దాదాపు 12 ఏళ్ల నుంచి నిర్వహించని ఛాంపియన్స్ లీగ్‌ను పునఃప్రారంభించేందుకూ ఐసీసీ నిర్ణయం తీసుకుంది. సింగపూర్ వేదికగా ఐసీసీ ఛైర్మన్ జైషా అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బీసీసీఐ, ఈసీబీ, క్రికెట్ ఆస్ట్రేలియా ప్రతినిధులు పాల్గొన్నారు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నుంచి ఎవరూ హాజరు కాలేదు.




సీఈవో నేతృత్వంలో..

ఇటీవలే ఐసీసీ నూతన సీఈవోగా నియమితులైన సంజోగ్ గుప్తా నేతృత్వంలోనే ఎనిమిది మందితో కూడిన కమిటీ పనిచేయనుంది. 2 టైర్ టెస్టు క్రికెట్‌ను ఎలా అమలుచేయాలి? దానివల్ల ఎదురయ్యే లాభనష్టాలపై ఈ కమిటీ అధ్యయనం చేయనుంది. ప్రస్తుతం ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో 9 జట్లు తలపడుతున్నాయి. పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు ఫైనల్‌లో తలపడతాయి. అక్కడ విజేతగా నిలిచిన టీమ్‌కు ప్రైజ్‌మనీతోపాటు 'గద'ను ఐసీసీ బహూకరిస్తుంది. ఇప్పుడు 2 - టైర్ సిస్టమ్‌ను అమల్లోకి తెస్తే మాత్రం ఆరేసి జట్లు రెండు డివిజన్లుగా విడిపోతాయి. అక్కడి ఫలితాలను బట్టి పై గ్రూప్‌లోకి ప్రమోషన్ లేదా రెండో గ్రూప్‌లోకి పడిపోవడం జరుగుతుంది. ప్రస్తుతం ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, భారత్ ప్రతి నాలుగేళ్లకు రెండు సిరీసుల్లో తలపడుతున్నాయి. ఇప్పుడు కొత్త ఫార్మాట్ వస్తే ఆ సమయం మూడేళ్లకు తగ్గనుంది. అయితే, టెస్టు క్రికెట్‌లో ఎలాంటి కొత్త నిర్ణయాలైనా 2027-29 సీజన్ నుంచే అమల్లోకి వస్తాయి.

లీగ్‌ల్లో ఛాంపియన్ కోసం..

చివరిసారిగా పదకొండు సంవత్సరాల కిందట ఛాంపియన్స్ లీగ్ టీ20 టోర్నీ జరిగింది. ఆ తర్వాత ఇప్పటివరకు ఒక్కసారి కూడా దీన్ని నిర్వహించకపోవడం గమనార్హం. బోర్డులు నిర్వహించే లీగ్ టాప్-2 జట్లు ఛాంపియన్ లీగ్‌లో తలపడతాయి. 2014లో జరిగిన సీఎల్‌టీ20 విజేతగా చెన్నై సూపర్ కింగ్స్ నిలిచింది. ఫైనల్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌పై విజయం సాధించింది. ఇప్పుడు భారత్‌తోపాటు ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్‌లో మెగా లీగ్‌లు ఉ న్న సంగతి తెలిసిందే. దాదాపు పుష్కరకాలం తర్వాత ఛాంపియన్స్ లీగ్‌ను 2026 నిర్వహించాలని ఐసీసీ నిర్ణయం తీసుకుంది. అయితే, వేదిక ఎక్కడనేది ఇంకా డిసైడ్ చేయలేదని క్రికెట్ వర్గాలు తెలిపాయి.





# శ్రీశంకర్‌కు పసిడి

దిల్లీ: భారత లాంగ్‌జంప్ స్టార్ మురళీ శ్రీశంకర్ సత్తా చాటాడు. పోర్చుగల్‌లో జరిగిన ప్రపంచ అథ్లెటిక్స్ కాంటినెంటల్ టూర్ మీట్‌లో అతడు స్వర్ణంతో మెరిశాడు. 7.75 మీటర్ల దూరంతో అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. పీటర్ టార్కోస్కీ (పోలెండ్) కూడా ఇంతే దూరాన్ని నమోదు చేశాడు. కానీ వీరిద్దరి మధ్య రెండో అత్యుత్తమ దూరాన్ని లెక్కలోకి తీసుకుంటే శ్రీశంకర్ (7.69 మీ).. టార్కోస్కీ (7.58 మీ)ని అధిగమించాడు. మోకాలి శస్త్ర చికిత్స తర్వాత శ్రీశంకర్ పాల్గొన్న రెండో టోర్నీ ఇది. ఈ నెల ఆరంభంలో జరిగిన ఇండియన్ ఓపెన్ అథ్లెటిక్స్‌లో పునరాగమనం చేసిన అతడు 8.05 మీటర్లతో స్వర్ణం సాధించాడు. టోక్యోలో సెప్టెంబర్‌లో జరిగే ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌కు అర్హత సాధించాలనే లక్ష్యంతో శ్రీశంకర్ ఉన్నాడు. 8.27 మీటర్ల దూరాన్ని అందుకుంటే అతడు నేరుగా బెర్తు దక్కించుకుంటాడు.

# అర్జెంటీనాలో టోర్నీ.. ముంబయి విమానాశ్రయంలో చిక్కుకుపోయిన మనికా బాత్రా

అర్జెంటీనాలో మంగళవారం జరగనున్న వరల్డ్ టేబుల్ టెన్నిస్ టోర్నీకి హాజరయ్యేందుకు బయల్దేరడానికి సిద్ధమైన టేబుల్ టెన్నిస్ స్టార్ ప్లేయర్ మనికా బాత్రా ముంబయి విమానాశ్రయంలో చిక్కుకుపోయారు. నేడు దోహా వెళ్లాల్సిన ఖతార్ ఎయిర్‌వేస్ విమానం రద్దు కావడంతో తను ముంబయి ఎయిర్‌పోర్టులోనే చిక్కుకుపోయినట్లు పేర్కొంటూ.. ఆమె సోషల్ మీడియాలో పోస్టు చేశారు. సహాయం కోసం విమానయాన సంస్థను సంప్రదించినా తన పరిస్థితి తీవ్రత తెలిసినప్పటికీ ఎటువంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తంచేశారు.

తనకు దోహా వెళ్లడానికి అత్యవసరంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేస్తే అక్కడినుంచి కనెక్టింగ్ ఫ్లైట్‌లో అర్జెంటీనాకు వెళతానని మనిక తెలిపారు. భారత్ తరఫున వరల్డ్ టేబుల్ టెన్నిస్ టోర్నీలో పాల్గొంటున్న తనకు సహాయం చేయాలని ప్రధాని మోదీ కార్యాలయానికి కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు ( కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడల మంత్రి మన్‌సుఖ్ మాండవీయలకు విజ్ఞప్తి చేశారు. ఆలస్యం అయితే తాను టోర్నీలో పాల్గొనే అవకాశం కోల్పోతానని ఆవేదన వ్యక్తం చేశారు.



**తనకు దోహా వెళ్లడానికి అత్యవసరంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లుచేస్తే అక్కడినుంచి కనెక్టింగ్ ఫ్లైట్‌లో అర్జెంటీనాకు వెళతానని మనిక తెలిపారు. భారత్ తరఫున వరల్డ్ టేబుల్ టెన్నిస్ టోర్నీలో పాల్గొంటున్న తనకు సహాయం చేయాలని ప్రధాని మోదీ కార్యాలయానికి కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు ( కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడల మంత్రి మన్‌సుఖ్ మాండవీయలకు విజ్ఞప్తి చేశారు. ఆలస్యం అయితే తాను టోర్నీలో పాల్గొనే అవకాశం కోల్పోతానని ఆవేదన వ్యక్తం చేశారు.**

ఆసియా కప్‌లో కాంస్య పతకం గెలుచుకున్న తొలి భారతీయ మహిళగా మనికా బాత్రా పేరు పొందారు. 2020లో భారత ప్రభుత్వం ఆమెను భారత అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్నతో సత్కరించింది. 2024లో పారిస్ ఒలింపిక్స్‌లో మహిళల సింగిల్స్ ఈవెంట్‌లో 16వ రౌండ్‌కు చేరుకొని.. ఈ ఘనతను సాధించిన తొలి భారత క్రీడాకారిణిగా మనికా రికార్డు సృష్టించారు. అయితే.. జపాన్‌కు చెందిన మియూ హిరానో చేతిలో ఐదు గేమ్‌లలో ఓటమి పాలయ్యారు.

# నీతో మాట్లాడను.. నువ్వు మా నాన్నను కొట్టావ్: శ్రీశాంత్ కుమార్తె అందన్న హర్భజన్

: ఇండియన్ ప్రీమియర్ లీగ్ తొలి సీజన్ 2008లో మొదలైంది. ఆ ఎడిషన్‌కు హైలైట్‌గా నిలిచే ఘటన హర్భజన్ సింగ్ - శ్రీశాంత్ చెంపదెబ్బ ఉదంతం. ఇది జరిగి ఇప్పటికి దాదాపు 17 ఏళ్లు దాటిపోయినా ఇంకా దానిపై అప్పుడప్పుడు చర్చ సాగుతూనే ఉంటుంది. తాజాగా రవిచంద్రన్ అశ్విన్ యూట్యూబ్ ఛానల్‌లో హర్భజన్ సింగ్ మరోసారి ఆ ఘటనను గుర్తు చేసుకున్నాడు. ఓ సమయంలో శ్రీశాంత్ కుమార్తె తనతో అన్న మాటలు ఇప్పటికీ మరిచిపోలేదని పేర్కొన్నాడు. ప్రతి సందర్భంలోనూ దానిపై పశ్చాత్తాపపడుతూనే ఉన్నానని.. ఇప్పటికే చాలాసార్లు క్షమాపణలు చెప్పినట్లు పేర్కొన్నాడు. "నా జీవితంలో ఏదైనా మార్చుకొనే అవకాశం వస్తే.. శ్రీశాంత్‌తో జరిగిన ఘటనను సరిదిద్దుకుంటా. నా కెరీర్ నుంచి దానిని తొలగిస్తా. జరిగింది తప్పే. అలా చేయకుండా ఉండాల్సింది. ఇప్పటికే 200 సార్లు క్షమాపణలు చెప్పి ఉంటా. ఇన్నేళ్లు గడిచినా ఆ ఘటనపై ప్రతి సందర్భంలోనూ పశ్చాత్తాపపడుతూనే ఉ ఒంటా. తప్పులు చేయడం సహజమే. కానీ, వాటిని పునరావృతం చేయకూడదు. అతడు నా సహచరుడు. మేమిద్దరం కలిసి మ్యాచులు ఆడాం. కానీ, ఆ మ్యాచ్‌లో మేం ప్రత్యర్థులం. ఏదైనా సరే ఆ స్థాయికి



వెళ్లకుండా ఉండాల్సింది. కాస్త విజ్ఞతతో ప్రవర్తించి ఉంటే బాగుండేది. అందులో తప్పు నాదే. శ్రీశాంత్ కూడా నన్ను రెచ్చగొట్టాడు. అయినా సరే నేను అలా చేయాల్సింది కాదు. ఆ తర్వాత సారీ కూడా చెప్పా" అని హర్భజన్ వెల్లడించాడు.

ఆమె అలా అనడంతో.."ఆ ఘటన జరిగిన చాలా ఏళ్లకు శ్రీశాంత్ కుమార్తెను ఓ సందర్భంలో కలిశా. నేను ప్రేమగా మాట్లాడదామని ప్రయత్నించా. కానీ, ఆ చిన్నారి మాత్రం 'నేను నీతో మాట్లాడాలనుకోవడం లేదు. నువ్వు మా నాన్నను కొట్టావు' అంది. ఆ మాటలకు నా హృదయం ముగబోయింది. కళ్లు చెమ్మగిల్లాయి. ఆమెను ఎలా ఇంప్రెస్ చేయగలను అని నాలో నేనే ప్రశ్నించుకున్నా. నా గురించి తను ఇంకా ఇలానే ఆలోచిస్తోందా? అనిపించింది. ఆమె తండ్రిని కొట్టిన వ్యక్తిగానే చూస్తోంది. ఇప్పటికీ ఆ చిన్నారికి క్షమాపణలు మాత్రమే చెప్పగలను. అంతకుమించి ఏం చేయలేను. ఈసందర్భంగా ఓ మాట చెబుతున్నా. నాపై ఉద్దేశాన్ని మార్చుకునేందుకు ఏం చేయడానికైనా సిద్ధమే

# ఫొటోగ్రాఫర్లుగా మారిపోతున్న ట్రాఫిక్ పోలీసులు..!



మొదటి పేజీ తరువాయి





హైదరాబాద్, జులై 21 ( భారత శక్తి ) :
భారతదేశంలోని ప్రతి వాహన యజమాని ఏదో ఒక సమయంలో ట్రాఫిక్ చలాన్‌ను ఎదుర్కోవలసి ఉంటుంది. కొన్నిసార్లు సరైన కారణాలతో, కొన్నిసార్లు ఎటువంటి తప్పు లేకుండా కూడా చలాన్ జారీ చేయబడుతుంది. ఎటువంటి కారణం లేకుండా ట్రాఫిక్ పోలీసులు మీకు జరిమానా విధించినట్లు మీకు ఎప్పుడైనా అనిపించిందా? అటువంటి పరిస్థితిలో మీరు భారీ జరిమానాను నివారించడానికి ఒక పరిష్కారం ఉంది. అదే లోక్ అదాలత్. దీని ద్వారా మీరు చలాన్‌ను రద్దు చేసుకోవచ్చు.
లోక్ అదాలత్ అనేది భారతదేశంలోని వివాద పరిష్కార యంత్రాంగాలలో ఒకటి. ఇక్కడ పెండింగ్ లేదా పాత కేసులు, వివాదాలు కోర్టులో పరిష్కరించబడతాయి. నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీ 2024 కోసం లోక్ అదాలత్ తేదీలను ప్రకటించింది.




మూడవ జాతీయ లోక్ అదాలత్ సెప్టెంబర్ 14న నిర్వహిస్తోంది. అటువంటి పరిస్థితిలో ట్రాఫిక్ చలాన్‌కు సంబంధించిన సమస్యను పరిష్కరించడానికి మీరు కోర్టును ఆశ్రయించవచ్చు. దీని కోసం ఏమి అవసరమో తెలుసుకుందాం.
అన్ని పత్రాలను సమర్పించండి:
ట్రాఫిక్ చలాన్‌కు సంబంధించి అవసరమైన అన్ని చట్టపరమైన పత్రాలను సమర్పించండి. ఉల్లంఘనకు సంబంధించి చట్ట అమలు అధికారుల నుండి ఏవైనా నోటీసులు లేదా మునుపటి కమ్యూనికేషన్‌లు వీటిలో ఉన్నాయి.
పెండింగ్ కేసులను తనిఖీ చేయండి :
లోక్ అదాలత్‌కు హాజరయ్యే ముందు మీపై లేదా మీ రిజిస్టర్డ్ వాహనంపై ఏవైనా ట్రాఫిక్ ఉల్లంఘన కేసులు పెండింగ్‌లో ఉన్నాయో లేదో తనిఖీ చేయండి. ఇది సాధారణంగా స్థానిక ట్రాఫిక్ పోలీసు వెబ్‌సైట్ లేదా జిల్లా కోర్టును సందర్శించడం ద్వారా చేయవచ్చు. వాహన వివరాలను అందించడం ద్వారా మీ-రు వివరాలను తనిఖీ చేయవచ్చు.
హెల్ప్ డెస్క్‌ని సంప్రదించండి :
సాధారణంగా లోక్ అదాలత్‌లు జిల్లా కోర్టులలో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేస్తాయి. వీటిలో ట్రాఫిక్ హెల్ప్ డెస్క్‌లు కూడా ఉన్నాయి. ఈ హెల్ప్ డెస్క్‌లు మీ కేసును కోర్టులో ఎలా సమర్పించాలి? ట్రాఫిక్ చలాన్‌లను ఎలా పరిష్కరించాలి? అనేదానిపై మార్గదర్శకత్వం అందించడంలో మీకు సహాయపడతాయి.
కేసు నమోదు చేయండి :
లోక్ అదాలత్‌లో కేసును సమర్పించడానికి మీరు మీ వాహన రిజిస్ట్రేషన్ నంబర్‌ను అందించాల్సి రావచ్చు. ఇది మీ వాహనంపై జారీ చేయబడిన పెండింగ్‌లో ఉన్న చలాన్‌ల వివరాలను పొందడంలో సహాయపడుతుంది.
అపాయింట్‌మెంట్ బుక్ చేయండి :
కొన్ని అధికార పరిధిలో మీరు కోర్టులో మీ కేసును పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్‌తో ముందుగానే అపాయింట్‌మెంట్ బుక్ చేసుకోవాలి. సమ్మతి నిర్ధారించడానికి స్థానిక కోర్టు మార్గదర్శకాలను తనిఖీ చేయండి.
లోక్ అదాలత్‌కు హాజరుకావాలి :
అపాయింట్‌మెంట్ ప్రకారం మీకు ఇవ్వబడిన షెడ్యూల్ తేదీలో మీ అన్ని సంబంధిత పత్రాలతో లోక్ అదాలత్‌లో హాజరు కావాలి. ప్రస్తుతం ఉన్న అధికారులతో చర్చలు జరపడానికి, పరిష్కార నిబంధనలను చర్చించడానికి సిద్ధంగా ఉండండి. లోక్ అదాలత్ పార్టీల మధ్య మధ్యవర్తిత్వాన్ని ప్రోత్సహిస్తుంది. న్యాయమైన పరిష్కారాన్ని సాధించడానికి చర్చలకు సిద్ధంగా ఉండండి. మీరు సహేతుకమైన కారణాలు చెప్పగలిగితే, మీ ట్రాఫిక్ చలాన్ పూర్తిగా మాఫీ చేయవచ్చు. లేదా చాలా మీకు విధించిన జరిమానా మె-ుత్తంలో తగ్గించవచ్చు.
కనుక ఈ వెసులుబాటును వినియోగించుకుని అన్యాయంగా మీకు అందిన చలానాలను మాఫీ చేసుకోవాలని " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " కోరుతోంది..

## ఆదివాసీల ఆందోళన..
# జీవో 49ను నిలిపివేసిన ప్రభుత్వం




మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్, జులై 21 ( భారత శక్తి ) :
ఆదిలాబాద్ జిల్లాలో కుమురం భీం కన్జర్వేషన్ కారిడార్ కోసం ఇచ్చిన జీవో 49ని రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసింది. ఆదివాసీల అనుమానాలు, ఆందోళనల నేపథ్యంలో జీవో 49 నిలిపివేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తడోబా టైగర్ రిజర్వ్, కవ్వాల్ టైగర్ రిజర్వ్‌లను కలుపుతూ మధ్యలో ఉన్న ప్రాంతంలో కుమురంభీం కన్జర్వేషన్ కారిడార్ ఏర్పాటు చేస్తూ గత నెల 30న ప్రభుత్వం జీవో 49 విడుదల చేసింది.
ఆసిఫాబాద్, కెరమెరి, రెబ్బెన, తిర్యాణి, కాగజ్‌నగర్, సిర్పూర్, కర్జెల్లి, బెజ్జూర్, పెంచికల్‌పేట్ రేంజ్‌లలో లక్షా 49 వేల హెక్టార్లను టైగర్ రిజర్వులోకి మారుస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. అయితే, జీవో 49ను రద్దు చేయాలని ఆదివాసీ ప్రజలతో పాటు మంత్రి సీతక్క, ఆదివాసీ ఎమ్మెల్యేలు కోరారు.
మంత్రి సీతక్క, ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ వివిధ అంశాలు చర్చించి.. జీవో 49 అమలును నిలిపివేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.
దీంతో జీవో 49ను నిలిపివేస్తూ ప్రభుత్వం సోమవారం మెమో జారీ చేసింది. మంత్రి సీతక్క, ఆదివాసీ ఎమ్మెల్యేలు, నేతలు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# జోడెద్దుల మాదిరిగా సంక్షేమం, అభివృద్ధి పరుగులు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




మొదటి పేజీ తరువాయి
మధిర:జులై 21 ( భారత శక్తి ) :హార భద్రత విషయంలో దేశానికి తెలంగాణ రోల్ మోడల్‌గా నిలిచిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ( అన్నారు. సోమవారం మధిర నియోజకవర్గం బోనకల్లులో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అత్యంత పేదలతో పాటు, ఆర్థికంగా వెనుకబడిన మధ్యతరగతి వర్గాలకు కూడా ఇందిరమ్మ ప్రభుత్వంలో రేషన్ కార్డుల పంపిణీ జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా సన్న బియ్యం కూడా పంపిణీ చేస్తున్నామన్నారు.'కొత్తగా పెళ్లయిన వారు గత పదేళ్లుగా రేషన్‌కార్డులో పేరు నమోదు, కుటుంబసభ్యుల పేర్ల చేర్పులు, మార్పులు కోసం నిరీక్షించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలుపెట్టాం. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం. ఈ పథకంతో 51 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం 93 లక్షల కుటుంబాలకు అందుబాటులోకి వచ్చింది. రైతుబంధు, రైతు రుణమాఫీ అమలు చేశాం. కేవలం సంక్షేమ కార్యక్రమాలే కాదు.. పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జోడెద్దుల మాదిరిగా పరుగులు పెడుతున్నాయి. రహదారుల అభివృద్ధికి ఆర్ అండ్ బీ శాఖ ద్వారా



# రుణమాఫీ.. చేసింది 30 పైసలు.. ఎగ్గొట్టింది 70 పైసలు

మొదటి పేజీ తరువాయి
ప్రజ్ఞాపూర్:జులై 21 ( భారత శక్తి భారత రాష్ట్ర సమితి హయాంలో వేసవిలోనూ పంటల సాగుకు తగినంత నీరు ఇచ్చామని మాజీ మంత్రి, ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గతంలో హల్దీ వాగులో లిఫ్ట్ పెట్టి గద్దర్ వాళ్ల ఊరికి నీళ్లు వచ్చేలా చేశామని చెప్పారు. కేసీఆర్ పాలనను గద్దర్ కూడా మెచ్చుకున్నారని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్‌లో నిర్వహించిన పార్టీ కార్యకర్తల ముఖ్య సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి మద్దతుదారులను గెలిపించుకోవాలన్నారు. అన్ని మండలాల్లో విజయకేతనం ఎగురవేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో భూముల ధరలు తగ్గిపోయాయని చెప్పారు. యాసంగికి సంబంధించి సన్న వడ్లకు బోనస్ రాలేదని విమర్శించారు. రుణమాఫీ చేసింది 30 పైసలు, ఎగ్గొట్టింది 70 పైసలు అని ఎద్దేవా చేశారు. తమ పార్టీ నేతలు, కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెడుతున్నారని హరీశ్‌రావు దుయ్యబట్టారు.అంతకుముందు రాష్ట్రంలోని గురుకులాల పరిస్థితిపై హరీశ్‌రావు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ప్రతిపక్షాలపై నోరు పారేసుకునే సీఎం రేవంత్ రెడ్డికి గురుకులాల దీనస్థితి కనబడటం లేదా ప్రశ్నించారు. నారాయణఖేడ్ మోర్గి గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌పై స్పందించిన ఆయన కేసీఆర్ గుర్తులు చెరిపివేయాలని రేవంత్ రెడ్డి గురుకుల వ్యవస్థను చిన్నా భిన్నం చేస్తున్నారని హరీశ్ రావు ఆరోపించారు. గురుకుల విద్యార్థులు ప్రాణాలు కోల్పోయినా పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా సమ-స్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



మొదటి పేజీ తరువాయి
సంగారెడ్డి జులై 21 ( భారత శక్తి సంగారెడ్డి జిల్లాలో మాంసాహారం తిని 11 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు.
మోర్గి గ్రామంలోని మోడల్ పాఠశాలలో ఆదివారం రాత్రి 60 మంది విద్యార్థినులు చికెన్ తినగా.. అందులో 11 మంది అస్వస్థతకు గురయ్యారు. వారిని వెంటనే నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# ఎయిరిండియాకు 6 నెలల్లో 9 నోటీసులు.. కేంద్రం వెల్లడి




మొదటి పేజీ తరువాయి
అహ్మదాబాద్‌లో గత నెలలో బోయింగ్ డ్రీమ్‌లైనర్ కుప్పకూలిన దుర్ఘటనలో 260 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అన్ని బోయింగ్ 787-8/9 డ్రీమ్‌లైనర్ల తనిఖీలకు డీజీసీఏ ఆదేశించిందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వివరించారు.
%న్యూఢిల్లీ: ఐదు భద్రతా ఉల్లంఘనలకు సంబంధించి ఎయిరిండియా (%ూఅతీ ×అఎఋ%)కు గత 6 నెలల్లో 9 షోకాజ్ నోటీసులు ఇచ్చినట్టు కేంద్రం తెలిపింది. ఒక ఉల్లంఘనకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్య కూడా పూర్తయిందని వివరించింది. ఈ మేరకు రాజ్యసభ ఎంపీలు అడిగిన ప్రశ్నలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు (%ఖ ఘఎఏశీ-ష్ణుఅ చీఘఅఎబ%) సోమవారం సమాధానం ఇచ్చారు.
ాదీచీ% ఛానల్ ఫాలో అవ్వండి
అహ్మదాబాద్‌లో గత నెలలో బోయింగ్ డ్రీమ్‌లైనర్ కుప్పకూలిన దుర్ఘటనలో 260 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అన్ని బోయింగ్ 787-8/9 డ్రీమ్‌లైనర్ల తనిఖీలకు డీజీసీఏ ఆదేశించిందని కేంద్ర మంత్రి వివరించారు.
మొత్తం 33 విమానాల్లో 31 ఆపరేషనల్ ఎయిర్‌క్రాఫ్ట్‌లలో తనిఖీలు నిర్వహించగా 8 విమానాల్లో చిన్నచిన్న లోపాలు గుర్తించినట్టు రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. లోపాలు సవరించిన అనంతరం తిరిగి విమాన సర్వీసులు కొనసాగుతున్నాయని తెలిపారు. మిగతా 2 విమానాలు షెడ్యూల్ట్ మెయింటెనెన్స్‌లో ఉన్నట్టు బీజేపీ సభ్యుడు అశోక్‌రావు శంకర్‌రావు చవాన్ అడిగిన ప్రశ్నకు ఆయన లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు.

# హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం




**హైదరాబాద్ మహానగరాన్ని వర్షాలు వీడడం లేదు. పలు ప్రాంత్షాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. దీంతో లోతట్టు ప్రాంతాలు నీట మునిగి పోతున్నాయి. మరోవైపు భారీ వర్షాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం**

మొదటి పేజీ తరువాయి
హైదరాబాద్, జులై 20: తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్ మహానగరంలో వరుసగా నాలుగో రోజు వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అంబర్‌పేట్, తార్నాక, ఉప్పల్, హబ్సిగూడ, మలక్ పేట, చాదర్‌ఘాట్, సైదాబాద్, సంతోష్ నగర్, హిమాయత్ నగర్, నల్లకుంటతోపాటు బషీర్‌బాగ్‌లో భారీ వర్షం కురుస్తుంది.బంగాళాఖాతంలో ఉపరితల ద్రోణి అవరించి ఉంది. దీంతో జులై 24వ తేదీన ఉత్తర బంగాళ ాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. ఆ క్రమంలో రెండు రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. అలాగే తెలంగాణలో పలు జిల్లాల్లో భారీ వర్షం కురవనుందని సూచించింది. అందులోభాగంగా హైదరాబాద్ సహా 10 జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. అలాగే మరో 15 జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను వాతావరణ శాఖ జారీ చేసింది. మరోవైపు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.మరోవైపు శనివారం భాగ్యనగరంలో కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సూచించింది. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేసింది. మ-రోవైపు హైదరాబాద్‌లో భారీ వర్షాలపై సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో చర్చిస్తూ.. కీలక సూచనలు చేస్తున్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు రావాలని ప్రజలకు ఆయన సూచించారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana .Published at Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy